సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 27 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 6

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం షష్టి తె.3.07 వరకు, మూల ఉ.10.29, వర్జ్యం ఉ.8.44 నుంచి 10.29 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.12 నుంచి 1.00 వరకు తిరిగి మ. 2.34 నుంచి 3.22 వరకు



6 లో

# జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషం

- అత్యంత క్రూరంగా నిజాం పాలన
- కొమరం భీం వీరత్వం గురించి తెలుసుకోవాల్సిందే
- కొమరం భీం, బిర్సా ముండాకు నివాళులు
- 127వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ

జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోడీ అభివర్ణించారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సారి సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని వెల్లడించారు. "ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోంది. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే.. లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అర కిలో ఇస్తే.. అల్పాహారం ఇస్తారు.




## ప్రభుత్వ వైద్యురాలు
# బలవన్మరణం

- వ్యవస్థలు చేసిన హత్య
- నేరస్థులతో కూడిన అవినీతి వ్యవస్థ
- అందుకు వైద్యురాలు బలైందని ఆవేదన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



6 లో

మహారాష్ట్ర సతారా జిల్లాలో ప్రభుత్వ వైద్యురాలి బలవన్మరణం, వ్యవస్థలు చేసిన హత్య అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వైద్యురాలి మరణం బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వపు అమానవీయ వైఖరిని చాటుతోందని దుయ్యబట్టారు.

## ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో
# స్వల్ప మార్పులు
### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



2 లో

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభు త్వం స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు .ఇం దిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్‌హెచ్‌ఎల్) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు.

## సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ ఎన్నికల
# ప్రచార షెడ్యూల్ ఖరారు

సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. 28వ తేదీనగ బహిరంగ సభతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారాన్ని రోడ్ షోతో ఆరంభించనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ వెల్లడించారు. నాలుగు రోడ్ షోలు, ఒక బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొంటారని కాంగ్రెస్ స్పష్టం చేసింది. 28వ తేదీన సీఎం రేవంత్ బహిరంగ సభకు ప్లాన్ చేసిన కాంగ్రెస్.. ఈ సభను పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆపై అక్టోబర్ 30, 31, నవంబర్ 4,5 తేదీలలో సీఎం రోడ్ షో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పలువురు సినీ ప్రముఖులు కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొననున్నారు.



2 లో

## కేసీఆర్ హయాంలోనే
# తెలంగాణ అభివృద్ధి

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గురించి చూడడం లేదు
- వాళ్ళు తన్నుకోడానికి, వాటాలు పంచుకోవడానికి సరిపోతుంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీతమ్మను గెలిపించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు



3 లో

కాంగ్రెస్‌ది ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పంపకాల్లో తేడా వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో వడ్డెర సంఘం నాయకులతో ఆదివారం జరిగిన సమావేశంలో హరీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం వడ్డెర సమాజానికి సహాయం చేసిందని చెప్పారు. సిద్దిపేటలో ట్రాక్టర్లు అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొరం కొట్టుకునే వడ్డెర సోదరులపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తోందన్నారు.

# అభివృద్ధి అంటేనే కాంగ్రెస్

- బీఆర్ఎస్ హయాంలో పేదలకు ఉద్యోగాలు ఇవ్వలే
- ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ఉచితంగా సన్న బియ్యం పంపిణీ, ఉచిత రవాణా, ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని లోన్లు
- ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క



3 లో

జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు అవకాశం ఇవ్వాలి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మధురానగర్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## తెలంగాణలో బీజేపీతోనే
# అభివృద్ధి సాధ్యం



7 లో

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రచారం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించండి
- ప్రధాని నరేంద్ర మోడీతో దేశానికి ప్రపంచంలోనే గుర్తింపు
- అభివృద్ధికి నిదర్శనం ఎన్డీఏ ప్రభుత్వ పాలన

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రభుత్వ ఆస్తి
# ప్రజల సొమ్ము

- ప్రభుత్వ భూములు అమ్మ వద్దు
- భవిష్యత్ తరాలకు ఏమి ఉపయోగం
- ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించండి
- ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలు, స్వంత భవనాలు నిర్మించాలి
- అద్దె బకాయిలు చెల్లించాలని 6 వేల మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా
- ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



7 లో

ప్రభుత్వ భూములు వేలం వేసి అమ్మాలని చూస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు హాస్టళ్ళు గురుకులాలు స్వంత భవనాలు కట్టడానికి వినియోగించాలని, హాస్టళ్ళ అద్దె బకాయిలను చెల్లించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## మెట్రోని అడ్డుకుంటుంది
# కిషన్‌రెడ్డే



3 లో

- మెట్రో విస్తరణకి కేంద్ర ప్రభుత్వం నిధులు ఎందుకు ఇవ్వడం లేదు
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

హైదరాబాద్ మెట్రో ఫేస్-2 విస్తరణ విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకిగా ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మెట్రో పనులు చేపట్టేలా ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు.

## కుల ఐక్యత ద్వారా హక్కులు
# సాధించుకోవాలి

- కాపు, మున్నూరు కాపు వేరు కాదు
- స్థానిక సంస్థల్లో, మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తాం
- అందరూ కష్టపడాలి..కష్టపడితేనే అవకాశాలు వస్తాయి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాపు సోదరుల ఆత్మీయ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

కుల ఐక్యత ద్వారా మన హక్కులు సాధించుకోవాలి.. కాపు మున్నూరు కాపు వేరు కాదు,,స్థానిక సంస్థల ఎన్నికలు ,మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తాం అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కాపు ఆత్మీయ సోదరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. హైదరాబాద్ నలుమూలల నుండి వచ్చిన కాపు సోదరులకు ధన్యవాదాలు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బలహీన వర్గాలకు చెందిన యువకుడిని అవకాశం వచ్చింది.



2 లో



"మధ్యస్థతతో సంతృప్తి చెందకండి. ధైర్యంగా ఉండండి, సృజనాత్మకంగా ఉండండి."
- పోప్ ఫ్రాన్సిస్



"ప్రపంచానికి ఎల్లప్పుడూ కలలు కనేవారు మరియు ఆ కలలను నిజం చేసేవారు అవసరం."
- సారా బాన్ బ్రీత్నాచ్



"నిజమైన సృజనాత్మకత తరచుగా భాష ముగిసే చోట ప్రారంభమవుతుంది."
- ఆర్థర్ కోస్లర్

# బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనతోనే ప్రాణ రక్షణ

● ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే నివారించవచ్చు ● మహిళ.. ఆరోగ్యంగా వుంటేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుంది
● యశోద ఆసుపత్రిలో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన సదస్సులో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి : రొమ్ము క్యాన్సర్ సమాజాన్ని పట్టిపీడిస్తోంది. కానీ దాన్ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారించడం చాలా సులభం అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ప్రస్తుతం అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ రాగానే జీవితం ముగిసిందనే భయాలు అవసరం లేదు. క్యాన్సర్ పేషెంట్లకు వైద్యులు విశ్వాసం కల్పిస్తే, దానిని జయించడం సాధ్యమవుతుంది అని తెలిపారు. హైదరాబాద్లోని హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన సదస్సు ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభతో పాటు పెద్ద సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది, సామాన్య ప్రజలు పాల్గొన్నారు.సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడుతూ క్యాన్సర్పై ప్రజలకు మరింత అవగాహన కల్పించడం అత్యవసరం. వైద్యులు ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండాలి.

యశోద ఆసుపత్రి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమైన విషయం. కేవలం పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన క్యాంపులు నిర్వహించాలి. అప్పుడే వైద్య వృత్తి సార్థకమవుతుంది" అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖల ద్వారా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తోంది. ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించడం ద్వారా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలకు వైద్యులు తోడ్పాటు అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు. "ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇల్లు ఆరోగ్యకరంగా ఉంటుంది. ప్రజల ఆరోగ్యం సమాజ ఆరోగ్యం. వైద్యులు మానవతను జోడించి సేవ చేయాలి. సింపతి, ఎంపతి తో రోగులను చూసుకుంటే జబ్బు త్వరగా నయం అవుతుంది. డాక్టర్ల తెల్ల కోటు ఎంత స్వచ్ఛంగా ఉంటుందో, వారి సేవా భావం కూడా అంత స్వచ్ఛంగా ఉండాలి.

సమాజ అభివృద్ధిలో డాక్టర్ల పాత్ర కీలకం" అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన నటి డా. శ్రీలీల, యశోద హాస్పిటల్ డైరెక్టర్ ఫాల్గుణ గోరుకంటి, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డా. లింగయ్య, ఆంకాలజీ విభాగం అధిపతి డా. రాజేష్, ఇతర వైద్య ప్రముఖులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ ఎన్నికల
# ప్రచార షెడ్యూల్ ఖరారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. అక్టోబర్ 28వ తేదీనగ బహిరంగ సభతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారాన్నిన రోడ్ షోతో ఆరంభించ నున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఆది వారం(అక్టోబర్ 26వ తేదీ) వెల్లడించారు. నాలుగు రోడ్ షోలు, ఒక బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొంటారని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ నెల 28వ తేదీన సీఎం రేవంత్ బహిరంగ సభకు ప్లాన్ చేసిన కాంగ్రెస్.. ఈ సభను పోలీస్ గ్రౌండ్లో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆపై అక్టోబర్ 30, 31, నవంబర్ 4,5 తేదీలలో సీఎం రోడ్ షో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పలువురు సినీ ప్రముఖులు కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొననున్నారు.

# కాపు,మున్నూరుకాపు వేరు కాదు

● కుల ఐక్యత ద్వారా మన హక్కులు సాధించుకోవాలి ● స్థానిక సంస్థల్లో ,మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తాం ● అందరూ కష్టపడాలి..కష్టపడితేనే అవకాశాలు వస్తాయి
● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాపు సోదరుల ఆత్మీయ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి : కుల ఐక్యత ద్వారా మన హక్కులు సాధించుకోవాలి.. కాపు మున్నూరు కాపు వేరు కాదు,,స్థానిక సంస్థల ఎన్నికలు ,మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తాం అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కాపు ఆత్మీయ సోదరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. హైదరాబాద్ నలుమూలల నుండి వచ్చిన కాపు సోదరులకు ధన్యవాదాలు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బలహీన వర్గాలకు చెందిన యువకుడిని అవకాశం వచ్చింది, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించుకోవాలి..యువకుడు బలహీన వర్గాల బిడ్డ చదువుకున్నోడు. అందరూ కష్టపడాలి..కష్టపడితేనే అవకాశాలు వస్తాయి..నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలి.. మీ కష్టాన్ని చూసి మీకు ఏం కావాలి అనే స్థాయికి గుర్తింపు రావాలి. మీకు ఏ సమస్య ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతాం..మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.. గతంలో మాదిరి మేము చెప్పిందే వినాలి అనే తీరు మాది కాదు..మీరు చెప్పింది వింటాం ఎన్నికల్లో మీరే కార్యచరణ తీసుకొని నాయకత్వం వహించండి. కాంగ్రెస్ పార్టీలో అందరూ బాగుండాలి అని ఇక్కడే సాధ్యమవుతుంది. హైదరాబాద్ అభివృద్ధి దేశంలో ఇక్కడున్నంత ఎక్కడా లేదు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం కుల



సర్వే చేసింది..రాహుల్ గాంధీ ఎవరెంతో వారికంత న్యాయం చేయాలని దేశమంతా తిరుగుతున్నారు. రోజు వారి కార్యక్రమాల్లో ఎక్కడ కి వెళ్లిన జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది అని చెప్పాలి.. ప్రతి ఒక్కరు ఒక 50 మందికి చెప్పాలి.. చెప్తామని మాట ఇవ్వాలి అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు
## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్ హెచ్ ఎల్ ) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్ లో మాత్రమే మార్పులు జరుగుతున్నాయి తప్పితే, లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్ మెంట్ వరకూ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం రూఫ్ పూర్తి అయిన తరువాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాధి హామి పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది, ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తాన్ని రూ.1.40 లక్షలుగా అందేచేయాలని ప్రభుత్వం నిర్ణయించనట్లు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.1.40 లక్షలను మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, మిగిలిన మొత్తాన్ని (రూ.60 వేలను)కూడా లబ్ధిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ పథకం కింద అందచేస్తారని తెలిపారు. అట్లాగే ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలను విడుదల చేస్తారు.పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యమయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి ప్రభుత్వంతో సహకరించాల్సిందిగా మంత్రి కోరారు.

# అభ్యర్థి నవీన్ యాదవ్‌కు
## మద్దతుగా మంత్రి మంత్రి కోమటి రెడ్డి ప్రచారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రహ్మత్ నగర్ డివిజన్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తు పై ఓటు వేసి జూబ్లీహిల్స్ అభివృద్ది కి అండగా నిలవాలని స్థానిక ప్రజలను విజ్ఞప్తి చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ మోసాలను,ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిన అన్యాయాన్ని ప్రజల్లో ఎండగట్టారు. గతంలో రేషన్ కార్డు వచ్చిందా,సన్న బియ్యం ఇచ్చారా,డబుల్ బెడ్రూం ఇచ్చారా అని మంత్రి అడగ్గా ప్రజల్లో లేదు అని సమాధానం వచ్చింది. ప్రజలను మోసం చేసిన బి ఆర్ ఎస్ కు గుణపాఠం చెప్పాలని ఇక్కడి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుస్తాడని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి వెంట రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్,తదితరులు ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదవారికి అండగా ఉండే పార్టీ. సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ఇస్తే..బిఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకుతిన్నారు. బిఆర్ఎస్ దోపిడి భరించలేక ప్రజలు..తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ హవా పెద్ద ఎత్తున కనిపిస్తుంది జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవబోతున్నారు. పదేళ్లు సీఎం గా పని చేసిన కెసిఆర్ మా అభ్యర్థి గురించి మాట్లాడాడు అంటే మా విజయం అక్కడే అర్థం అవుతుంది . నిజంగా నవీన్ యాదవ్ రౌడీ అయితే పోయిన ప్రభుత్వం లో ఎన్ని కేసులు ఉన్నాయి బీఆర్ఎస్ నేతలు బయట పెట్టాలి . కావాలని మా అభ్యర్థిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారు.

జూబ్లీహిల్స్ అంటే క్లాస్ పీపుల్ అని అందరూ అనుకుంటారు కానీ ఇది మాస్ ఏరియా . మాస్ ఏరియా వాళ్లకి అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ నే గుర్తు వస్తుంది అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.కంటోన్మెంట్స్ లో సెంటిమెంట్ వర్క్ అవుట్ అవలేదు ఇక్కడ కూడా కాదు ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే స్థితిలో లేరు కచ్చితంగా యువకుడు అయినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఇక్కడి ప్రజలు గెలిపిస్తారు. అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# కురుమూర్తి బ్రహ్మోత్సవాల్లో
## పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేవరకద్ర నియోజక వర్గం లోని కురుమూర్తి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం నాడు పట్టు వస్త్రాలు సమర్పించారు.అమరచింత మండల కేంద్రం నుండి లాంచనంగా స్వామి వారికి పట్టువస్త్రాలను ఆలయ కమిటీకి అప్పగించారు. అనంతరం ఆత్మకూరు మండలంలోని బ్యాంకులో ఉంచిన స్వామివారి ఆభరణాలను తీసుకొని ఆత్మకూరు పట్టణం నుండి ఊరేగింపుగా వెళ్లి అమ్మాపూర్ గ్రామంలో ముక్కెర వంశీయులు రామ్ భూపాల్ దొరకు అందజేశారు. ఈ క్రమంలో వస్త్రాలను, ఆభరణాలను స్వామి వారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎంఎల్ఏ మధుసూదన్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం మక్తల్ నియోజక వర్గం నర్వ మండలం కల్వాల్ గ్రామంలో పర్యటించిన మంత్రి వాకిటి శ్రీహరి అక్కడ శ్రీ నాగ నందీశ్వర సర్వ నాగ దేవత సమేత శ్రీ నాగ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి వాకిటి శ్రీహిని ఆశీర్వదించి స్వామి ప్రసాదాలు అందజేశారు.

# కేసీఆర్ సెక్యులర్ లీడర్

● అందుకు నూతన సచివాలయ నిర్మాణమే నిదర్శనం ● అక్కడ ఒక మజీద్, ఒక చర్చి, ఒక దేవాలయం నిర్మించారు
● తెలంగాణ లో గంగా, జమున తహజీబ్..మతకల్లోలాలు లేవు ● కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ఓటెయ్యాలి
● బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి : బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అంతర్జాతీయ ఖ్యాతి పొందిందని.. 2014 నుంచి పదేళ్లలో హైదరాబాద్ను ఎంతో అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. షేక్ పేటలో బీఆర్ఎస్ అభ్యర్థి తరుపున ప్రచారంలో పాల్గొన్న ఆయన ప్రసంగించారు. 2014 కంటే ముందు ప్రతి అపార్ట్మెంట్ ముందు జనరేటర్లు ఉండేవి బీఆర్ఎస్ వచ్చిన తర్వాత 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం ద్వారా జనరేటర్లు మాయమయ్యాయన్నారు. గంగా జమున తహసీబ్ సంస్కృతి ఉన్న ఇక్కడ ఎప్పుడు మతకల్లోలాలు జరగలేదని.. పదేళ్ల పాలనలో అందరూ ప్రశాంతంగా జీవించారన్నారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు, క్రిస్టమస్ గిఫ్ట్ లు అందించామని తెలిపారు.. కేసీఆర్ ఓ హిందూ.. ఆయన ఎన్నో యాగాలు చేశారు. అయినా ప్రతి మతాన్ని గౌరవించారన్నారు. కొత్త సచివాలయం నిర్మించినప్పుడు అక్కడ ఒక మజీద్, ఒక చర్చి, ఒక దేవాలయం నిర్మించారని చెప్పారు. కేసీఆర్ సెక్యులర్ లీడర్ అనేదానికి ఇది ఒక నిదర్శనమన్నారు. కాంగ్రెస్కు ఎందుకు ఓటేయాలో ఒకసారి ఆలోచించాలన్నారు. "కాంగ్రెస్ ఏం చేసిందని ఓటెయ్యాలి. ప్రజలు ఆదరించే వ్యక్తిని కొన్ని పార్టీలు ఏదో ఒక సాకుతో అణధరణకు గురి చేస్తారు. బీజేపీతో బీ టీమ్ అని మాపై నిందలు వేస్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లు నడిస్తే వ్యతిరేకించే రాహుల్ గాంధీ హైదరాబాద్లో బుల్డోజర్లను ఎందుకు వ్యతిరేకించడం లేదు. కేంద్రంలో సీబీఐని బీజేపీ తొత్తు అని రాహుల్ గాంధీ ఆరోపిస్తారు.. ఇక్కడి కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం



ప్రాజెక్టును ఎంక్వయిరీ చేయమని సీబీఐకి అప్పగిస్తుంది. వక్ఫ్ బిల్లును మొదటిసారిగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కోసం జీవో తెచ్చింది. బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా వక్ఫ్ బిల్లును అమలు చేసేందుకు తొందర పడలేదు. ఇక్కడ ఒక మంత్రిపై ఈడీ దాడులు జరిగి సంవత్సరం అయినా ఎలాంటి చర్యలు లేవు. ఒక బీజేపీ ఎంపీకి ఇక్కడ రూ. 1350 కోట్ల రూపాయలతో కాంట్రాక్టు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా ఇప్పటికీ ఒక్క ముస్లిం వ్యక్తికి ప్రాతినిధ్యం లేదు. ముఖ్యమంత్రి అనుకుంటే ఒక ఎమ్మెల్సీ సీటు ముస్లింలకు కేటాయించి మంత్రి పదవి ఇవ్వచ్చు.. కానీ అలా చేయడం లేదు." అని కేటీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రుల ప్రచారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం నాడు జవహర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం . ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను మెజారిటీతో గెలిపించాలి . 10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించి అడ్డగోలుగా దోచుకొని ఆర్థిక విధ్వంసం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను 14 ముఖ్యమంత్రులు పాలిస్తే 60 వేల కోట్లు అప్పులు చేశారు....10 ఏళ్లు పాలించిన కేసీఆర్ 7.5 లక్షలకోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అదొగతిపాలు చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాలా తీయడానికి కారణమైన బి.ఆర్.ఎస్ పార్టీని బొంద పెట్టాల్సిన అవసరం ఉంది. బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి 3 సార్లు ఎమ్మెల్యే అయిన ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకోలేదు. ఈ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన విధానం రాష్ట్రంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచి,అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి తెలంగాణ ప్రాంత
# గో విజ్ఞాన అవార్డుల ప్రధానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్లో గోసేవ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ ప్రాంత గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో పెరిగిన నాకు గోమాత పట్ల ప్రత్యేకమైన గౌరవం, వాటి రక్షణ పట్ల అవగాహన ఉంది. అలాగే, గోవుల వల్ల సమాజానికి చేకూరే అపారమైన లాభాలు నాకు పూర్తిగా తెలుసు. పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరుగుతుంటే కలిగే ఆనందమే వేరు. ఆ దృశ్యం చూసి తరించిన వారికే ఆ అనుభూతి తెలుస్తుంది. గోవుల గొప్పతనం గురించి మన వేదాలు చెబుతూనే ఉన్నాయి. 'గావో విశ్వస్య మాతరః' అంటే 'ఆవులు విశ్వానికే తల్లి' అని అర్థం. ఈ సూక్తిని మనం నిజం చేసుకోవాల్సిన అవసరం ఉంది. గోవులు కేవలం పాలను మాత్రమే కాకుండా, వాటి శ్వాస, ఉచ్ఛ్వాసల మధ్య గడిపే సమయం మనిషిలోని సగం ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తుందని చెబుతారు. ఈ విషయాన్ని స్వయంగా మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారే వెల్లడించారు. ఎప్పుడూ అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉండే ఆయన, తన నివాసంలో గోవులను పెంచుకుంటూ, వాటితో గడిపే సమయం వల్ల మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలను దూరం చేసుకుంటున్నానని చెప్పారు. ఇది గోవుల ప్రాముఖ్యతకు ఒక మంచి ఉదాహరణ. దురదృష్టవశాత్తు, వ్యవసాయ క్షేత్రాలు, భూకమతాలు తగ్గిపోవడం వలన గోవుల స్వేచ్ఛకు గండి పడింది. ఒకప్పుడు పచ్చిక బయళ్లలో స్వేచ్ఛగా తిరిగే అవి, ఇప్పుడు ఇరుకు స్థలంలో కట్టిపడేయబడుతున్నాయి. గోశాలల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. వాటికి కావాల్సినంత స్వేచ్ఛ, ఆనందం లేకుండా పోయింది. అయితే, గోవుల రక్షణ కేవలం గో పరిరక్షకుల బాధ్యత మాత్రమే కాదు, మొత్తం సమాజానిది. గోవుల ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి చాలా మందికి తెలియదు. నేను స్వయంగా గోవుల నెయ్యిని ఉపయోగిస్తాను. ఆశ్చర్యకరంగా, సౌదీ అరేబియా లాంటి దేశాలు కూడా మన గోవుల ఉత్పత్తులను వాడుతున్నాయి. అంతేకాకుండా, గోవుల వ్యర్థాలతో వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని పెంచుతున్నాయి. ఈ రోజు గో సేవ విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అద్భుతమైన కార్యక్రమంలో, తల్లిదండ్రులను, వారి పిల్లలను భాగస్వామ్యం చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఇది రాబోయే తరాలకు గో సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మన గోమాతకు ఇంతటి ప్రాధాన్యత ఉన్నందున, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాటిని రక్షించుకోవాలి.గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయి. సబ్సిడీలు అందిస్తున్నాయి. గోమాతను కొంతమంది ద్వేషిస్తారు ఇది ఏమాత్రం మంచిది కాదు. ఓ మతానికి ముడిపెట్టి గోమాతను అవమానించడం సరికాదు. పట్టణ వీధుల్లో గోవులు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయి వీటిని నివారించాల్సిన అవసరం ఉంది. గోవులు సంఖ్య పెరుగుతుంది. కాబట్టి మనం వాటిని పరిరక్షించుకోవాలి అని కిషన్ రెడ్డి అన్నారు.

# వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులే
## కర్నూలు బస్సు ప్రమాదంపై సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కర్నూలు బస్సు ప్రమాదంపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పందించారు. మద్యం మత్తులో వాహనాలతో రోడ్డుపైకి వచ్చి అమాయకుల ప్రాణాలను పొట్టన బెట్టుకునే వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు.. చెప్పండి!! అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తాజాగా ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ..'ఒక్కరి నిర్లక్ష్యం.. 20 మందిని ప్రాణాలను బలితీసుకుంది. మద్యం మత్తులో వాహనాలతో రోడ్డుపైకి వచ్చి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకునే వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు.. చెప్పండి!!. వాళ్ళు చేసిన ఈ తప్పిదం వల్ల ఎన్ని కుటుంబాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నాయి. మీ సరదా, జల్సా కోసం ఇతరుల ప్రాణాలను తీసే హక్కు మీకు ఎవరిచ్చారు!?. సమాజంలో మన చుట్టే తిరిగే ఇలాంటి టెర్రరిస్టులు, మానవ బాంబుల పట్ల జాగ్రతగా ఉండండి. వీరి కదలికలపై వెంటనే డయల్ 100 కి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వండి. చూస్తూ చూస్తూ వాళ్ళను ఇలాగే వదిలేస్తే రోడ్డు మీదకు వచ్చి ఎంతో మందిని చంపేస్తారు. వారిని మాకెందుకులే అని వదిలేస్తే చాలా ప్రాణ నష్టం జరుగుతుంది' అని పోస్టు చేశారు.

# కాకతీయుల శిల్పకళ నైపుణ్యం అద్భుతం
## త్రిపుర ఈఆర్సీ చైర్మన్ హేమంత్ వర్మ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాకతీయుల కళ నైపుణ్యానికి ప్రతి ఒక్క శిల్పం అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ సతీమణి అనిత వర్మఅన్నారు . వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు శనివారం హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హెూటల్ కు విచ్చేసినారు . వారిని ఆదివారం ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పూల బొకే , శాలువా , మెమొంటో తో సత్కరించారు . మొదటగా త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి, ఆశీర్వచనం చేసి ,తీర్థ ప్రసాదాలు అందచేశారు . కాకతీయుల కళ కండాలను నిశితంగా పరిశీలించారు . అద్భుత కళ నైపుణ్యానికి నిదర్శనం వేయి స్తంభాల గుడి అని కొనియాడారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్ప కళాకృతులకు మరో రూపమే వేయి స్తంభాల గుడి అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల వేయి స్తంభాల గుడి సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శేషు ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోటను సందర్శించారు. అక్కడ ఉన్న గైడ్ వరంగల్ కోట గురించి వివరించారు . మూడు కోటల ప్రాకారాలు వాటి చరిత్ర గురించి సవివరంగా తెలియజేసారు .ఈ



కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ కె . గౌతమ్ రెడ్డి , డి .ఈ లు సాంబరెడ్డి , మల్లికార్జున్ , ఏ.డి.ఈ పి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



"సంస్థలలో మనం ఎక్కువగా భయపడే విషయాలు - హెచ్చుతగ్గులు, ఆటంకాలు, అసమతుల్యతలు - సృజనాత్మకతకు ప్రాథమిక వనరులు."
- మార్గరెట్ జె. వీట్లీ



"ఊహ అనేది ధైర్యం యొక్క స్వరం."
- హెన్రీ మిల్లర్



"మీ అంతర్ దృష్టికి ఏమి రాయాలో తెలుసు, కాబట్టి మార్గం నుండి బయటపడండి."
- రే బ్రాడ్బరీ

# అభివృద్ధి అంటేనే కాంగ్రెస్



● బీఆర్ఎస్ హయాంలో పేదలకు ఉద్యోగాలు ఇవ్వలే ● ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ● ఉచితంగా సన్నబియ్యం పంపిణీ, ఉచిత రవాణా, ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని లోన్లు ● ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తు న్నాం ● కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు అవకాశం ఇవ్వాలి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మధురానగర్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్.స్వయంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రతి గడపకు చేరుకున్న మంత్రి సీతక్క, జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ప్రజల కోసం చేస్తున్న సేవలను వివరించారు. గత మూడు సార్లు బీఆర్ఎస్కు అవకాశం ఇచ్చినా అభివృద్ధి జరగలేదని ప్రజలకు గుర్తుచేశారు. మధురానగర్లో స్ట్రీట్ కార్నర్ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మూడుసార్లు అవతలి పార్టీకి ఓటేస్తే ఇక్కడ ఒరిగిందేమీ లేదు. ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు వచ్చాయి. దీనివల్ల ఇక్కడ అనేక కాలనీలు నిర్మించారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి" అని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా పేదలకు ఉద్యోగాలు రాలేదు. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ఉచితంగా సన్నబియ్యం పంపిణీ, ఉచిత రవాణా, ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని లోన్లు, ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం" అని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల తర్వాత ఈ నియోజకవర్గంలో కూడా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం.
మూడుసార్లు మాగంటిని గెలిపించిన ఉపయోగం లేదు. ఈసారి గల్లీ బిడ్డ నవీన్ యాదవ్కు ఒక అవకాశం ఇవ్వండి" అని మంత్రి ప్రజలను కోరారు. "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది, అందుకే అభివృద్ధి కాంగ్రెస్కు సాధ్యం. ఇప్పటికే రూ.150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇళ్లు కావాలంటే, ఉచిత విద్యుత్ కావాలంటే, సన్న బియ్యం కావాలంటే చేతి గుర్తుకే ఓటేయండి" అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ను ఆశీర్వదిస్తే జూబ్లీహిల్స్లో అభివృద్ధి వేగవంతం అవుతుంది అని సీతక్క హామీ ఇచ్చారు. సీతక్క ప్రచారంతో కాంగ్రెస్ క్యాడర్ లో జోష్ పెరుగుతుంది. ఉదయం 8 గంటల కే ప్రచారం ప్రారంభించి.. గల్లీలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. ఎంతో ఓపిగ్గా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్కు ఓటు వేయాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు. ఒక జూబ్లీహిల్స్ హోటల్ సైతం సీతక్కను అక్కున చేర్చుకుంటున్నారు. తమ ఇండ్లలోకి ఆప్యాయంగా ఆహ్వానిస్తూ... కాంగ్రెస్ కే ఓటేస్తామని హామీ ఇస్తున్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఓయూ జేఏసీ విద్యార్థుల దీక్షలు

● స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకై నవంబర్ 4 నుంచి 8 వరకు ఉస్మానియా యూనివర్సిటీలో నిరాహార దీక్షలు ● యూనివర్సిటీ విద్యార్థుల నిర్ణయం..ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు ● రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని పిలుపు ● రాజ్యాంగ సవరణకు మద్దతు ఇవ్వాలి అని డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నవంబర్ 4 నుంచి 8 వరకు నిరాహార దీక్షలు భారీ ఎత్తున జరపాలని నిర్ణయించారు. ఆదివారం బి.సి. భవన్ లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు యూనివర్సిటీ జాబ్ చైర్మన్ జాపాల ప్రసాద్ నాయకత్వంలో సమావేశమై ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రారంభమయ్యే ఉద్యమం రాష్ట్రమంతటికి విస్తరింప చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్యను కలిసిన విద్యార్థుల దీక్షలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. ఉద్యమాలు చేయలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహనీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన – చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు.స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాలలో, నియోజకవర్గ కేంద్రాలలో బీసీ సంఘాలు, కుల సంఘాలు ప్రజాసంఘాలతో సమావేశం జరిపి కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి అన్ని పట్టణాల, జిల్లాలల, మండలాల కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రంగసాయి బట్టు, మెలుగురి బచ్చయ్య,బీసీ స్టూడెంట్స్ జేఏసీ వైస్ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు వెంకట్, మామిడాల రవి కుమార్,, కోలా శేఖర్, వెంబటి అబిలాష్,అధికారం ప్రతినిధి లు కదారి రమేష్, నూకల మధు, ప్రణయ్ భాస్కర్, శ్రీధర్ యాదవ్, సంతోష్, లింగేష్,శివ, కార్తీక్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డే



మెట్రో విస్తరణకి కేంద్ర ప్రభుత్వం నిధులు ఎందుకు ఇవ్వడం లేదు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి : హైదరాబాద్ మెట్రో ఫేస్–2 విస్తరణ విషయంలో కేంద్రమంత్రి కిషన్రెడ్డి అడ్డంకిగా ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మెట్రో పనులు చేపట్టేలా ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఆదివారం ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ చేశారు. కిషన్రెడ్డి మెట్రో కోసం ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడం లేదని నిలదీశారు. మెట్రోఫేస్–2ని అడ్డుకుంటుంది కిషన్రెడ్డినేనని ఆరోపించారు. కిషన్రెడ్డి బాధ్యత తీసుకుని పూర్తి చేయాలని కోరారు మహేష్ కుమార్ గౌడ్. మెట్రో విస్తరణకి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. సబర్మతి నిరాశ్రయులకు కేంద్ర న్యాయం చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తాము మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తున్నామని ఉద్ఘాటించారు. మూసీని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని ఉద్ఘాటించారు. మసిపూసి మారేడుకాయా చేసి మెట్రోఫేస్–2 ప్రాజెక్టు అడ్డుకుంటున్నారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. కవిత వాస్తవాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో కవిత భాగస్వామిగా ఉన్నారని గుర్తుచేశారు. డీసీసీల నియామకం సమర్థవంతంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. కొన్ని జిల్లాల్లో డీసీసీ పదవులకు 30 మందికి పైగా అభ్యర్థన పెట్టుకున్నారని తెలిపారు. నిన్న కేసీ వేణుగోపాల్తో సీఎం రేవంత్రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికలు, డీసీసీ ఎంపికపై చర్చించాని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి కూడా డీసీసీ పదవికి దరఖాస్తు చేశారనే సమాచారం ఉందని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్యామిలీ 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నారని నొక్కిచెప్పారు. కొన్ని చోట్ల సమర్ధవంతులు, అనుభవం ఉన్న వారికి డీసీసీ పదవి ఇవ్వొచ్చని తెలిపారు. ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ పదవులు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేల పదవి అనేది డీసీసీ అడ్డంకి కాదని స్పష్టం చేశారు.
మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఐఏఎస్ అధికారి రిజ్వి ఎవరైనా ప్రజలకు జవాబు దారులుగా ఉండాలని సూచించారు. హాలోగ్రామ్ టెండర్లు పదేళ్లుగా ఒకే కాంట్రాక్టర్లకు ఎందుకు ఇచ్చారో అధికారి రిజ్వి సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

# కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గురించి చూడడం లేదు ● వాళ్ళు తన్నుకోడానికి, వాటాలు పంచుకోవడానికి సరిపోతుంది ● జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీతమ్మను గెలిపించాలి మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : కాంగ్రెస్ది ఇంట్లో ఈగల మోత.. బయట పల్లకిల మోతా అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పంపకాల్లో తేడా వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్లో వడ్డెర సంఘం నాయకులతో ఆదివారం జరిగిన సమావేశంలో హరీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం వడ్డెర సమాజానికి సహాయం చేసిందని చెప్పారు. సిద్దిపేటలో ట్రాక్టర్లు అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొరం కొట్టుకునే వడ్డెర సోదరులపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తోందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాద్లో బిల్డింగులు నిర్మించే వడ్డెరసోదరులకు చేతినిండా కూడా పని దొరికేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజల గురించి చూడడం లేదని.. వాళ్ళు తన్నుకోడానికి, వాటాలు పంచుకోవడానికి సరిపోతుందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న కొండా సురేఖ బిడ్డ, నిన్న జూపల్లి కృష్ణారావు ఎలా మాట్లాడుకున్నారో చూశారని.. కేబినెట్ మీటింగ్లో ముఖ్యమంత్రి, మంత్రులు తిట్టుకున్నారని వ్యాఖ్యానించారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. హైదరాబాదులో కేసీఆర్ లక్ష డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారని గుర్తుచేశారు. ఇక రేవంత్ రెడ్డి లక్ష ఇళ్లను కూలగొట్టించాడని ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చొద్దంటే, హైడ్రా బంద్ కావాలంటే కాంగ్రెస్ను ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్లో ఇళ్లు కూలగొట్టినా ప్రజలు తనకే ఓటేశారని రేవంత్ రెడ్డి విర్రవీగుతారని హరీశ్ రావు అన్నారు. ఎన్నికల ముందు మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని గ్యారెంటీ కార్డు ఇచ్చారని గుర్తు చేశారు. రెండు వేల పెన్షన్ రూ. 4000 చేస్తామన్నారు, చేశారా కాంగ్రెస్ వాళ్ళు? అని ప్రశ్నించారు. రూ. 200 ఉన్న పెన్షన్ ను కేసీఆర్ రూ. 2000 చేశారని కొనియాడారు. మహిళలకు రూ. 2500 రావాలన్నా, వృద్ధులకు రూ. 4000 పెన్షన్ రావాలన్నా జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ను ఓడగొట్టాలని పిలుపునిచ్చారు. ఓటుతో రేవంత్ రెడ్డి చెంపలు వాయించి బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి డబ్బు మూటలను, గూండాలను నమ్ముకున్నారని ఆరోపించారు.కేటీఆర్, కేసీఆర్తో తాను మాట్లాడి వడ్డెర సోదరులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగాపైకి రావడానికి సంపూర్ణమైన బాధ్యత తీసుకుంటానని హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆరోజు అడగకపోయినా హైదరాబాద్లో వడ్డెర సంఘానికి కేసీఆర్ ఎకరం భూమి ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్లో వడ్డెర ఆత్మగౌరవ భవనానికి స్థలాలను కేటాయించిందని.. దాని నిర్మాణానికి డబ్బులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అంటే కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఎక్కడా కొత్త స్కీమ్ పెట్టింది లేదని.. కొత్త భవనం కట్టింది లేదని విమర్శించారు. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లకు, బిల్డింగ్లకు రిబ్బన్లు కట్ చేయడం, కేసీఆర్ పెట్టిన స్కీములను కటింగ్ చేయడం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కిట్టు, బతుకమ్మ చీర, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ అన్ని పథకాలకు కత్తెర పెట్టాడని విమర్శించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు, కురుమలకు ఆత్మగౌరవ భవనాలను హైదరాబాదులో నిర్మించామన్నారు. రేవంత్ రెడ్డి.. ఒక్క రూపాయి అయినా బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ఇచ్చారా? అని ప్రశ్నించారు. బీసీలపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ప్రారంభించిన బీసీ ఆత్మగౌరవ భవనాలకు నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని సవాల్ విసిరారు. వడ్డెర సమాజం రాజకీయంగా, ఆర్థికంగా పైకొచ్చే విధంగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు. వడ్డెర అంటే బండ జాతి, మొండి జాతి, మాట తప్పని జాతి అని కొనియాడారు. జూబ్లీహిల్స్లో మాగంటి సునీతమ్మ భర్తను కోల్పోయి చిన్నపిల్లలతో ఉన్నారని.. గోపీనాథ్ చనిపోతే ఆ కుటుంబాన్ని అనాథలుగా వదిలేయమంటారా? అని ప్రశ్నించారు. భర్త చనిపోతే ఏడ్చిన ఆడపడుచుని కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారని విమర్శించారు. ప్రతి ఒక్కరి ఓటు 11వ తారీఖు రోజు పోలింగ్ బూత్కు పోయి సునీతమ్మకు ఓటు వెయ్యాలని కోరారు. కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గువ్వ గుయ్యిమనాలన్నారు.

# యశోదా ఆసుపత్రిలో డీసీపీ చైతన్యకుమార్



● డీసీపీని పరామర్శించిన డీజీపీ శివధర్ రెడ్డి ● డీసీపీ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి ● చైతన్యకుమార్, గన్‌మెన్ ధైర్యసాహసాలను కొనియాడిన డీజీపీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః చా దర్ఘాట్లో సెల్ఫోన్ దొంగలను పట్టు కునే ప్రయత్నంలో గాయపడిన డీసీపీ చైతన్యకుమార్ను, ఆయన గ న్మాన్ను తెలంగాణ డీజీపీ శివధర్రెడ్డి పరా మర్శించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్తో కలిసి సోమా జిగూడలోని యశోదా ఆసుపత్రికి వెళ్లిన ఆయన, చికిత్స పొందుతున్న డీసీపీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ చైతన్యకుమార్తో మాట్లాడారు.ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్రెడ్డి, డీసీపీ చైతన్యకుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగుపడుతోందని తెలిపారు. "సోమవారం ఆయన్ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంది. డీసీపీ చైతన్యకుమార్ ఒక ఆదర్శవంతమైన అధికారి. విధి నిర్వహణలో భాగంగా ఆయన చూపిన చొరవ, ధైర్యసాహసాలు ప్రశంసనీయం. దొంగ చేతిలో కత్తి ఉందని తెలిసినా వెనకడుగు వేయకుండా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆయనతో పాటు గన్మాన్ కూడా అంతే ధైర్యాన్ని ప్రదర్శించారు. పోలీస్ శాఖ తరపున వారిద్దరినీ అభినందిస్తున్నాం" అని డీజీపీ పేర్కొన్నారు.
హైదరాబాద్లోని చాదర్ఘాట్ ప్రాంతంలో సెల్ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒమర్ అన్సారీ అనే వ్యక్తిని పట్టుకోవడానికి డీసీపీ చైతన్యకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో నిందితుడు కత్తితో డీసీపీపై దాడికి యత్నించాడు. ఆత్మరక్షణ కోసం డీసీపీ కాల్పులు జరపగా, నిందితుడు గాయపడ్డాడు.
ఈ ఘటనలో డీసీపీతో పాటు ఆయన గన్మాన్కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగిందని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని డీజీపీ తెలిపారు. చైతన్యకుమార్ వంటి అధికారుల వల్లే సమాజంలో భద్రతాభావం పెరుగుతుందని, వారి చర్యలు పోలీస్ బలగాలకు స్ఫూర్తినిస్తాయని శివధర్రెడ్డి అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

● రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులకు చపాతీ రోలర్, రోడ్ రోలర్ గుర్తుల కేటాయింపు ● ఈ సింబల్స్ తొలగించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసిన బీఆర్ఎస్ ● కారు గుర్తుకు దగ్గరగా ఉన్న గుర్తుల కారణంగా ఓటర్లు సింబల్స్ గుర్తింపులో కన్ఫ్యూజ్ అవుతున్నారని ఆందోళన




తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రిజిస్టర్ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ గుర్తులు కేటాయించింది. రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులకు చపాతీ రోలర్, రోడ్ రోలర్ గుర్తుల కేటాయించారు. అంబేద్కర్ నేషనల్ పార్టీ అభ్యర్థి చేపూరి రాజుకి రోడ్ రోలర్, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీకి చెందిన అంబోజు బుద్దయ్యకి చపాతీ రోలర్ గుర్తును కేటాయించారు. గతంలో ఈ సింబల్స్ తొలగించాలని ఎన్నికల కమిషన్కు బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది. కారు గుర్తుకు దగ్గరగా ఉన్న గుర్తుల కారణంగా ఓటర్లు సింబల్స్ గుర్తింపులో కన్ఫ్యూజ్ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఉప ఎన్నికల్లో బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల కలర్ ఫోటోలు ప్రింట్ చేయనుంది ఈసీ.. ఇది బీఆర్ఎస్కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. కాగా.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో ఇవాళ వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో 4.15 కిలోల డ్రగ్స్ పట్టివేత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః శంషాబాద్ విమానాశ్రయంలో డ్రగ్స్ భారీగా పట్టుబడ్డాయి. మొత్తం 4.15 కిలోల హైడ్రో పోనిక్స్ గంజాయిని పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికురాలి నుంచి డ్రగ్స్ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీని విలువ రూ.4.15 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా తయారు చేసిన సూట్కేసు రహస్య పొరలో డ్రగ్స్ ప్యాకెట్లు లభ్యమైనట్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ హమాలీ బస్తీలో ఆదివారం నిర్వహించిన బొడ్రాయి పండుగకు కేటీఆర్తో పాటు మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఎవరికి అపద వచ్చినా అండగా ఉండే నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అని చెప్పారు. రెండు సంవత్సరాల నుండి మీరు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో తమకు తెలుసు అని అన్నారు. ఇబ్బందులు పోవాలంటే మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని చెప్పారు. మనకు మంచి రోజులు రావాలంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక జరుగుతుందని.. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఇక్కడ ఉపఎన్నిక జరుగుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గెలుపు కోసం పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున నవీన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున మాగంటి గోపీనాథ్ భార్య, మాగంటి సునీత బరిలో నిలిచారు. ఇక బీజేపీ పార్టీ తరఫున లంకల దీపక్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందోనన్న ఆసక్తి నెలకొంది.

## బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తేనే బీసీ బిల్లుకు మోక్షం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గోదావరి పరివాహక ప్రాంతంలో ముంపునకు గురైన రైతులకు ఎకరానికి రూ. 50 వేల పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. నిజామాబాద్లో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. అప్పటి మంత్రి ప్రశాంత్ రెడ్డి, ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వల్లే ముంపు ముప్పు ఉందని తెలిపారు. మొక్క రైతులకు బోనస్ చెల్లించి, కొనుగోలు కేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం తడిసింది, తడిసిన ధాన్యం కడ్తా లేకుండా కొనుగోలు చేయాలన్నారు. బీజేపీ ఎంపీ ఉన్నా.. లేనట్టే అని విమర్శించారు. మాధవనగర్ బ్రిడ్జి పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదు ఎంపీ అరవింద్ చెప్పాలన్నారు. ఎంపీ అరవింద్ రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుందన్నారు. బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తేనే బీసీ బిల్లుకు మోక్షం లభిస్తుంది.. బీజేపీ ఎంపీ తన కుటుంబం ఎంపీ లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారు. ఆయన చిట్టా బయట పెడతా అని పేర్కొన్నారు.

CMR ENGINEERING COLLEGE (CMRN)
CMR GROUP OF INSTITUTIONS EXPLORE TO INVENT
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NBA & NAAC)
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. Nos: 9248727229

TGPGECET M.Tech. SPOT ADMISSIONS NOTIFICATION – 2025

Few Seats are available in I-M.Tech. in CSE & I-M.Tech. in VLSI SYSTEM DESIGN after Cancellation/Vacancy Position. Interested candidates can attend for Spot Admissions with all original certificates on **28-10-2025 at 10:00 A.M.** by paying registration fee (Non-Refundable) of **Rs. 600/-** for SC/ST candidates and other candidates should pay Rs.1200/- in the above address. The seats will be filled as per guidelines prescribed by Convener, TGPGECET – 2025.
Tuition fee: Rs.60, 000/- Per Annum.
Date: 25.10.2025 Sd/- Secretary

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 27 అక్టోబర్ 2025

suryaeditpage@gmail.com

## బాల్యం పరిమళిస్తుంది



మిత్రమా! మన బాల్యం పరిమళిస్తుంది
ఇప్పుడు మేఘాలన్నీ ఏకమై ముచ్చటిస్తున్నాయి
మయూరి పురివిప్పి నాట్యమాడుతుంది
కోకిల తన మధుర స్వరంతో
బాల్య గీతాలను పాడుతుంది
నిజంగా ఈరోజు మన పూర్వపు కలయిక
బాల్య స్మృతులను నెమరేసుకుంటుంది
ఆ బాల్యం ఒక అద్భుత జీవితం
కల్మషం లేని, కోపాతాపాల్లేని ఆ బాల్యం
మిత్ర ప్రేమలో ఆటపాటలతో సాగిపోయింది
ఎక్కడెక్కడో విసిరివేయబడ్డ మన జీవితాలు
50 వసంతాలు తర్వాత
మళ్లీ ఒక చోటికి చేరాయి
ఇప్పుడు మనం పూర్వ విద్యార్థులం,
బాల్య మిత్రులం
ఆనాటి ప్రేమ వాత్సల్యాలను ఈరోజు
మనం అందరం కలిసి పంచుకుంటున్నాం
ఎంత ఆనందం, ఎంత అద్భుతమో
ఈరోజు మన పూర్వ కలయిక
ఆరిపోవడానికి ఎదురుచూస్తున్న మన జీవితాలు
మళ్లీ నూతనంగా దీపమై వెలిగిపోతున్నాయి
మిత్రమా! ఆ పాత తరగతుల గోడల మధ్య
మన మాటల ధ్వని
ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉంది
ఆ పుస్తకాలతో నిండిన చేతులు
ఇప్పటికీ స్నేహపు కాంతిలో
మెరుస్తూనే ఉన్నాయి
ఆ చిరునవ్వుల వాసన
ఇప్పటికీ ఆ పాత తరగతి గదుల్లో
నిక్షిప్తమై ఉన్నాయి
మిత్రమా! ఆ గురువుల బోధనలు
ఇప్పటికీ-ఎప్పటికీ మరువలేనివి
ఆ బోధనలు మదిలో వికసించి
విశాల వృక్షమై నలుగురికి నీడగా మారినాయి
సమయ పరుగులో గాలివానలెన్నో
వీడిపోయిన 50 ఏళ్లలో
కొద్దిమంది మిత్రులు
అర్ధాంతరంగా అమరులైనారు
వారు ఈనాటికి మన హృదయంలో
దీపమై వెలుగుతూనే ఉన్నారు
మిత్రమా! ఇది ఒక స్మృతి యాత్ర
ఈ క్షణం, ఈ సమాగం
మన జీవిత పుస్తకంలో
సువర్ణక్షరాలతో లిఖించబడ్డ ఒక అధ్యాయం
50 వసంతాలు దాటినా
మన స్నేహం ఇప్పటికీ-ఎప్పటికీ వసంతమే
జ్ఞాపకాల తెరపై ఉషోదయపు రెక్కలతో
మన బాల్యం మళ్లీ పరిమళిస్తుంది

**మహ్మద్ నసీరుద్దీన్ 9440237804**

## హీరోయిజం



ఇద్దరు హీరోలు కలసి నటించిన సినిమా ఫ్లాప్ అయింది .
మీ హీరో చెత్త నటన వల్ల ఈ సినిమాఫెయిల్ అయింది.
మీ హీరో దరిద్రపు నటన వల్లనే ఆ సినిమా దెబ్బతింది.
అభిమానుల మధ్య మాటలనుంచి కొట్టుకోవడం వరకు వచ్చింది.
ఒక్కక్షణం కళ్ళముందు తన హీరో చేసిన ఫైట్ గుర్తుకు వచ్చింది.
విలన్ దగ్గరకు వెళ్లి హీరో తన్నడం కళ్ళ ముందు మెదిలింది.
హీరో తన్నగానే విలన్ శరీరం ఎలెక్ట్రిక్ స్థంభంపై పడుతుంది.
స్థంభం ఒక్క సారిగా వంగిపోవడం జరిగింది.
ఇప్పుడు వీడ్ని కొడితే అలాగే జరుగుతుందని మనసు చెప్పింది.
వేగంగా వాడి వైపు వెళ్తూ తన్నడం కోసం కాలు లేచింది.
తప్పించుకొనడానికి వాడి శరీరం పక్కకు జరిగింది.
సినిమాలో అయితే వాడి హీరో గురి విజయవంతం అవుతుంది.
ఆ హీరో అభిమాని కాలు ఇక్కడ గురి తప్పింది.
ఏ సినిమాలో జరగని సంఘటన ఇక్కడ జరిగింది
స్తంభాన్ని కాలితో తన్నడంతో ఆ అభిమాని కాలు విరిగింది .

**ఓట్ర ప్రకాష్ రావు 9787446026**

## కవిరాజు త్రిపురనేని సూతపురాణ శత వసంతాల ఉత్సవం

.26 10 .2025 అదివారం ఉదయం పదిగంటల కు తెనాలి కవిరాజు పార్కులో
అద్యక్షులు : ముత్తేవి రవీంద్రనాథ్ గారు.
వక్తలు : నార్నెవెంకటసుబ్బయ్య. ( అద్యక్షుడు.భారత హేతువాదసంఘము )
రావెల సాంబశివరావు గారు . ( విశ్రాంత రిజిస్ట్రార్.నాగర్జున యూనివర్శిటీ )
బి .సాంబశివరావు ( జాతీయ అద్యక్షులు .మానవవికాసవేదిక.)

అష్టాదశపురాణాలు చదివిన కవిరాజు త్రిపురనేని రామస్వామిగారు వాటిలోఉన్న అసంబద్ధమైన , పరస్పరవిరుద్ధమైన విషయాలపైనా ,తనువెలిబుచ్చిన అనుమానాలను సాంప్రదాయపండితులెవ్వరూ తీర్చలేకపోయారని,దానితొ ఆయన పురాణాలు వేదాలకు అనుకూలంగాఉన్నాయో,ఎంతవరకు ప్రతికూలంగాఉన్నాయో,ఎంతవరకు నీతిబాహ్యంగాఉన్నాయో, ఎంతవరకు పక్షపాతబుద్ధితోఉన్నాయో తెలియచెయ్యటం కొరకు సూతపురాణం వ్రాసానని చెప్పుకున్నాడు.గతంలోఉన్న 18 పురాణాల ప్రభావాన్ని త్రోసివేసి 19 వపురాణంగా త్రిపురనేనివారు వ్రాసినదే ఈ " సూతపురాణం " ఈ సూత పురాణం వ్రాసి 100 సంవత్సరాలు గడచినా అది సజీవంగా ఉండటమే దాని శక్తిని తెలియచేస్తుంది. అందుకె దీనిలోని విశేషాలు ఏమిటో తెలుసుకుందామురండి.దేవుళ్లు మనమొర వింటారా ! ఎందుకంటె వాళ్ళకీ మనలాగే ఇల్లు వాకిలి , ఒకరో ఇద్దరో ముగ్గురోపెళ్లాలు , పిల్లా జెల్లా ఉన్నారు కదా ! వాళ్లసమస్యలు , సంసారం ఈదలేక నానా అవస్థలు పడుతూ ఉంటారు .ఇంకా మనసమస్యలు తీర్చేసమయం ఎక్కడిది ?(కవిరాజు సూతపురాణం మొదటి పద్యం.)
రండి " సూతపురాణం శత వసంతాల ఉత్సవం "

## "ధర్మపురి"

ఎన్ని పురాజ్ఞాపకాలు!
వెలుగునీడల సంగమం లాంటి
ఎన్ని కురుచ వీధులు.
వీధులకిరుప్రక్కలా
శతాబ్దాల నాటి రెండంత్రాల
మట్టి మిద్దెలు.
చతుశ్శాల భవంతులు,
ఇనుప గొలుసుల వేలాడే
తూగుటుయ్యలలు.
స్వచ్ఛత లాంటి మనుషులు.
మనుషులనిండా
జ్ఞానపు అగరువాసన.
భాష నుడికారపు పట్టుకుచ్చుల్లాంటి తరుణులు!
వేదం అలవోకగా వల్లించే
తమలపాకుల్లాంటి బోసి నోళ్ళు!
నడిచే ముదుసలి దేవుళ్ళు
ధర్మజ్ఞాన నిక్షేపాల్లాంటి వాళ్ళు!
వస్త్రానికి మడి, దేహానికి శుచి,
హృదయం నిండా గోదావరిలాంటి తడి.
అమలిన మనస్కులు కదా వాళ్ళు!
నిత్యాగ్నిహోత్రాలు,
నిత్యాన్నదానాలు. నోములు, వ్రతాలు,
సంభావనలు, సంతర్పణలు,
సాంస్కృతిక ప్రాభవపు వైభోగమిది కాదా!
కుటుంబం లాంటి ఊరు
నడుమ
ఊరి పెద్ద నారసింహుని గుడి.
సంగీతం, సాహిత్యం, సంప్రదాయం వెరిసి
అదొక దేవలోక సంభ్రమం!

**– లేదాళ్ళ రాజేశ్వర రావు, 9441873602**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గోపికా వస్త్రాపహరణం





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**క॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

ఉత్తరం నుండి గాలి వీస్తూ, ఆకాశంలో చల్లగా ప్రకాశించే చంద్రుడు భాదిస్తూ, మంచు సర్వత్రా వ్యాపిస్తూ అందమైన హేమంత ఋతువు వచ్చింది. పగటి కాలం నిడివి తగ్గి, రాత్రి కాలం హెచ్చింది. చలితో లోకం వణక సాగింది. ఇలాంటి హేమంత ఋతువులో మొదటిదైన మార్గశిర మాసంలో శుక్ల పాడ్యమి నాడు, నందుడి గొల్లపల్లెలో కల గొల్ల పడుచులంతా వేకువనే బయల్దేరి, యమునానదీ తీరాన్ని చేరుకున్నారు. నదీతీరానికి పోయిన గోపికలు జనులెవ్వరూ లేనిచోట వస్త్రాలను విడిచారు. స్నానాలు చేద్దామనే ఉద్దేశంతో నీళ్లలోకి దిగారు. కృష్ణ సంబంధమైన పాటలు పాడుకుంటూ తమలో తమకే వినోదం కలిగే విధంగా జలక్రీడలు ఆడారు.ఆ సమయంలో వీరి విషయం తెలుసుకున్న కృష్ణుడు దూరంగా వున్నప్పటికీ,తనచెలికాండ్రతో కూడి అక్కడికి చేరుకున్నాడు. తన వెంట వచ్చిన వారిని కొంచెం దూరంగా నిలిపి, మెల్లమెల్లగా అడుగులు వేసుకుంటూ, నోరు మెదల్పకుండా, పొదలచాటున పొంచి-పొంచి, సమయం చూసి దగ్గరికి వచ్చి గోపికలు గట్టుమీద వుంచిన చీరలను దొంగిలించాడు.

గోపికా వస్త్రాలను తీసుకుని గట్టునే వున్న కడిమి చెట్టును ఎక్కాడు. అప్పుడా గోపికలు ఇలా పలికారు:
క: మామా వలువలు ముట్టకు, మామా! కొనిపోకు పోకు మన్నింపు తగన్ మా మాన మేలకొనియెదు? , మా మానసహరణ మేల? మానుము కృష్ణా!
తమ చీరలు దొంగిలించడం గొప్ప అని భావించవద్దని, అది ఆయనకు శోభను ఇవ్వదని, గౌరవాన్ని ఇవ్వదని అన్నారు. ఇంకా ఇలా అన్నారు:క: కొంటివి మా హృదయంబులుబీగొంటివి మా మనముబీ లజ్జc గొంటివిబీ వలువల్ గొంటిబీ విcక నెట్లు చేసెదొబీకొంటెవు గదబీ నిన్ను నెఱిcగికొంటిమి కృష్ణా!
శ్రీకృష్ణుడు చేసే చెడ్డ పనులను నంద మహారాజుకు తెలియచేస్తామని, తమ చీరలను ఇవ్వమని అడుగుతే ఇవ్వడం లేదని పిర్యాదు చేస్తామని నన్నారు. సమాధానంగా కృష్ణుడు, ఆడవారు రాజులతో వారిలాగా ప్రవర్తించరని, కొంచెమైనా మొగమాటం లేకుండా తనను దూషిస్తున్నారని, వారిలోని తప్పు తెలుసుకోవడం లేదని, నీళ్లలోనుండి శీఘ్రంగా వచ్చి ఎవరి వస్త్రాన్ని వారే తీసుకోవచ్చని, వచ్చినవారికి ఆలశ్యం చేయకుండా తానే స్వయంగా ఇస్తానని అన్నాడు. కృష్ణుడి మాటలకు గోపికలు ఒకరి ముఖాలు ఇంకొకరు చూసుకున్నారు. నవ్వుకుంటూ బదులివ్వడానికి సిగ్గుపడ్డారు. ఇలా అన్నారు:
క: మా వలువ లాగడంబున, నీ వేటికిc బుచ్చుకొంటి? నీ వల్పుcడవే?
నీ వెఱుcగని దేమున్నది?, నీ వందఱిలోన ధర్మనిరతుcడవు గదే?
కృష్ణుడు రమ్మన్న చోటుకు వస్తామని, ఇమ్మన్నది ఏదైనా సంకోచం లేకుండా ఇస్తామని, ఆయనెక్కడికి పొమ్మన్నా పోతామని, ప్రస్తుతానికి తమ చీరలను ఇచ్చి తమ మానాన్ని రక్షించమని వేడుకున్నారు గోపికలు. జవాబుగా, నవ్వుతూ కృష్ణుడు, ఏ పడుచువాడు పతిగా కావాలని కోరుతూ వారక్కడ కాత్యాయనీ వ్రతం చేస్తున్నారో చెప్పమని అడిగాడు. వారెవరిని చూసి వలచారని, ఎవరు వారి మనస్సులను ఆకర్షించారని, ఎవని మీద వారి స్నేహం వృద్ధి పొందుతూ ఉన్నదో తనతో చెప్పకూడదా, తాను పరాయివాడినా అని ప్రశ్నించాడు. ఆ మాటలకు గోపికలు ఒకరినికరు సంతోషంగా చూసుకున్నారు. కృష్ణుడిని చూసి నవ్వుతూ నోటమాట రాక వుండిపోయారు. తన ఇంట్లో, తన ఉత్తర్వుల ప్రకారం సేవ చేస్తూ వుండేట్లయితే, వారి వస్త్రాలు వారికిస్తానని, బయటకు రమ్మని చెప్పాడు కృష్ణుడు. వెళ్లాలా, వద్దా అన్న సందిగ్ధంలో పడిపోయారు గోపికలు.

### శ్రీ మహాభాగవత కథ- 58

చివరకు నీళ్లనుండి బయటకొచ్చారు.
అవయవాలు దాచుకుంటూ మడుగు నుండి వరుసగా బయటకొచ్చిన గోపికలు చిరు నవ్వుతో శ్రీకృష్ణుడి ఎదుట నిలబడ్డారు. అప్పుడు ఇలా అన్నాడు కృష్ణుడు. "సిగ్గెందుకు మీకు?మీతోకలిసి నేను చిన్నతనం నుండి పెరిగాను కదా? మీలో నేను ఎప్పుడూ వున్నాను కదా? నేను చూడని రహస్యం ఏమిటి? వ్రతంలో నిష్టగా వున్న మీరు చీరలు లేకుండా నియమాన్ని ఉల్లంఘించి, నీళ్లలోకి పోవచ్చా? కాత్యాయనీదేవిని మోసం చెయ్యడం కాదా? వ్రత ఫలం మీకు దక్కాలను కుంటే, చక్కగా మీరంతా చేతులెత్తి, మొక్కి, నాదగ్గరకు వచ్చి చీరలు తీసుకు పోండి. సిగ్గు పోయేట్లు చెప్పడం ఎందుకు? నన్ను నిందించడం దేనికి?".
అభిమానవతులైన ఆ యువతులు కృష్ణుడి మాటలు విన్నారు. ఆయన్ను తనివి తీరా వీక్షించారు. వస్త్రాలు విడిచి ఆ రోజున స్నానం చెయ్యడం తమ తప్పని ఒప్పుకున్నారు. కృష్ణుడి ఆనతి మేరకు తమ హస్తాలను నుదుట వుంచుకుని నమస్కారం చేశారు. చలిగాలి వల్ల వణుకుతున్న ఆ గొల్ల పడుచులకు కృష్ణుడు వస్త్రాలను ఇచ్చేశాడు. తమ చీరలను దొంగిలించినప్పటికీ, తమ అభిమానం తొలగించయినా చేస్తున్న నోముకు భంగం కాకుండా కాపాడాడు అని సంతోషించారు.
ఇలా కృష్ణుడు ఇచ్చిన వస్త్రాలను కట్టుకున్నారు గొల్ల పడుచులు. వాళ్ల అభిప్రాయం అర్థం చేసుకున్నవాడిలాగా వారితో ఇలా అన్నాడు కృష్ణుడు. "మీ అంతరంగంలో వున్న విషయం నాకు తెలుసు. మీరు నన్ను కొలవాలని వ్రతం చేస్తున్నారు కాబట్టి మీ కోరిక నెరవేరింది. ఇక మీరు కోరినవన్నీ నెరవేరుతాయి. నన్ను కొలిస్తే తప్పక మోక్షం లభిస్తుంది. మోక్షప్రదమైన గౌరీ వ్రతాన్ని చేశారు మీరు. ఇక నుండీ రాత్రుల్లో మీరు నన్ను పొందగలరు. నామాటలు నమ్మి మీరు ఇక ఇండ్లకు పొంది". ఇలా కృష్ణుడు చెప్పగా వారంతా వ్రేపల్లెకు వెళ్లిపోయారు.
**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## "అనంతసాగర" అక్షర కెరటాలు బడి పిల్లల కథలు

బాల సాహిత్య కవులు పిల్లల కోసం కథలు రాస్తున్నారు. ఇవి కథలు మాత్రమే కాదు, విజ్ఞానాన్ని, నీతిని, సంస్కృతిని నేర్పే సాధనాలు. ఈ కథలు సాధారణంగా సరళమైన భాషలో, చిన్న వాక్యాలతో ఉంటాయి. కథలోని పాత్రలు జంతువులు, పక్షులు, దేవతలు, రాకుమారులు, రాకుమార్తెలు లేదా పిల్లల వంటివి ఉంటాయి.పిల్లల కథల్లో ఊహాశక్తికి, సృజనాత్మకతకు పెద్ద పీట వేస్తారు. విభిన్న ప్రపంచాలను, అద్భుతమైన సంఘటనలను పరిచయం చేస్తూ పిల్లల మనసులో ఉత్సుకతను పెంచుతాయి. అంతేకాక, కథల ద్వారా స్నేహం, ధైర్యం, నిజాయితీ, దయ వంటి మంచి విలువలను పిల్లలకు సులభంగా నేర్పించవచ్చు.
ఈ కథలు పిల్లలకు ఆనందాన్ని ఇవ్వడమే కాకుండా, వారిలో చదివే అలవాటును పెంపొందించడానికి సహాయపడతాయి. ఇది వారి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుంది. నేటి బాల సాహిత్య కవులు పిల్లల మనస్తత్వాలకు అనుగుణంగా, ఆధునిక సమాజానికి తగ్గట్టుగా సరికొత్త కథలను సృష్టించి, వారిని విద్యావంతులను చేస్తున్నారు.సరస్వతి మాత వెలిసినటువంటి అనంతసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ రాసినటువంటి కథల సమాహారమే అనంతసాగర్ కెరటాలు ఈ కథల సంపుటికి హిందీ ఉపాధ్యాయులు బైతి దుర్గయ్య సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు చిన్నారులు 25 కథలు చాలా చక్కటి నీతితో సమకాలిన సమాజానికి



ఉపయోగపడే విధంగా రాయడం నిజంగా అభినందనీయం
"బుద్ధి బలం" కథలో ఆరవ తరగతి చదువుతున్న విశ్వతేజ మంచి సందేశాన్ని అందించాడు.ఎవరో ఏదో చెప్పారని ఆ మాటలు నమ్మి ఎంత కండ బలం ఉన్న బుద్ధి బలం లేకుండా మనల్ని మనం నిరూపించుకోవడానికి తొందరపాటు నిర్ణయాలు ఎంత మాత్రం పనికిరావని, అందుకే మూడో వ్యక్తి చెప్పిన మాటలు నమ్మి ప్రాణ స్నేహితులు విడిపోకూడదననే నీతిని ఏనుగు మృగరాజులకు చెప్పడం చాలా బాగుంది చిన్నారి విశ్వతేజకు ఆశీస్సులు.మనకు తినడానికి తిండిని అందించేది రైతన్న. రైతు లేకపోతే దేశమే లేదు. ఎక్కువ కష్టపడేది రైతన్న ."రైతే రాజు" అనే మంచి సందేశాన్ని అవినాష్. ఏడవ తరగతి విద్యార్థి "రైతే రాజు "కథలో సంక్షిప్తంగా వివరించిన తీరు చాలా బాగుంది.
తాగడం ద్వారా సంసారం అంతా గుల్ల అయిపోతుంది. అన్ని కష్టాలకు మూలం మద్యపానం .తన తండ్రి తాగి ఇంటికి వస్తే నేను ఇంట్లో నుండి వెళ్లిపోతా నని కుమార్తె రమ కోపంగా తండ్రితో చెప్పడంతో రామయ్య, భయపడి పోయి తన కుమార్తె కోసం తాగకూడదని నిశ్చయించుకోవడం, కుమార్తెకిచ్చిన మాట ప్రకారం అతడిలో శాశ్వతమైన మార్పు రావడం." మార్పు కోసం "అనే కథలో రవి శ్రేయని ఆరవ తరగతి చిన్నారి చక్కగా కథను నడిచిన తీరు ఆద్యంతం పాఠకులను ఆకట్టుకుంటుంది.
చెప్పుడు మాటలు విని మోసపోవద్దు అనే చక్కటి సందేశాన్ని హిమబిందు "చెప్పుడు మాటలు" కథలో చక్కగా వివరించింది.
మనం గొప్ప వాళ్ళం కావాలన్న చెడ్డవాళ్లం కావాలన్న మన ప్రవర్తన మీదనే ఆధారపడి ఉంటుంది. అందుకే మనం సత్ప్రవర్తనతో మసలుకోవాలి అనే నీతి విషయాన్ని నితీష తొమ్మిదవ తరగతి చిన్నారి "ప్రవర్తన" కథలో వివరించింది.
ఇలా చెప్పుకుంటూ పోతే అనంతసాగర అక్షర కెరటాలు కథల సంపుటిలో ప్రతి ఒక్క కథ వాస్తవిక జీవితానికి దగ్గరగా ఉన్నట్టే అనిపిస్తుంది ఎంతో అనుభవంతో ఉన్నటువంటి కథకులుగా చిన్నారి విద్యార్థులు కథలు రాయడం గొప్ప విషయం వారిని తీర్చిదిద్దుతున్న భాష ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు ఈ పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 64. పుస్తకం ధర 80 రూపాయలు. పుస్తకం ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇలాంటి కథల సంపుటాలు మరెన్నో అనంతసాగర్ విద్యార్థుల కలం నుండి జాలువారాలని కోరుకుంటు విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం
పుస్తక ప్రతులకు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతసాగర్ , చరవాణి: 9959007914
**పుస్తక సమీక్షకులు : యాడవరం చంద్రకాంత్ గౌడ్ , 9441762105**

## రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి ఆలపించిన మధుర గానాలు,రాగాలు, అణువణువూ పరవశించే భావాల 'నే'

రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గారు ఆత్మీయంగా పంపిన "నే....తీయని తెలుగు గజలునై" అన్న తమ గజళ్ళ పుస్తకం అందింది.కారణాంతరాల వల్ల వెంటనే చదవలేక పోయాను. ఇవ్వాళ్ళ పట్టుదలతో చదివాను.....
వారు ఆలపించిన మధుర గానాలు,రాగాలు, అణువణువూ పరవశించే భావాలు,నాదాలు,అమృత నిధులు వారి గజళ్ళ వెన్నెల వానలో ఆపాదమస్తకం తడుస్తూ ఆస్వాదించుదాం రండి.....
The ghazals are convincing, and patience is powerful weapon....but the heart of a timid man will never win his lady.
**ఈ మాటల వెలుగులో ఈ గజళ్ళను ఒక చూపు చూద్దాం రండి.....**
**మానిఫెస్టో లాంటి తమ ఉపోద్ఘాత గజలులో .......**
**నాగజలే తెలుగు తీపి తెన్ను తెలిపే వర్ణ భావాలు మోసేదె చూడు**
**నా గజలే సుస్వనినే ధ్వనిస్తూనే మృదు పదపల్లోదినిగా సాగేదె చూడు** అంటూ తన గజళ్ళలోని మృదు లక్షణాలను హృద్యంగా తెలిపింది.
**జీవి పొందే నిర్వేశ నిష్ఠలలోన జ్ఞాన మిడు వరాళి కీర్తననై నే..**అంటూ చాలా గజళ్ళలో ప్రతి షేర్ చివర రదీఫ్‌లో **"నే "** అనే ఏకవర్ణ పదాన్ని వాడింది.
ప్రేమోన్మాద ఉద్వేగాలలో చలించు రథకేళి నాకవీత! అంటుంది మరోచోట
మనస్సు మూగవోయినావిషాదపు వాకిటనే నెలవంకై నిలచి
**రేయి చీకటి మలినాలనుతనపై తానే మోపుకుంది తెలుసా?...**అంటుందో చోట.విషాదం లో ఉండి కూడా నెపం ఇతరులపై మోపకుండా అన్ని కళంకాలను తనపైనే మోపు కోవడం ఒక్క స్త్రీకే సాధ్యమయే ఓర్పు.
వెన్నెలారతినై,అనుకూలమైన సతినై,మధుర భావతతినై,లోక గతినై విదితమవని మతినై ...అంటూ రదీఫ్లో భాగంగా అందమైన పదాల అమరిక రచయిత్రి పనితనాన్ని తెలుపుతుంది.మరోచోట ససివెన్నెల,అసివెన్నెల, మిసివెన్నెల, నుసివెన్నెల, అలనై,కల కలనై అంటూ పదాలపై తనకున్న ప్రభుతను సాధికారంగా తెలియజేస్తున్నది. ఇంకొక చోట కులుకుల పిలుపుల అలకల మలుపులలో మధుర భావతతినై.. అంటూ అందంగ కర్పూరకళిక వంటి పదాలతో ప్రాసను ప్రదర్శిస్తుంది.
చాలామంది కవుల గజళ్ళలో కనిపించే ఒక విషయం చెప్పాలి. ఖాఫియాలు, రదీఫ్లు, మత్లాలు,మక్తాలు,తఖల్లుస్ లు షేర్ లు సలక్షణంగానే ఉంటాయి.పెళ్ళి కూతురుకు ముక్కూ, మొహం,కళ్ళు,కనుబొమలు,కురులు, మెడ....అన్నీ సలక్షణంగానే ఉంటాయి.కానీ మొహలో ఉండవలసిన కళ మాత్రం ఉండదు.అల్లగే అన్నీ సలక్షణంగా ఉన్నా ఆ గజళ్ళలో ప్రాణం మాత్రం ఉండదు.అంటే ఆత్మ లాంటి కవిత్వం ఉండదు.శుష్క పదప్రయోగం మాత్రమే దర్శన మిస్తుంది.
అలాగే గజల్ లో ఎంత రసరమ్య భావాలున్నా,ఎంత మంచి కవిత్వం ఉన్నా అది హృదయాన్ని తాకాలి.హృదయ స్పర్శిగా ఉండాలి.ఎడద లోతుల్లోకి చొచ్చుకుపోయి హృదయాన్ని కదిలించాలి.ఎదలో అవ్యక్తబాధను కలిగించాలి.



తపనను రగిలించాలి.అప్పుడే ఆ గజల్ కు సార్థకత! లేకుంటే గురి తప్పిన బాణంలా ఆ గజల్ కు విలువ లేదు.మల్లీశ్వరి గజళ్ళన్నీ హృదయాన్ని కదిలించి తపనను రగిలించేవే.సార్థకమైనవే.And then I had understood that any ghazalthat could not pierce your heart completely and instantly like an arrow had no value as a work of art.
**అందాలెన్ని ఉన్నా అడవి చందంగా మిగిలి ఉన్నా**
**ప్రేమగ తలచి పిలిచేదెవరో కొలిచేదెవరో గాసినై నే....**అంటూ తన వేదనను తెలుపుతుంది నిస్సహాయంగా మరో చోట.
**నీవెలేక తళుకుతార్లంటి నా నీలికనుల నిలిచినవి కలల నీడలు**
**వర్ణాల నీ చిద్రూపును చిత్రిస్తూ విరహ కావ్యమై వెలుస్తూ నే....** అంటూ ఆవేదనను అందమైన కవిత్వంగా మలిచింది కవయిత్రి.
**గాలినై ధూళినైన లలి లాలనెరుగని మనోజ్ఞ లలననైన**
**నీలోనే లయం నీతోనే నా జయం కానీ అని అడగనీ నను.....**అంటూ ప్రియునికి ఆత్మార్పణే ప్రణయానికి సాఫల్యం అని బాధగా చెబుతుంది.
క్రొక్కారు కౌగిలిని కొత్తగా మెత్తగా జన్మలెత్తే కోరికలెన్నో ..అంటూ కోరికలు ననలెత్తె దృశ్యాన్ని హృద్యంగా మలిచింది.
**ఆర్తిపాడే అశ్రుగీతాలెన్నొ ఆర్ద్రత నిండిన ఓదార్పు లేని బ్రతుకు లెన్నో**
**వృథా గాథల్ని సంతస భరిత గానాన్ని వినిపించ ఎలుగెత్తిలేస్తూనే నే.....**అంటూ వృథామయ జీవితాలకు తన సహానుభూతిని తెలుపుతుంది
**"గజల్ వో బాన్సురీ హై జిసే జిందగీకి హల్చల్ మే హమ్నే కహీన్ ఖోదియా థా ఔర్ జిసే గజల్ కా షాయర్ కహీసే ఫిర్సే ఢూంఢ్ లాతా హై ఔర్ జిస్ కి లయ్ సున్ కర్ భగవాన్ కి ఆంఖోమే భి ఇన్సాన్ కే లియే ముహబ్బత్ కే ఆన్సూ ఆజాతే హై." అంటాడు ఫిరఖ్ గోరక్ పురి.**
**వసంత కోకిలలా వస్తూ పోతూ వలపు మల్లెను చేసి వేదన నిచ్చావు**
**వేడుక నిచ్చే నీ వెతుకులాట దారే ఎరుగక వడబడుతున్నాను నే**
**నీకై మోగే ఎదెపుడు మౌనమౌనోనని నీకై త్రుబడుతున్నాను నే**
**ఎదురు చూపులో ఎలమి కలిమితో పిలుపునై నీకై ఎగబడుతున్నాను నే**
అంటూ నిరీక్షణ లోని విషాద మాధుర్యాన్ని మధుర అభివ్యక్తి ద్వారా తెలుపుతున్నది
**కొలమానాలకందని అగాధమే నా డెందం.ప్రమోదమైన ప్రమాణమైన సదా కావ్యాన్నే. ఏ ప్రణయ ప్రళయాల్లోనూ నా ఆద అలవనిదే...**అంటూ తన డెందం లోని విలక్షణ ప్రణయాన్ని అక్షరీకరించింది.
**నా నిరీక్షణాక్షణా లెన్ని అలసిపోయాయో వేదనావేదన సిక్తమైనాయో**
**నా రెప్పల మైదానాల స్వప్నించిన మధుర స్వప్నాల నడిపించ లేను తెలుసా**
..అంటూ హృదయంగమమైన కవిత్వం వినిపించింది.
**ఆనందానుభూతులలో తడవని క్షణాల రణాలలో**
**కాలం నను కైతల పంటగ పరిపిస్తోంది ..ఇలా**
అంటూ తనను కైతల పంటగా మలుస్తున్న కాలాన్ని తల పోస్తున్నది రచయిత్రి.
**కాంతి పక్షాలనె కలిగిన పక్షినై వెలుగిస్తున్నానని తెలిసిందెవరు ..**అంటూ చక్కని కవిత్వపు వెలుగును చూపిస్తున్నది.
**అన్వేషితనై నా కోసమె అనిపించే మనసుకై తిరుగుతూ నే**
**నా అశ్రువులే అంబరాన తారలుగా మెరుస్తుంటే వింతగా ఉన్నాగా వలపు స్వరాల సరాల నలుగుతూ వేళ కతుకుతూ నే ...** అంటూ అన్వేషిత లోని దు:ఖం, నలుగుతున్న మనసును అక్షరాలలో తెలియజేస్తున్నది.చేదో తీపో ఏమో ఎన్నో స్మృతుల జడి తడిని ఆరనీయని నిశిలో నిలబడి వేదన అనుభవిస్తున్నది
**వాకిట కురిసే వెన్నెలలా నీ ఎద ముంగిట కురిసే తలపు వానను**
**ఎన్ని తీయ తీయని మోహాలో మోదుగ లౌతూ నీకై ఒంపుతూ పంచుతూ**
**సౌందర్య సీమల సందెల వెలుగు నీడలలో మెరిసేటి శ్రీ వంటి జాణను నే**
**సిరి గంధమంటి సాహిత్య సౌరభ మీయ నను అరగ దీసుకునే సానను నే...** అంటారు వేరొక చోట. ఓ మల్లీశ్వరి గారూ! మీ హృదయాన్ని ఏ కోమల రసరమ్య పదార్థం తో సృజించాడు ఆ విధాత! ....తనను తాను అరగ దీసుకుంటేనె కదా కవికి శ్రీ గంధమంటి కవిత్వమలవడేది....
**దీప ధూప పరిమళాలె లేని శిథిల దేవళాన్నైనా......ఎంత చక్కని పోలికతో తన దీనావస్థను వర్ణించింది!**
**పరవశ పరిమళమిచ్చే నాస్మృతులను నీ గుండె కొంగున మోస్తావా లేదో**
**మనక లయిక రాసే కలికి కథలెన్నో ఆనంద నర్తన క్షణాల వీక్షణాలెన్నో**
**నా వలపు వర్ణాల ఓనమాలు దిద్దుతూ నా ఒయారాన్ని చిత్రంగా గీస్తావో లెదొ....** అంటూ తన అప్పీల్ ను సొగసైన కవితగా మలచి విన్నవిస్తున్నది.
చివరగా ఒక మాట చెప్పి ఈ సమీక్షను ముగిస్తాను.పాయసం లో పంటికింద రాయిగా కలుక్కుమనే విషయం ఒకటునంది.మారు మూల డిక్షనరీలలో ఉండే కఠిన పదాలు, తిరిగి ప్రబంధ యుగాలకు తీసుకు పోయే గ్రాంథిక పదాలను వాడకుంటే బాగుండేది.
ఏది ఏమైన రసపిపాసులను ఓలలాడించే గజళ్ళివి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ రసరమ్య సాహితీ లోకానికి స్వాగతిస్తున్నాను.
**పుస్తకం కావాల్సినవారు సంప్రదించాల్సిన నెంబరు రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి 9866583907**

**డాక్టర్.దిలావర్ , 9866923294**

## ఆధ్యాత్మిక సత్యాలు



ఆర్.సి. కృష్ణస్వామి రాజుగారి "యద్భావం తద్భవతి" అనే ఆధ్యాత్మిక కథా సంపుటి చిన్నకథా సాహిత్యంలో ఓ మాణిక్యంలా నిలుస్తుంది. ఈ పుస్తకం లోని అరవై కథలు సులభమైన భాషలో లోతైన తాత్విక భావనలను పాఠకుడికి చేరవేస్తాయి. 'పూడికతీత', 'ఎగిరిపోవడం చిలుక నైజం', 'పడవ ప్రయాణం', 'దృఢ దీక్ష', 'కంకరలోనూ శంకరుడు' వంటి కథల ద్వారా రచయిత మనిషి జీవన ప్రయాణంలోని ఆధ్యాత్మిక సత్యాలను ఆచరణా త్మకంగా, సరళంగా ప్రతిపాదించారు. కథల భాషలో ఉన్న నిష్కళంకత, భావాల్లోని స్పష్టత పాఠకుని మనసును స్వచ్ఛత వైపు నడిపిస్తాయి.
ఈ పుస్తకం ఒకవైపు ఆత్మవిమర్శను, మరోవైపు ఆత్మోన్నతిని కలిగించే శక్తి కలది. ప్రతి కథలోనూ నిత్యజీవితానికి దగ్గరైన అనుభవాలు, వాటిలోని నీతులు మనసును ఆలోచనలో ముంచుతాయి. ప్రముఖ పత్రికల్లో ప్రచురింపబడ్డ ఈ కథలన్నీ జీవిత తాత్పర్యాలను బోధించే ఆధ్యాత్మిక రత్నాలు. "గతం గతః", "యోగక్షేమం వహామ్యహం" వంటి పూర్వ గ్రంథాలతోనే రచయిత తన సాహిత్య పటిమను నిరూపించగా, ఈ గ్రంథం వీరి ఆధ్యాత్మిక దృష్టి, సృజనాత్మక శక్తికి నిదర్శనం. ప్రతి తెలుగు ఇంటిలో ఉండదగిన స్ఫూర్తిదాయక గ్రంథమిది.
**ధర: రూ.160/- పేజీలు: 136, ప్రతులకు : 9393662821**

**-పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, 8179636617**

## పుస్తకాల తోటలో (62)

**డా: అమ్మిన @ 77298 83223**

తెలుగు బాల సాహిత్యం నేల నాలుగు దిశల వ్యాపిస్తున్న శుభ సమయంలో తెలంగాణలోని కామారెడ్డి జిల్లా కూడా బాల సాహితీ వేదిక కావడం గర్వించదగిన విషయం, అందులో భాగంగా జిల్లాలోని రామారెడ్డి మండలం గిద్ద రాధాయి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం సమిష్టి కృషితో తెలుగు అధ్యాపకుడు తడగొప్పుల శ్రీనివాస్ గారి సంపాదకత్వంలో ఆ పాఠశాల విద్యార్థులు రాసిన 21 కథలతో "బడి పిల్లల కథల సింగిడి" అనే కథా సంకలనం వెలువడింది. ఈ కథా సింగిడిలోని కథలన్నీ ఆరు నుంచి పదవ తరగతి చదివే పిల్లలు వ్రాసిన కథలే అన్ని కథలు అనునిత్యం పిల్లలు చూసిన సంఘటనలను కథలుగా అందంగా చెప్పబడ్డవే!!
లశ్రమ విలువ తెలిసిన నాడే దాన్ని సరైన క్రమంలో వినియోగించుకుని దానికి సార్థకత చేకూరుస్తాము అనే నిజాన్ని చెప్పిన "శ్రమ విలువ కథ"లో కిరణ్ వాళ్ళ నాన్న ఏ విధంగా శ్రమ విలువ తెలిపాడో తెలియాలి అంటే ఆ కథ ఆసాంతం చదవాలి,అన్నదమ్ముల అనుబంధం ఎలా ఉండాలో అందంగా చెప్పిన "అన్నదమ్ములు" కథలో చిన్నవాడైన కిరణ్ అతని భార్య పూజలు తమదైన ఆత్మీయత అనురాగాల సాయంగా పెద్దవారిలో ఎలా మార్పు తెచ్చి పశ్చాత్తాపం కలిగించారో తెలుసుకోవాలి అంటే ఆ కథ తప్పకుండా చదవాలి.
ఆవుల మెడలో గంటలు కట్టి ఉండటం మనకు అందరికీ తెలిసిన సాధారణ విషయమే కానీ దాని వల్ల కలిగే ఉపయోగం ఏమిటో చాలామందికి తెలియదు. అదేమిటో పూర్తిగా తెలుసుకోవాలి అంటే "అత్యాశ" కథ విధిగా చదవాలి తల్లి చనిపోయిన ఆధ్య అనే అమ్మాయి నాన్నకు చేదోడు వాదోడుగా ఉంటూనే తనకు ఇష్టమైన చదువు పూర్తి చేసి పదవ తరగతి పరీక్షల్లో విజయం సాధించిన స్ఫూర్తివంతమైన కథ "చదువు సంస్కారం". దీనిలోని ఆధ్య ఆత్మస్థైర్యం నేటితరం బాలికలు అందరికీ భరోసాతో కూడిన స్ఫూర్తిని



అందిస్తుంది.
యుక్తిదాయకమైన కథల వరుసలో చేరే "తెలివైన పావురం" కథ మానవత్వం ముందు ఏ మతం నిలవలే దు అని చాటిన "స్నేహిత మతం" కథ, పంతానికి పోయి గొడవలు పడి నష్టపోవడం కంటే సర్దుకుపోయి సమస్యలను పరిష్కరించుకోవడం తెలివైన పని అని చాటిన సమయస్ఫూర్తి కథలో ..రెండు మేకలు ఎలా తెలివిగా వ్యవహరించి తమ సమస్యను తీర్చుకున్నాయో తెలుసుకోవచ్చు.
డబ్బు విలువ పొదుపుతోనే పెరుగుతుంది అనే మంచి నీతిని చాటిని కథ "పొదుపు" పేద కుటుంబానికి చెందిన వనజ చిన్ననాటి నుంచి పొదుపు పాటిస్తూ ఎలా తన కుటుంబాన్ని తీర్చిదిద్దుకుందో చెబుతూ చివరికి తన పొదుపు నచ్చని భర్త అత్తలకు ఎలా గుణపాఠం చెప్పిందో కూడా మనం ఈ కథలో చదవవచ్చు.
నేటి కాలపు కొందరు తల్లిదండ్రులు పిల్లల చదువుల విషయంలో అమ్మాయిలను ఒక రకంగా అబ్బాయిలను మరో విధంగా చదివిస్తూ బేధం చూపిస్తున్నారు, ఇది అన్ని విధాల తప్పు అని నిరూపించిన విలువైన కథ "దైవ సమానులు" దీనిలో రమ్య అనే అమ్మాయిని తల్లిదండ్రులు వివక్షతతో చదివిస్తే గురువుల సాయంతో ఉన్నత చదువులు చదివి పెద్ద ఉద్యోగం సంపాదించడమే కాక అమ్మానాన్నలను ఇంటి నుంచి వెళ్లగొట్టిన తన తమ్ముడు రగులు మార్పు తెచ్చి తన తల్లిదండ్రులకు ఆధారంగా నిలుస్తుంది రమ్య ఇలా ఈ పుస్తకంలోని అన్ని కథలు పిల్లల ఆలోచనలకు ఆవేదనలకు అద్దంపడతాయి ఈ కథల్లోని గ్రామాల పేర్లు వ్యక్తుల పేర్లు అన్ని ఈ బాలకథా రచయితల సొంత ప్రాంతాలవి కావడం కథలకు మరింత వన్నెతెచ్చాయి, మంచి కథలు చదవాలి రాయాలి అనుకునే ప్రతి ఒక్కరు ఈ పుస్తకం తప్పనిసరిగా చదవాలి.
**బడి పిల్లల కథల సింగిడి (అథాసంకలనం), పేజీలు:47, వెల:అమూల్యం, ప్రతులకు: తడ గొప్పుల శ్రీనివాస్ సెల్: 94405 25848.**

# సేవింగ్ ఖాతాలో ఎఫ్డీ వడ్డీ పొందొచ్చు ఇలా



ఈ రోజుల్లో దాదాపు అందరు బ్యాంక్ అకౌంట్ లను కలిగి ఉంటున్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు, శాలరీల కోసం, వ్యాపారం కోసం ఇలా రకరకాల అకౌంట్లను ఓపెన్ చేస్తుంటారు. అయితే చాలా మందికి సేవింగ్ అకౌంట్స్ ఉంటాయి. ఈ ఖాతాలపై వచ్చే వడ్డీ చాలా తక్కువ, కానీ అవి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. చాలా బ్యాంకులు పొదుపు ఖాతాదారులకు ఆటో-స్వీప్ సేవలను అందిస్తున్నాయి. దీని వలన కస్టమర్లు ఫిక్స్ డిపాజిట్ మాదిరిగానే వారి పొదుపు ఖాతాలపై వడ్డీని పొందొచ్చు.

ఆటో స్వీప్ సర్వీస్ అంటే ఏమిటి?

ఆటో స్వీప్ సర్వీస్ అనేది సేవింగ్ అకౌంట్ ఒక నిర్దిష్ట పరిమితిని దాటినప్పుడు ఆటోమేటిక్ గా డబ్బును ఫిక్స్ డిపాజిట్‌కు బదిలీ చేసే సౌకర్యం. దీని అర్థం మీరు మీ పొదుపు ఖాతాలో డబ్బును జమ చేయడం కొనసాగించవచ్చు. బ్యాలెన్స్ ఒక నిర్దిష్ట పరిమితిని దాటినప్పుడు, బ్యాంక్ దానిని ఆటో స్వీప్ సర్వీస్ ద్వారా ఫిక్స్ డిపాజిట్‌గా మారుస్తుంది. మీరు ఫిక్స్ డిపాజిట్‌కు సమానమైన వడ్డీని పొందుతారు. ఎఫ్‌డి లు సాధారణంగా పొదుపు ఖాతాల కంటే మూడు రెట్లు వడ్డీ రేటును అందిస్తాయి.

అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , దాని లక్షలాది మంది పొదుపు ఖాతాదారుల ప్రయోజనం కోసం ఆటో స్వీప్ వ్యవస్థలో కొన్ని మార్పులు చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్టీ ఆప్షన్ డిపాజిట్ అనే ఆటో స్వీప్ సేవను అందిస్తుంది. దీనిలో, బ్యాంక్ మీ పొదుపు ఖాతాలోని అదనపు డబ్బును ఆటోమేటిక్ గా టర్మ్ డిపాజిట్‌కు బదిలీ చేస్తుంది. అవసరమైతే, పొదుపు ఖాతాలో డబ్బు లేకపోతే, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్టీ ఆప్షన్ డిపాజిట్ నుండి డబ్బును మీ ఖాతాకు తిరిగి బదిలీ చేస్తుంది. దీనిని రివర్స్ స్వీప్ అంటారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్టీ ఆప్షన్ డిపాజిట్ కనీస పరిమితిని రూ. 35,000 నుండి రూ. 50,000 కు పెంచింది. దీని అర్థం ఖాతా బ్యాలెన్స్ రూ. 50,000 లేదా అంతకంటే ఎక్కువ ఉంటేనే ఎం.ఓ.డి. అయ్యే ప్రక్రియ ప్రారంభమవుతుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్టీ ఆప్షన్ డిపాజిట్ పై వడ్డీ త్రైమాసిక ప్రాతిపదికన చెల్లిస్తారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
27 అక్టోబర్ 2025



## రొమ్ము క్యాన్సర్ పై గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ అవగాహన

Gleneagles Hospital LAKDI-KA-PUL, HYDERABAD | Fortis NETWORK HOSPITAL

హైదరాబాద్, : గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్, ఎల్బీనగర్, మహిళల్లో రొమ్ము క్యాన్సర్ భారాన్ని తగ్గించడంలో అవగాహన, సకాలంలో స్క్రీనింగ్ మరియు చురుకైన ఆరోగ్య నిర్వహణ ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. భారతదేశంలో మహిళలను ప్రభావితం చేసే అత్యంత సాధారణ క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ఒకటిగా ఉంది. కుటుంబ చరిత్ర, ఊబకాయం, హార్మోన్ల మార్పులు, ఆలస్యంగా గర్భధారణ, మరియు ధూమపానం లేదా మద్యం సేవించడం వంటి జీవనశైలి అలవాట్లను గుర్తించడం నివారణలో కీలక పాత్ర పోషిస్తుంది. చూడవలసిన ప్రారంభ సంకేతాలు మరియు లక్షణాలు రొమ్ము లేదా చంక కింద ఒక ముద్ద, రొమ్ము పరిమాణం లేదా ఆకారంలో మార్పులు, చనుమొన ఉత్సర్గ మరియు చర్మం మసకబారడం. గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ నిపుణులు మహిళలు ఏవైనా అసాధారణ మార్పులను వెంటనే వైద్యుడికి నివేదించాలని కోరుతున్నారు. మామోగ్రఫీ, స్వీయ-రొమ్ము పరీక్షలు మరియు క్లినికల్ చెక్-అప్‌ల ద్వారా క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయడం అనేది ప్రారంభ మరియు చికిత్స చేయగల దశలో రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం. గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి వీలుగా క్రమం తప్పకుండా స్క్రీనింగ్ మరియు అవగాహన కార్యక్రమాలను ప్రోత్సహిస్తూనే ఉంది. ముందస్తు రోగ నిర్ధారణ మనుగడ రేటును మెరుగుపరచడమే కాకుండా మెరుగైన చికిత్స ఫలితాలను మరియు జీవన నాణ్యతను కూడా నిర్ధారిస్తుంది.

## భారత్‌లో బయటపడ్డ పెద్ద బంగారు గని!



గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. కొన్ని సార్లు తగ్గుముఖం పట్టినా ఓవరాల్ గా మాత్రం ఆల్ టైం హయ్యెస్ట్ ధరలను నమోదు చేశాయి. అయితే ఈ నేపథ్యంలో బంగారు నిల్వల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మనదేశంలో బంగారు నిల్వలు ఉంటే ఈ ధరల ఎఫెక్ట్ ఇంతగా ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో బీహార్ రాష్ట్రంలో గతంలో బయటపడ్డ బంగారు గనుల తెరపైకి వచ్చాయి.

**బీహార్ రాష్ట్రంలో..**

బీహార్ రాష్ట్రంలో దేశంలోనే అత్యధిక బంగారం నిల్వలు ఉన్నాయని ఇటీవల జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వెల్లడించింది. బీహార్ లోని జాముయ్ జిల్లాలో దాదాపు 222.8 మిలియన్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్టు పేర్కొంది. అయితే ఈ బంగారు గనుల్లో తవ్వకాలకు ఇంకా అనుమతులు లభించలేదు. ఒకవేళ ప్రభుత్వం ఇక్కడి బంగారాన్ని వెలికి తీయడం మొదలుపెడితే భారత ఆర్థిక వ్యవస్థకు చాలా మేలు చేకూరుతుంది అంటున్నారు నిపుణులు.

**బిగ్గెస్ట్ మైన్**

బీహార్ లో ఉన్న బంగారు గని చాలా పెద్దది. ఇక్కడ మైనింగ్ ప్రారంభమైతే బీహార్ రాష్ట్రం.. బంగారు ఉత్పత్తికి కేంద్రంగా మారవచ్చు. అలాగే ఇది కొత్త పెట్టుబడులకు నాంది పలికే అవకాశం ఉంది. 222.8 మిలియన్ టన్నులు అంటే మొత్తం దేశంలోని బంగారు నిల్వల్లో 44 శాతానికి సమానం. కాబట్టి ఈ గోల్డ్ మైన్ ఇండియాలోనే చాలా కీలకంగా మారింది. మరి ఇక్కడ మైనింగ్ ఎప్పుడు మొదలుపెడతారో చూడాలి.

## ఉద్యోగులకు అలర్ట్..
## రూ.25 లక్షల 'గ్రాట్యుటీ'పై కేంద్రం క్లారిటీ..




ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపుల్పై కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్ల వెల్ఫేర్ (డిఓపిపిడబ్ల్యు) ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం.. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (పెన్షన్) రూల్స్ 2021 లేదా సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (నేషనల్ పెన్షన్ సిస్టమ్ కింద గ్రాట్యుటీ పేమెంట్స్) రూల్స్ 2021 పరిధిలో ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ సివిల్ సర్వెంట్లకు మాత్రమే అర్హత ఉంటుంది. వారికి మాత్రమే పెంచిన గరిష్ఠ గ్రాట్యుటీ రూ.25 లక్షలు అందుతాయని డీఓపీపీడబ్ల్యు స్పష్టం చేసింది. పెన్షన్స్ విభాగం డీఓపీపీడబ్ల్యు ఆదేశాల ప్రకారం.. పెంచిన గ్రాట్యుటీ లిమిట్ పొందేందుకు పలు కేటగిరీల్లోని ఉద్యోగులకు అర్హత ఉండదు. అందులో పబ్లిక్ సెక్టార్ అండర్‌టెక్సింగ్స్ (పీఎస్‌యూ), బ్యాంకులు, పోర్ట్ ట్రస్టులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అటోనమస్ ఇన్‌స్టిట్యూషన్లు, యూనివర్సిటీలు, స్టేట్ గవర్నమెంట్స్ ఉద్యోగులు సహా ఇతర సొసైటీలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు. సీసీఎస్ పెన్షన్ రూల్స్ 2021, సీసీఎస్ గ్రాట్యుటీ రూల్స్ 2021 కింద ఉద్యోగుల పదవీ విరమణ బెనిఫిట్స్ నిబంధనలు రూపొందించే నోడల్ విభాగం డీఓపీపీడబ్ల్యూనేనని స్పష్టం చేసింది.

కేంద్ర ప్రభుత్వం గతేడాదిలోనే సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు అందించే గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచింది. ఈ కొత్త నిబంధనలను 2024, జనవరి 1 నుంచే అమలులోకి తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ 50 శాతానికి చేరిన క్రమంలో ఈ మేరకు గ్రాట్యుటీ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే అన్ని రకాల అలవెన్సులను సైతం 25 శాతం పెంచింది.

**రూ.25 లక్షల గ్రాట్యుటీకి అర్హులు వీరే..**

సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్ 2021 లేదా సీసీఎస్ (ఎన్‌పీఎస్ కింద గ్రాట్యుటీ పేమెంట్స్) రూల్స్ 2021 పరిధిలోకి వచ్చే కేంద్ర ప్రభుత్వంలోని రెగ్యులర్ ఉద్యోగులుగా ఉన్న సివిల్ సర్వెంట్లు అర్హులు. అంటే పెంచిన రూ.25 లక్షల గ్రాట్యుటీ లిమిట్ అనేది కేవలం సెంట్రల్ సివిల్ సర్వెంట్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇతర ఇన్‌స్టిట్యూషన్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించదు.

## టీవీఎస్‌లో సూపర్ బైక్..
## ఫుల్ ట్యాంక్‌తో 700 కి.మీ.. చౌక ధరల్లోనే..



మీరు మీ రోజువారీ ప్రయాణానికి ఆర్థికంగా, మంచి మైలేజీని అందించే బైక్ కోసం చూస్తున్నట్లయితే టీవీఎస్ స్పోర్ట్ మంచి ఎంపిక కావచ్చు. ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపు తర్వాత ఈ బైక్ మరింత సరసమైనదిగా మారింది. దాని ఆన్-రోడ్ ధర, డౌన్ పేమెంట్, ఈఎంఐ ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. జీఎస్టీ తగ్గింపు తర్వాత టీవీఎస్ స్పోర్ట్ ఈఎస్ ఎక్స్-షోరూమ్ ధర ఇప్పుడు రూ.55,100. మీరు ఈ బైక్‌ను ఢిల్లీలో కొనుగోలు చేస్తే ఆర్టీవో, బీమాతో సహా ఆన్-రోడ్ ధర సుమారు రూ.66,948 ఉంటుంది. ఈ ఆన్-రోడ్ ధర నగరం, డీలర్‌షిప్‌ను బట్టి మారవచ్చు. టివిఎస్ స్పోర్ట్ కొనడానికి మీరు రూ.5,000 డౌన్ పేమెంట్ చెల్లించాలి.

ఆ తర్వాత మీరు మిగిలిన రూ.62,000 బైక్ లోన్ గా తీసుకోవాలి. ఉదాహరణకు, మీరు ఈ లోన్ ను మూడు సంవత్సరాల పాటు 9% వడ్డీ రేటుతో పొందినట్లయితే మీరు నెలకు సుమారు రూ.2,185 చెల్లించాలి. మీ లోన్ రేటు, డౌన్ పేమెంట్ మొత్తం మీ క్రెడిట్ స్కోర్, బ్యాంక్ పాలసీలపై ఆధారపడి ఉంటుంది.

టీవీఎస్ స్పోర్ట్ బైక్ లీటరుకు 70 కిలోమీటర్లకు పైగా మైలేజీని అందిస్తుందని కంపెనీ పేర్కొంది. ఫుల్ ట్యాంక్ తో ఇది 700 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. ఇందులో టెలిస్కోపిక్ ఫోర్కులు, ట్విన్ షాక్ అబ్జార్బర్లు ఉన్నాయి. దీని గరిష్ఠ వేగం గంటకు 90 కిలోమీటర్లు మించిపోయింది. మార్కెట్లో ఈ బైక్ హీరో హెచ్ ఎఫ్ 100, హోండా సిడి 110 డ్రీమ్, బజాజ్ సిటి 110 ఎక్స్ లతో పోటీపడుతుంది. హీరో హెచ్ ఎఫ్ 100 97.6 సిసి ఇంజిన్‌తో శక్తినిస్తుందిజ దీనిని కంపెనీ అప్‌డేట్ చేసింది.

## పునీత్ రాజ్‌కుమార్ అభిమానుల కోసం సరికొత్త డిజిటల్ అనుభవం



స్టార్ ఫ్యాండమ్ ఎల్ఎల్పి సంస్థ ఆధ్వర్యంలో డా. పునీత్ రాజ్‌కుమార్ స్టార్ ఫ్యాండమ్ (పిఆర్‌కె) యాప్‌ను బెంగళూరులో ఆవిష్కరించారు. ఈ యాప్‌ను డా. సమర్థ రాఘవ నాగభూషణం గారి నాయకత్వంలో, శ్రీమతి అశ్విని పునీత్ రాజ్‌కుమార్ గారి సహకారంతో రూపొందించారు. గౌరవనీయ ఉపముఖ్యమంత్రి శ్రీ డి.కె. శివకుమార్ గారి సమక్షంలో ప్రారంభమైన ఈ వేదిక, కృత్రిమ మేధస్సు సాయంతో పునీత్ రాజ్‌కుమార్ గారి జీవితం, విలువలు, ప్రేరణాత్మక ఆత్మను అభిమానులకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా కలిగివుంది. డా. సమర్థ రాఘవ నాగభూషణం మాట్లాడుతూ, ఈ వేదిక ద్వారా అభిమానులు తమ ప్రియమైన తారలతో భావోద్వేగపూర్వకంగా మమేకం కావాలని ఆశయమన్నారు.

పునీత్ గారి క్రమశిక్షణ, కరుణ, సానుకూలత ఈ యాప్ రూపకల్పనకు ప్రేరణగా నిలిచాయని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, మరియు అభిమానుల అనుబంధం కలగలిపిన ఈ యాప్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కన్నడిగులను ఒకే డిజిటల్ కుటుంబంగా మార్చే దిశగా ముందడుగు వేసింది. యాప్‌లోని ప్రధాన అంశాలు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా రూపొందించబడ్డాయి. "పాడ్‌కాస్ట్" విభాగంలో అశ్విని పునీత్ రాజ్‌కుమార్ గారు తన జీవిత అనుభవాలను పంచుకోనున్నారు. "చోటా అప్పు" విభాగం పిల్లల కోసం సృజనాత్మక కథలు, పద్యాలతో నిండి ఉంటుంది.

"పునీత్ ఫిట్‌నెస్" భాగంలో ఆయన శిక్షణా పద్ధతులు, స్ఫూర్తిదాయక వ్యాయామ మార్గదర్శకాలు అందించబడతాయి. అదనంగా "క్విజ్‌లు, పజిల్‌లు, డైలీ వైబ్స్, సాండల్‌వుడ్ పల్స్" వంటి విభాగాలు అభిమానులకు వినోదం మరియు విజ్ఞానం రెండింటినీ కలిపి అందిస్తాయి. ఈ యాప్ ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ వేదికలపై ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంటుంది. పవర్‌స్టార్ వారసత్వాన్ని సజీవంగా ఉంచడమే ఈ యాప్ ముఖ్య ఉద్దేశం.

స్టార్ ఫ్యాండమ్ ఎల్ఎల్పి బృందంలో డా. ప్రమోద్ ప్రకాష్, నితిన్ కృష్ణమూర్తి, త్యాగరాజ రవిచంద్ర, వరుణ్ గౌడ, ప్రణవ సుందర్ వంటి నిపుణులు ఉన్నారు. వీరి సహకారంతో అభిమానుల కోసం ఆధునిక, భావోద్వేగపూరిత, సాంకేతికంగా సమగ్రమైన అనుభవాన్ని అందించే ఈ యాప్ పునీత్ రాజ్‌కుమార్ గారి అభిమాన ప్రపంచంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

# ఎల్ఓడీఆర్ నిబంధనల్లో సవరణ

**ఏడేళ్ల తర్వాతే ఐఈపీఎఫ్‌నకు బదిలీ చేయాలి-బాండ్ల అన్‌క్లెయిమ్డ్ నిధులపై సెబీ ప్రతిపాదన**




మార్పిడి రహిత డిబెంచర్లు (ఎన్‌సీడీ) లేదా బాండ్లకు సంబంధించి క్లెయిమ్ చేసుకోని నిధులను కాలావధి (మెచ్యూరిటీ) ముగిసిన తేదీ నుంచి ఏడేళ్ల తర్వాతే ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్)కు బదిలీ చేయాలని సెబీ ప్రతిపాదించింది. ఈ మేరకు కంపెనీల చట్టం, ఐఈపీఎఫ్ నిబంధనలకు తగ్గట్లుగా లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్ (ఎల్ఓడీఆర్) నిబంధనల్లో సవరణలు చేయనున్నట్లు తన చర్చా పత్రంలో వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీల చట్టంలోని సెక్షన్ 125 ప్రకారం.. బాండ్ల డబ్బులను మదుపర్లు క్లెయిమ్ చేసుకోని పక్షంలో, వడ్డీతో కలిపి ఆ పూర్తి మొత్తాన్ని కాలావధి ముగిసిన తేదీ నుంచి ఏడేళ్ల తర్వాతే ఐఈపీఎఫ్‌నకు బదిలీ చేయాలి. ఐపీఈఎఫ్ నిబంధనల్లో నిబంధన 3(3) కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. అయితే ఎల్ఓడీఆర్ నిబంధనల్లోని 61ఏ నిబంధన ప్రకారం.. ఎస్క్రో ఖాతాలో ఏడేళ్ల పాటు క్లెయిమ్ చేసుకోని వడ్డీ ఏదైనా ఉంటే, బాండ్ల కాలావధి ముగింపుతో సంబంధం లేకుండా ఆ మొత్తాన్ని ఐఈపీఎఫ్ లేదా ఐపీఈఎఫ్‌నకు బదిలీ చేయాలి. కంపెనీల చట్టం, ఐపీఈఎఫ్ నిబంధనలకు ఇది భిన్నంగా ఉన్నందున.. ఎల్ఓడీఆర్ నిబంధనను కూడా వాటికి తగ్గట్లుగా సవరిస్తూ నిబంధన 61ఏ(3)తో కొత్త నిబంధనను తీసుకొని రావాలని సెబీ ప్రతిపాదించింది. దీని ప్రకారం.. బాండ్ల కాలావధి ముగిసిన రోజు నుంచి, ఏడేళ్ల తర్వాతే అన్‌క్లెయిమ్డ్ నిధులను ఐఈపీఎఫ్‌నకు బదిలీ చేయాలి. కంపెనీల చట్టం కిందకు రాని సంస్థలకూ ఇదే నిబంధన వర్తిస్తుందని సెబీ తెలిపింది. దీని వల్ల మదుపర్లకూ ప్రయోజనం ఉంటుందని.. కాలావధి ముగిశాక ఏడేళ్ల వరకు అన్‌క్లెయిమ్డ్ డబ్బుల రిఫండ్ కోసం ఐపీఈఎఫ్/ఐఈపీఎఫ్‌ను కాకుండా బాండ్లు జారీ చేసిన సంస్థలను ఆశ్రయించే వెసులుబాటు ఉంటుందని సెబీ వివరించింది.

## రుణం తీసుకున్న వ్యక్తి చనిపోతే ఆ రుణం ఎవరు చెల్లిస్తారు?




వాహనం, ఇల్లు లేదా ఇతర వస్తువుల కోసం రుణం తీసుకోవడం ఒక సాధారణ విషయంగా మారింది. రుణం ఇచ్చే ముందు బ్యాంకులు ఆ వ్యక్తి ఆర్థిక చరిత్ర, అతని ఆదాయం, రుణం తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటాయి. కానీ రుణగ్రహీత మరణిస్తే రుణాన్ని ఎవరు తిరిగి చెల్లించాలి? రుణంపై వడ్డీని ఎవరు చెల్లించాలి అనే ప్రశ్న చాలా మందికి వస్తుంటుంది. ఈ రుణాన్ని తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఎవరికి ఉంటుంటుంది. దీని గురించి బ్యాంకు నియమాలు ఏం చెబుతున్నాయి?

రుణగ్రహీత మరణిస్తే బ్యాంకు ముందుగా సహ-దరఖాస్తుదారుడిని సంప్రదిస్తుంది. గృహ రుణాలు, విద్యా రుణాల కోసం దరఖాస్తులో సహ-దరఖాస్తుదారుడి పేరు ఉంటుంది. తరచుగా దీని కోసం ఉమ్మడి రుణ ఖాతా ఉంటుంది. సహ-రుణగ్రహీత రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే బ్యాంకు హామీదారుని సంప్రదిస్తుంది.

హామీదారుడు కూడా రుణం తిరిగి చెల్లించడానికి నిరాకరిస్తే, బ్యాంకు మరణించిన వ్యక్తి చట్టపరమైన వారసుడిని సంప్రదిస్తుంది. ఇందులో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలు లేదా అతని తల్లిదండ్రులు ఉన్నారు. రుణం తిరిగి చెల్లించమని బ్యాంకు వారికి నోటీసు ఇస్తుంది. రిమైండర్‌లను పంపుతుంది. ఈ ప్రక్రియలో ఎటువంటి ప్రతిస్పందన లేకపోతే చట్టపరమైన చర్య తీసుకుంటారు.

బ్యాంకు ఎప్పుడు ఆస్తిని జప్తు చేయవచ్చు?: సహ-దరఖాస్తుదారులు, హామీదారులు లేదా చట్టపరమైన వారసులు ఎవరూ రుణం తిరిగి చెల్లించడానికి సిద్ధంగా లేకుంటే, బ్యాంకు మరణించిన వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకుని విక్రయిస్తుంది. గృహ రుణాల విషయంలో బ్యాంకు నేరుగా మరణించిన వ్యక్తి ఆస్తి, బంగ్లా, ఫ్లాట్, ఇంటిని స్వాధీనం చేసుకుంటుంది. ఈ ఇంటిని వేలంలో అమ్ముతారు. బ్యాంకు దాని నుండి మంచి లాభం పొందుతుంది. వాహన రుణం ఉంటే బ్యాంకు వాహనాన్ని వేలం ద్వారా విక్రయిస్తుంది. వ్యక్తిగత రుణం విషయంలో బ్యాంకు మరణించిన వ్యక్తి ఆస్తులను అమ్మడం ద్వారా రుణాన్ని తిరిగి చెల్లిస్తుంది.

రుణ బీమా ఉంటే ఏం జరుగుతుంది?: మరణించిన వ్యక్తి రుణానికి బీమా చేసి ఉంటే అతని మరణం తర్వాత బీమా కంపెనీ మొత్తం రుణాన్ని చెల్లిస్తుంది. అతని కుటుంబం ఒక్క రూపాయి భారాన్ని మోయాల్సిన అవసరం లేదు. చట్టబద్ధమైన వారసుడికి రుణం తిరిగి చెల్లించమని బ్యాంకు ఒత్తిడి తీసుకురావచ్చా? అంటే అవుననే చెప్పాలి. చట్టబద్ధమైన వారసుడు ఆస్తిపై హక్కును క్లెయిమ్ చేస్తే, బ్యాంకు ఆ వ్యక్తికి రుణ బాధ్యత గురించి తెలియజేస్తుంది. ఆ వ్యక్తి చట్టబద్ధమైన వారసుడు కాకపోతే రుణం తిరిగి చెల్లించమని అతనిపై ఎటువంటి ఒత్తిడి ఉండదు. కానీ అతనికి ఆస్తిపై క్లెయిమ్ ఉంటే అతను రుణం తిరిగి చెల్లించడానికి బ్యాంకుతో సహకరించాలి.

## ఎక్కడ క్లెయిమ్ చేయని డబ్బు బ్యాంకుల్లో ఎంతుందంటే ...



దేశంలోని చాలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో చాలా కాలంగా డబ్బులు పేరుకుపోయాయి, వాటిని ఎవరూ క్లెయిమ్ చేయడం లేదు. చాలా కుటుంబాలు, పెట్టుబడిదారులు తమ పూర్వీకులు లేదా పాత పెట్టుబడులు ఎక్కడ చిక్కుకున్నాయో ఇంకా తెలుసుకోలేదు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం కొంతకాలం క్రితం ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది.

ఈ ప్రచారం కింద, ప్రభుత్వం లక్ష్యం ఏ కుటుంబానికి చెందిన అన్‌క్లైమ్డ్ డబ్బులను ఆయా కుటుంబాలకు చేర్చడం. కాబట్టి, బ్యాంక్ లలో ఎంత అన్ క్లెయిమ్డ్ డబ్బు ఉందో, ఈ మొత్తం ఏయే రంగాలలో చిక్కుకుందో ఇప్పుడు చూద్దాం.

బ్యాంకులలో ఇంత అన్ క్లెయిమ్డ్ డబ్బు ఉంది

తాజా ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, ఇప్పటివరకు రూ. 1.84 లక్షల కోట్లు అన్ క్లెయిమ్డ్ గా ఉన్నాయి. ఇది బ్యాంకుల్లోనే కాకుండా బీమా కంపెనీలు, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్, ప్రావిడెంట్ ఫండ్ వంటి అనేక రంగాలలో చిక్కుకుపోయింది.

ఈ మొత్తంలో ఎక్కువ భాగం ఇప్పటివరకు ఆర్బీఐ, ఇతర నియంత్రణ సంస్థల వద్ద భద్రంగా ఉంది. డబ్బు తిరిగి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రచారం ప్రారంభించింది

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్ క్లెయిమ్డ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి ఆప్కీ పూంజీ ఆప్కా అధికార్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారం లక్ష్యం ప్రజలకు వారి డబ్బును తిరిగి ఇవ్వడం.

ఈ ప్రచారం 3 నెలల పాటు అంటే అక్టోబర్ నుంచి డిసెంబర్ 2025 వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో, ప్రభుత్వ అధికారులు, బ్యాంక్ ఉద్యోగులు క్లెయిమ్ చేయని డబ్బును వారి సరైన యజమానులకు చేరేలా చూస్తారు.

**యుడిజిఏఎం పోర్టల్ అతిపెద్ద సహాయకుడిగా మారింది**

బ్యాంకులలో అన్ క్లెయిమ్డ్ డబ్బును ప్రజలకు తిరిగి ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయడానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యుడిజిఏఎం పోర్టల్ ప్రారంభించింది.

ఈ పోర్టల్ ద్వారా, ప్రజలు తమ లేదా కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న పాత ఖాతాలు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్ లలో చిక్కుకున్న డబ్బు గురించి సమాచారాన్ని పొందవచ్చు. పోర్టల్ లో నమోదు చేసుకున్న తర్వాత, ఏదైనా అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ కనుక్కుంటే, సంబంధిత బ్యాంకు లేదా సంస్థలో డాక్యుమెంట్లు సమర్పించి డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు.

**ఎలా క్లెయిమ్ చేయాలి?**

యుడిజిఏఎం పోర్టల్ లో క్లెయిమ్ చేయడానికి, మీరు మొదట ఈ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి.

దీని తరువాత, మీ పేరు, గుర్తింపు కార్డుతో లాగిన్ అవ్వాలి. ఇప్పుడు బ్యాంక్ లేదా రంగాన్ని ఎంచుకుని సెర్చ్ చేయాలి. దీని తరువాత, మీ డబ్బు కనుక్కుంటే, మీరు సంబంధిత బ్యాంకు లేదా సంస్థకు వెళ్లి డాక్యుమెంట్లు సమర్పించి మీ

## రూపాయికే బంగారం.. త్వరపడండి



పసిడిలో పెట్టుబడి పెట్టడం అనేది చాలా కాలంగా భారతీయులలో ఉన్న సంప్రదాయం. కానీ కాలక్రమేణా బంగారం కొనుగోలు ప్రక్రియ మారిపోయింది. గతంలో ప్రజలు నగలు లేదా నాణేలు వంటి బంగారాన్ని కొనుగోలు చేసేవారు. కానీ ఈ రోజుల్లో చాలా మంది డిజిటల్ బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. వాస్తవానికి డిజిటల్ బంగారాన్ని రూపాయి నుంచి కొనుగోలు చేయడం ప్రారంభించవచ్చు తెలుసా.. అయితే ఇందులో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని కీలక అంశాలను అర్థం చేసుకోవడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

డిజిటల్ బంగారం..

డిజిటల్ బంగారం 24 క్యారెట్లు లేదా 99.99% స్వచ్ఛమైన బంగారం. దీనికి తయారీ ఛార్జీలు లేదా వృథా ఖర్చులు ఉండవు. అలాగే దీనిని సురక్షితమైన, బీమా చేసిన వాల్ట్‌లలో నిల్వ చేస్తారు. ఇక్కడ విశేషం ఏమిటంటే 24 గంటలు, వారంలో 7 రోజులు ఏ మొత్తంలోనైనా బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు. అది రూ.1 నుంచి రూ.10 లక్షల రూపాయలు కొనుగోలు చేయవచ్చు. కావాలనుకుంటే తరువాత ఈ మొత్తం బంగారాన్ని నాణేలు లేదా బార్ల రూపంలో భౌతిక డెలివరీని కూడా తీసుకోవచ్చు. డిజిటల్ బంగారంపై 3% ఇఎటి మాత్రమే వర్తిస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ వీటిపై బయటికి తెలియని అనేక ఖర్చులు ఉన్నాయి. వీటిలో ప్లాట్‌ఫామ్ పంపిణీ రుసుములు, యుపిఐ లేదా చెల్లింపు గేట్‌వే ఛార్జీలు, నిల్వ, కస్టడీ రుసుములు, అలాగే డెలివరీ ఛార్జీలు కూడా ఉన్నాయి. ఇవి ప్రారంభంలో చిన్నవిగా అనిపించవచ్చు, కానీ అవి దీర్ఘకాలికంగా పెట్టుబడి మొత్తం ఖర్చును పెంచుతాయి. అందువల్ల కొనుగోలు చేసే ముందు ఈ ఛార్జీలన్నింటినీ పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. డిజిటల్ బంగారం భద్రత ఎక్కువగా పెట్టుబడి పెట్టే ప్లాట్‌ఫామ్, దాని వాల్ట్ భాగస్వామిపై ఆధారపడి ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కొన్ని కంపెనీలు తమ వాల్ట్‌లకు ఆడిట్‌లను నిర్వహించి బహిరంగంగా నివేదికలను ప్రదర్శిస్తాయి. కానీ మరికొన్ని అలా చేయవు. కాబట్టి పెట్టుబడి పెట్టే ముందు, ప్లాట్‌ఫామ్ పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించుకోవాలని సూచిస్తున్నారు. డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి పెద్ద మొత్తంలో డబ్బు అవసరం లేదు. రూ.1 లేదా రూ.10 ప్రారంభించి, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా ప్రతి నెలా చిన్న మొత్తాలను పెట్టుబడి పెట్టడం ద్వారా క్రమంగా మీ బంగారు పొదుపును పెంచుకోవచ్చు. దీనికి డీమ్యాట్ ఖాతా కూడా అవసరం లేదు. వాస్తవానికి ఇది అనుభవం లేని పెట్టుబడిదారులకు సులభమైన ఎంపికగా ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వీటిని తెలుసుకోండి.. ప్రస్తుతం డిజిటల్ బంగారంపై సెబీ లేదా ఆర్ బిఐ నుంచి ప్రత్యక్ష నిబంధనలు లేవు. ప్రతి కొనుగోలుపై 3% జీఎస్టీ చెల్లించాల్సి ఉంది. మీరు కొనుగోలు చేసిన డిజిటల్ బంగారాన్ని మూడు ఏళ్లలోపు విక్రయిస్తే, వచ్చిన లాభంపై మీ ఆదాయపు పన్ను స్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారు.

## జీవనకాల గరిష్ఠానికి చేరువలో విదేశీ మారకపు నిల్వలు




మన విదేశీ మారకపు నిల్వలు మరోసారి పెరిగాయి. అక్టోబర్ 17తో ముగిసిన వారంలో 4.5 బిలియన్ డాలర్లు పెరిగి 702.280 బిలియన్ డాలర్లకు చేరాయి. ముఖ్యంగా బంగారు నిల్వల పెరుగుదల కారణంగా ఈ వృద్ధి చోటుచేసుకుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. 2024 సెప్టెంబరు చివర్లో నమోదైన 704.885 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలే ఇప్పటివరకు జీవనకాల గరిష్ఠంగా ఉండగా.. ఇప్పుడు నమోదైన నిల్వలు వాటికి చేరువలో ఉన్నాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన వివరాల ప్రకారం.. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 1.692 బిలియన్ డాలర్లు తగ్గి 570.411 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 6.181 బిలియన్ డాలర్లు పెరిగి 1.8.546 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత కొంతకాలంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు పెరగడంతో సురక్షిత ఆస్తిగా భావించే బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆర్బీఐ పేర్కొంది.

## 8 ప్రభుత్వ బ్యాంకులే మిగిలేలా ఉన్నయ్




ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) మలివిడత విలీన ప్రక్రియకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం 12 పీఎస్‌బీలు ఉన్నాయి. వీటిలో నాలుగింటిని విలీనం చేసి మొత్తం పీఎస్‌బీల సంఖ్యను ఎనిమిదికి పరిమితం చేసే యోచనలో ప్రభుత్వం ఉందని ఓ ఆంగ్ల వెబ్‌సైట్ తెలిపింది. విలీనం చేసే బ్యాంకుల్లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ), సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉన్నట్లు పేర్కొంది. పెద్ద బ్యాంకులైన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి వాటిల్లో వీటిని విలీనం చేయొచ్చని పేర్కొంటున్నారు. అయితే విలీన ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయా బ్యాంకర్లు తెలిపారు.

బ్యాలెన్స్ షీట్ల బలోపేతం పైనే దృష్టి: 'ఒక బ్యాంకులో మరో బ్యాంకును విలీనం చేయాలా? వద్దా? అనేది దీర్ఘకాలిక దృక్పథంతో తీసుకునే నిర్ణయం. ఈ విషయంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి చర్చలు జరగలేదు. ఆర్థిక శాఖ నుంచి అలాంటి ప్రతిపాదనేదీ రాలేదు. ఇప్పటివరకైతే బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేసుకోవడం పైనే దృష్టి సారిస్తున్నామ'ని ఒక బ్యాంకరు తెలిపారు. అయితే సెబీ నిబంధనకు అనుగుణంగా, 'కనీస ప్రజల వాటా' సాధించేందుకు కొన్ని బ్యాంకుల్లో ప్రభుత్వ వాటా తగ్గించుకునేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని మరో బ్యాంకర్ తెలిపారు.

## జోహో పేమెంట్ యాప్ వచ్చేస్తోంది!

**యూపీఐ యాప్స్‌ను తలదన్నేలా ఫీచర్లు!**




స్వదేశీ టెక్నాలజీ సంస్థగా పాపులర్ అవుతున్న జోహో కంపెనీ ఇటీవల అరట్టై యాప్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కంపెనీ త్వరలోనే కొత్త యూపీఐ యాప్ ను కూడా లాంచ్ చేయనుంది. ప్రస్తుతం ఉన్న యూపీఐ యాప్స్ కంటే మెరుగైన ఫీచర్లు ఈ యాప్‌లో ఉండబోతున్నాయని టాక్. మరి ఈ యాప్ ఎప్పుడు వస్తుంది? ఎలాంటి ఫీచర్లు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇన్‌స్టంట్ పేమెంట్స్**

జోహో కార్ప్‌కు సంబంధించిన 'జోహో పే ' యాప్.. యూపీఐ ఆధారిత పేమెంట్ల కోసం డిజైన్ చేసిన యాప్. ఇది కూడా పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ పేమెంట్స్ యాప్స్ లాగానే పనిచేస్తుంది. ఇందులో డబ్బు సెండ్ చేయడం, రిసీవ్ చేసుకోవడం, బిల్లులు చెల్లించడం, ట్రాన్సాక్షన్ హిస్టరీ, ఆటోమేటిక్ పేమెంట్స్ సెట్ చేయడం వంటి ఫీచర్లు ఉంటాయి. వీటితోపాటు ఇందులో మరికొన్ని ఇంట్రెస్టింగ్ ఫీచర్లు ఉండే అవకాశం ఉందని సమాచారం. పేమెంట్ చేసే టైంను మరింత తగ్గించేలా ఇన్‌స్టంట్ పేమెంట్ సిస్టమ్‌ను తీసుకురానున్నట్టు తెలుస్తోంది. అలాగే అరట్టై యాప్‌తో జోహో పే ను లింక్ చేసుకుని ఫ్రెండ్స్‌కు ఈజీగా పేమెంట్స్ చేసేలా ఆప్షన్ ఉండబోతోందట.

**లాంచ్ ఎప్పుడంటే..**

ప్రస్తుతానికి, జోహో పే యాప్ లాంచ్ తేదీకి సంబంధించి ఎలాంటి అప్ డేట్ లేదు. కానీ, అత్యంత త్వరలోనే ఈ యాప్ అందుబాటులోకి వచ్చే అవకాశం కనిపిస్తుంది. జోహో సంస్థ ఇప్పటికే పేమెంట్-అగ్రిగేటర్ లైసెన్స్ కలిగి ఉంది. జోహో బిజినెస్ ద్వారా మర్చంట్ పేమెంట్లను కూడా అందిస్తుంది. త్వరలోనే యూపీఐ పేమెంట్స్ లోకి కూడా ఎంట్రీ ఇవ్వనుంది. ప్రస్తుతానికి, ఈ యాప్ బీటా టెస్టింగ్ దశలో ఉంది. 2026 మొదట్లో ఈ యాప్ అందుబాటులోకి రావొచ్చు.

## పోస్టాఫీసులో సూపర్ స్కీమ్.. వడ్డీతోనే లక్షలు సంపాదించవచ్చు!



ఈ రోజుల్లో ఆర్థిక క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికి కచ్చితంగా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. పిల్లల చదువుల కోసం, కుమార్తె వివాహం కోసం, సొంత ఇంటి కలను నిజం చేసుకోడానికి కచ్చితంగా డబ్బు పొదుపు చేయాలని చెబుతున్నారు. అందుకే చాలా మంది వారి ఆదాయంలో కొంత ఆదా చేసుకుని, సురక్షితమైన, అధిక రాబడిని ఇచ్చే వాటిలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసుకుంటారు. ఇలా ప్లాన్ చేసుకునే వారికి పోస్టాఫీస్ పొదుపు పథకాలు చాలా బాగా ఉపయోగపడుతాయని అంటున్నారు. అన్ని పథకాల్లో పోస్టాఫీస్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ పథకం ప్రత్యేకమైనదని విశ్లేషకులు పేర్కొన్నారు. ఎందుకంటే దీనిలో పెట్టుబడి పెట్టడం వల్ల వడ్డీ ద్వారా నెలకు ₹20,500 వరకు సంపాదించవచ్చని చెబుతున్నారు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా పన్ను ప్రయోజనాలు కూడా అందుకుంటారని వెల్లడించారు.

**పోస్ట్ ఆఫీస్ సీనియర్ సిటిజన్ పథకం ప్రత్యేకతలు..**

పోస్ట్ ఆఫీస్ సీనియర్ సిటిజన్ పథకం అనేది అత్యంత ప్రజాదరణ పొందిన పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలలో ఒకటి. ఇందులో ఒకేసారి పెట్టుబడి పెట్టడం వల్ల నెలకు రూ. 20 వేల కంటే ఎక్కువ వడ్డీ వస్తుంది. ఇది పదవీ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోకుండా, క్రమం తప్పకుండా నెలవారీ ఆదాయం వచ్చేలా ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పోస్టాఫీసు పథకం ప్రభుత్వం నుంచి డిపాజిట్లపై అద్భుతమైన వడ్డీ రేట్లను అందిస్తుంది. పెట్టుబడిదారులు వార్షిక వడ్డీ రేటు 8.2% పొందుతారు. అలాగే ఇది మీ పెట్టుబడిపై క్రమం తప్పకుండా నెలవారీ ఆదాయాన్ని అందిస్తుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది అనేక బ్యాంకులు అందించే స్థిర డిపాజిట్ల కంటే చాలా ఎక్కువ వడ్డీ రేటును ఇస్తుంది. ఇంకా ఈ పథకంలో పెట్టిన పెట్టుబడులపై ప్రభుత్వం సెక్షన్ 80 సి కింద రూ.1.5 లక్షల వరకు ఆదాయపు పన్ను ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్రభుత్వ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకుండా వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో పెట్టబడి పెట్టే వయస్సు 60 ఏళు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాళ్లు సింగిల్ లేదా జాయింట్ ఖాతాను తెరవవచ్చు. దీనితో పాటు ప్రభుత్వం నుంచి విఆర్ ఎస్తీ సుకున్న 55 నుంచి 60 ఏళ్ల వయస్సు గల వ్యక్తులు లేదా రక్షణ రంగంలో (ఆర్మీ, వైమానిక దళం, నేవీ, ఇతర భద్రతా దళాల నుంచి రిటైర్డ్) 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఖాతాను ఓపెన్ చేయవచ్చు. ఇంట్లో కూర్చొని లక్షల సంపాదించవచ్చు.. ఈ పోస్టాఫీస్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఇంట్లో కూర్చొని లక్షలు ఎలా సంపాదించవచ్చో తెలుసుకుందాం. ఉదాహరణకు ఒకరు రూ.30 లక్షలు ఒకేసారి ఈ పథకంలో పెట్టుబడి పెట్టారని అనుకుందాం. ప్రభుత్వం నిర్వచించిన 8.2% వడ్డీ రేటు వద్ద, ఈ పెట్టుబడి వార్షిక వడ్డీ రూ.2.46 లక్షలు వస్తుంది. ఈ మొత్తాన్ని నెలవారీగా విభజిస్తే నెలకు రూ.20,500 ఆదాయాన్ని పొందవచ్చు. ఈ పథకం కాలం 5 సంవత్సరాలు ఉంటుంది. ఈ పథకంలో ఎలా పొదుపు చేయాలి.. పోస్టాఫీస్ ఎస్.సి.ఎస్.ఎస్. పథకం కింద ఖాతాను సమీపంలోని ఏదైనా పోస్టాఫీస్ నుంచి ఓపెన్ చేయాలి. పెట్టుబడిదారులు ఖాతాను తెరిచిన తర్వాత ఎప్పుడైనా మూసివేయడానికి కూడా అవకాశం ఉంటుంది. అయితే దీనికి కొన్ని నియమాలు ఉన్నాయి.



ఒంటరిగా ఉండుఅదే ఆవిష్కరణ రహస్యంబీ ఒంటరిగా ఉండు, అప్పుడే ఆలోచనలు పుడతాయి."

నికోలా టెస్లా



"గొప్ప కళాకారులు అంటే ప్రత్యేకంగా సార్వత్రికతను కనుగొనేవారు."

- గుస్తావ్ ఫ్లాబెర్ట్



"సృజనాత్మకత అంటే ఇతరులు ఏమి చూస్తారో చూడటం ు ఎవరూ ఎప్పుడూ ఆలోచించని దాని గురించి ఆలోచించడం.

-అల్బర్ట్

# జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషం

**అత్యంత క్రూరంగా నిజాం పాలన - కుమురం భీం వీరత్వం గురించి తెలుసుకోవాల్సిందే**

**కుమురం భీం, బిర్సా ముండాకు నివాళులు - 127వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని**

**న్యూఢిల్లీ** : జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సారి సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని వెల్లడించారు. "ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోంది. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే.. లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అర కిలో ఇస్తే.. అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది" అని ప్రధాని అభినందించారు. నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. 127వ మన్ కీ బాత్‌లో మాట్లాడిన ప్రధాని, కుమురం భీమ్కు నివాళులు అర్పించారు. ఆపరేషన్ సిందూర్, నక్సలిజం నిర్మూలన కోసం తీసుకున్న చర్యల కారణంగా ఈ ఏడాది పండుగలు మరింత ఉత్సాహంగా మారాయని మోదీ పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 'భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని దోపిడీ మార్గాలను వాడారు. ఆ సమయంలో దేశభక్తి గల హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను స్వాధీనం చేసుకున్నారు. భారీగా పన్నులు విధించారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే వారి చేతులను నరికివేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు, ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే భావించే కాలంలో ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్దిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అమచివేతకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఆ యువకుడు సిద్దిఖీని మట్టుబెట్టాడు. అరెస్టును కూడా తప్పించుకున్నాడు. అక్కడి నుంచి అతడు అసోంకు చేరుకున్నాడు. ఆ యువ వీరుడి పేరు కుమురం భీం' అని ప్రధాని మోదీ తెలిపారు.

తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్‌కు ప్రధాని మోదీ నివాళి అర్పించారు. నిజాం పాలనపై ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. "భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని మార్గాలను వాడారు. ఆ సమయంలో హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను సీజ్ చేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు.. ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నాటి రోజుల్లో నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే. కానీ, ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్దిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అతడిని మట్టుబెట్టాడు. అరెస్టును తప్పించుకొన్నాడు. అక్కడి నుంచి అతడు అస్సాం చేరుకొన్నాడు. ఆ యువ వీరుడి పేరు కుమురం భీం. ఆయన జయంతిని అక్టోబర్ 22న నిర్వహించారు. కేవలం 40 ఏళ్లే బతికినా.. ప్రజలపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నాను" అని మోదీ అన్నారు. . మరో ప్రముఖ గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా గురించి ప్రధాని మోదీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, గిరిజన సమాజ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం గురించి కొనియాడారు. జీఎస్టీ సంస్కరణలు



దేశంలోని అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ పండుగల సీజన్‌లో దేశీయ వస్తువుల కొనుగోళు గణనీయంగా పెరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని మోదీ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికిసేవలందిస్తోందని ప్రధాని కొనియాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి అక్కడ ఉచితంగా ఆహారం తినొచ్చని చెప్పారు.

**'మావోయిస్టుల ప్రాంతాల్లో దీపావళి వెలుగులు'**

ఆపరేషన్ సిందూర్ ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపిందన్నారు ప్రధాని మోదీ. ఈసారి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు కనిపించాయని వివరించారు. ఈ సందర్భంగా దేశీ జాతి శునకాలను పెంచుకోవాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశీ జాతి శునకాలను పెంచుకోవాలని ప్రజలు, భద్రతా దళాలను కోరుతున్నా. ఎందుకంటే అవి మన వాతావరణ పరిస్థితులకు త్వరగా అలవాటుపడతాయి. ఈ విషయంలో భద్రతా దళాలు గణనీయమైన పురోగతి సాధించాయి. బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ తమ యూనిట్లలో దేశీ జాతి శునకాల సంఖ్యను పెంచాయి. గతేడాది లఖ్‌నవూలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో రియా అనే శునకం అందరి దృష్టిని ఆకర్షించింది. ముధోల్ జాతికి చెందిన ఆ శునకానికి బీఎస్ఎఫ్ శిక్షణ ఇచ్చింది. పోటీల్లో రియా, విదేశీ జాతి శునకాలను ఓడించి మొదటి స్థానంలో నిలిచింది.

# ప్రభుత్వ వైద్యురాలి బలవన్మరణం వ్యవస్థలు చేసిన హత్య

**నేరస్థులతో కూడిన అవినీతి వ్యవస్థ- అందుకు వైద్యురాలు బలైందని ఆవేదన- అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**సతారా:** మహారాష్ట్ర సతారా జిల్లాలో ప్రభుత్వ వైద్యురాలి బలవన్మరణం, వ్యవస్థలు చేసిన హత్య అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వైద్యురాలి మరణం బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వపు అమానవీయ వైఖరిని చాటుతోందని దుయ్యబట్టారు. ఎస్సై గోపాల్ బదానే తనపై పలుమార్లు లైంగికదాడి చేశారని అరచేతిలో రాసుకొని ప్రభుత్వ వైద్యురాలు ఫుల్టాన్ పట్టణంలోని ఒక హోటల్ గదిలో ఉరివేసుకుని చనిపోయారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రశాంత్ బంకర్ తనను మానసికంగా వేధించినట్లు పేర్కొన్నారు.

**వైద్యురాలి మృతిపై ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్** : ఈ ఘటన మహారాష్ట్రలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఎస్సైను సస్పెండ్ చేసిన ప్రభుత్వం నిందితులపై చర్యలకు ఆదేశించింది. అయితే ఈ విషయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యురాలి మృతిపై ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్ ఆమె బలవన్మరణం సామాజిక స్పృహ ఉన్న ఏ పౌర సమాజాన్ని అయిన దిగ్భ్రాంతికి గురిచేస్తుందన్నారు. నేరస్థులతో కూడిన అవినీతి వ్యవస్థలో ఆమె బలైపోయిందన్నారు.

**ప్రజలను రక్షించాల్సిన వారే నేరాలకు పాల్పడుతున్నారు!** : నేరస్థుల నుంచి ప్రజలను కాపాడే బాధ్యత ఉన్నవారే అమాయక మహిళలపై క్రూర నేరాలకు పాల్పడుతున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీకి సన్నిహితంగా ఉన్న కొందరు ఉన్నత స్థాయి వ్యక్తులు అవినీతికి పాల్పడాలని ఆమెపై ఒత్తిడి చేశారని ఆరోపించారు. అధికారులు కాపాడుతున్న నేరభావజాలానికి ఇదో ప్రత్యక్ష ఉదాహరణ అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆమెకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

**వైద్యురాలి మృతి ప్రభుత్వ హత్య!** : అదేవిధంగా అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే, బాధితులకు న్యాయం చేసేది ఎవరు? అని రాహుల్ అసహనం వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే దారుణాలకు పాల్పడుతున్నారని, సహాయం కోసం ప్రజలను ఇంకెవరిని ఆశ్రయిస్తారని మండిపడ్డారు. వైద్యురాలి మృతి ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు. న్యాయపోరాటంలో మృతురాలి కుటుంబసభ్యులకు



తాము మద్దతుగా నిలబడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

**నేరస్థులు చేసిన పాపాలకు వైద్యురాలు బలి!** : మరోవైపు వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు, అధికారులు, వైద్యురాలిని బెదిరించడం ప్రభుత్వ వ్యవస్థలోని అవినీతికి నిదర్శమని రాహుల్ పేర్కొన్నారు. నేరస్థులు చేసిన చర్యలకు వైద్యురాలు బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపాతో సంబంధమున్న కొందరు వ్యక్తులు కూడా అవినీతికి పాల్పడాలని, వైద్యురాలిని బెదిరించారని ఆరోపించారు.

**పోలీసుల అదుపులో నిందితులు** : చనిపోయేముందు 26 ఏళ్ల వైద్యురాలు రాసిన నోట్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు శనివారం నిందితులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రశాంత్ బంకర్, ఎస్సై గోపాల్ బదానేలను అరెస్టు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు, బాధితురాలు ఇద్దరూ బంధువులేనని దర్యాప్తులో తేలిందని అధికారి ఒకరు తెలిపారు. ఎంపీపై ఆమె చేసిన ఆరోపణలపై విచారణ కొనససాగుతోందన్నారు. కాగా ఈ ఆత్మహత్య మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## అఫ్గాన్‌తో బహిరంగ యుద్ధం తప్పదు

**పెషావర్** : అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యల చేశారు. అఫ్గాన్ శాంతిని కోరుకుంటుందనే విశ్వాసం ఉందన్నారు. ఒకవేళ ఇస్తాంబుల్‌లో జరుగుతున్న చర్చల్లో ఓ ఒప్పందం కుదరకపోతే బహిరంగ యుద్ధమేనని అన్నారు. ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో పాక్ మంత్రి ఈ విధంగా స్పందించారు."మాకు ఓ అవకాశం ఉంది. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే వాళ్లతో బహిరంగ యుద్ధం చేస్తాం. కానీ, వాళ్లు శాంతిని కోరకుంటారని విశ్వసిస్తున్నా" అని అఫ్గానిస్థాన్‌ను ఉద్దేశించి పాక్ మంత్రి వ్యాఖ్యానించారు. చర్చలు కొనసాగుతున్న వేళ ఓ మీడియా ఇంటర్వ్యూలో ఈ విధంగా స్పందించారు. ఖతార్, తుర్కియే మధ్యవర్తిత్వంతో దోహా వేదికగా ఇటీవల జరిగిన చర్చల్లో పాక్-అఫ్గాన్‌లు తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించాయి.

# కెనడాపై మరో 10శాతం సుంకాలు పెంపు

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉద్ఘాటన - యాంటీ-టారిఫ్ యాడ్కు ప్రతీకారంగా నిర్ణయం**

**వాషింగ్టన్** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా వస్తువులపై అదనంగా 10శాతం సుంకాలు పెంచుతున్నట్లు శనివారం ప్రకటించారు. కెనడా ప్రభుత్వం విడుదల చేసిన ఒక మోసపూరిత యాంటీ-టారిఫ్ యాడ్కు ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కెనడా ప్రభుత్వం ఆ ప్రకటనలో అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ వాణిజ్యంపై 1987లో చేసిన ప్రసంగంలోని కొన్ని భాగాలను చూపించడం ట్రంప్‌నకు కోపం తెప్పించినట్లు తెలుస్తోంది.

**ఆ యాడ్ నేపథ్యం ఏంటి?** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కెనడా ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించారు. ఈ సుంకాలతో స్టీల్, అల్యూమినియం, ఆటోమొబైల్ రంగాలపై ఆధారపడ్డ కెనడా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. వ్యాపారం తీవ్రమైన నష్టాన్ని చవిచూసింది. అయితే ట్రంప్ టారిఫ్లకువ్యతిరేకంగా కెనడా ప్రభుత్వం ముఖ్యంగా ఒంటారియో ప్రావిన్స్ ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కోసం ఒక "యాంటీ-టారిఫ్ అడ్వర్టైజ్‌మెంట్" విడుదల చేసింది. ఆ ప్రకటనలో అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ 1987లో ఇచ్చిన రేడియో ప్రసంగంలోని భాగాన్ని ప్రసారం చేశారు. "ఎక్కువ సుంకాలు విధిస్తే, విదేశీ దేశాలు ప్రతీకారం తీర్చుకుంటాయి. దీని ఫలితంగా తీవ్రమైన



వాణిజ్య యుద్ధాలు మొదలవుతాయి" అని ఆ ప్రకటనలో ఉంది. ఈ వాక్యాన్ని రీగన్ తన కాలంలో ఉచిత వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి చెప్పారు. కానీ ఒంటారియో ప్రభుత్వం ఈ మాటలను ప్రస్తుత ట్రంప్ విధించిన సుంకాలపై విమర్శగా చూపిస్తూ తన ప్రకటనలో వినియోగించింది. అమెరికా అధ్యక్షుడు చేస్తున్నది రీగన్ హెచ్చరించినదే అని అర్థం వచ్చేలా ఆ ప్రకటనను రూపొందించింది.

**కెనడా ప్రధాని వ్యాఖ్యలు ఎఫెక్ట్ కూడా** :కాగా, ట్రంప్ టారిఫ్లకు ప్రతిస్పందనగా అమెరికా వెలుపలి మార్కెట్లకు కెనడా ఎగుమతులను రెట్టింపు చేయాలని యోచిస్తున్నట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇటీవల ప్రకటించారు. 'అమెరికా సుంకాల వల్ల ఎక్కువగా ఆటోమొబైల్, ఉక్కు, కలప తదితర ఉత్పత్తులు ముప్పులో ఉన్నాయి. మా దేశంలో పెట్టిన పెట్టుబడులను పారిశ్రామికవేత్తలు వెనక్కి తీసుకుంటున్నారు. కెనడా ఒక విదేశీ భాగస్వామిపైనే ఆధారపడలేదు. ప్రపంచ దిగ్గజ దేశాలైన భారత్, చైనాలతో మంచి సంబంధాలను ఏర్పరుచుకుం టున్నాం. దేశం ఎదుర్కోవాల్సిన సవాళ్లు గురించి నేను ఎల్లప్పుడూ స్పష్టంగా ఉన్నాను. కెనడా ఆర్థిక వ్యవస్థను సులభంగా లేదా కొన్ని నెలల్లో చక్కదిద్దలేము. అందుకు కొంత సమయం పడుతుంది' అని కార్నీ వ్యాఖ్యానించారు.

**సుంకాలకు వ్యతిరేకంగా ప్రచారం బీ** అలాగే కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒంటారియో కొత్త ప్రకటన ప్రచారం ప్రారంభించిందని, కెనడాపై అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా ప్రచారాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ప్రతీ సాధనాన్ని అందుకోసం ఉపయోగిస్తామని వెల్లడించారు. కలిసి పనిచేయడమే కెనడా, అమెరికా ప్రజల శ్రేయస్సుకు మంచి మార్గమని స్పష్టం చేశారు. అయితే కెనడా ప్రధాని మార్క్ కార్నీ, ఒంటారియో ప్రావిన్స్ ప్రీమియర్స్ ప్రకటనల నేపథ్యంలో ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కెనడాతో వాణిజ్య చర్చలను రద్దు చేసి ఇప్పుడు 10 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు సంచలన నిర్ణయం తీసుకున్నారు.

# ఏదో ఒకరోజు అమెరికా దేశాధ్యక్షురాలిని అవుతా

**మరోసారి పోటీచేసే అవకాశం లేకపోలేదు -ట్రంప్ గురించి తాము చేసిన హెచ్చరికలు, ఇప్పుడు నిజమయ్యాయి- డొనాల్డ్ ట్రంప్‌పై కమలా హారిస్ ఘాటు విమర్శలు**

**వాషింగ్టన్ :** అమెరికా మాజీ అధ్యక్షురాలు, భారత సంతతి మహిళ కమలా హారిస్ తాజాగా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తాను అమెరికా అధ్యక్ష పదవి కోసం మరోసారి పోటీచేసే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. తాను ఏదో ఒకరోజు దేశాధ్యక్షురాలిని కావచ్చు అని, భవిష్యత్తులో శ్వేతసౌధంలో ఓ మహిళా అధ్యక్షురాలు ఉంటుందన్న విశ్వాసం ఆమె వ్యక్తం చేశారు. ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఘాటు విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ట్రంప్ గురించి తాము చేసిన హెచ్చరికలు, ఇప్పుడు నిజమైనవని నిరూపితమయ్యాయి అని అన్నారు.

"నా మనవరాళ్లు వారి జీవితకాలంలో కచ్చితంగా ఓ మహిళా అధ్యక్షురాలిని చూస్తారు. బహుశా అది నేనే కావచ్చు. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీ విషయమై నేను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ నాకు ఇంకా రాజకీయ భవిష్యత్తు ఉందని భావిస్తున్నాను. వాస్తవానికి నేను చేయాల్సిన పని ఇంకా పూర్తి కాలేదు. నా కెరీర్ ఎఅని అన్నారుమొత్తాన్ని దేశ సేవలో గడిపాను. అది నా రక్తంలో ఉంది."

**ట్రంప్ నిరంకుశత్వం** : డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే ఫాసిస్ట్‌లా ప్రవర్తిస్తారని, నిరంకుశ ప్రభుత్వాన్ని నడుపుతారన్న తన అంచనా వేశాననీ, అవి ఇప్పుడు నిజమయ్యాయని కమలా హారిస్ అన్నారు. ట్రంప్ న్యాయశాఖను ఆయుధంగా మలచుకుంటానని చెప్పారని, ఇప్పుడు సరిగ్గా అదే చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

**వెనుకంజలో కమలా హారిస్** : తదుపరి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సంబంధించి నిర్వహించిన పోల్స్, డెమొక్రట్ల తరఫున ఆశావహుల రేసులో కమలా హారిస్ వెనుకంజలో ఉన్నారు. ఇదే విషయాన్ని ఆమె వద్ద ప్రస్తావించగా, తాను వాటిని పట్టించుకోనని తెలిపారు. ఒకవేళ ఇలాంటి పోల్స్‌ను పట్టించుకొని ఉంటే, తాను గత ఎన్నికల్లో పోటీపడేదాన్నే కాదని తెలిపారు.

**సీక్రెట్ సర్వీస్ రక్షణ తొలగింపు** : ఇంతకు ముందు అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్కు కల్పిస్తున్న సీక్రెట్ సర్వీస్ రక్షణను ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. యూఎస్ చట్టాల ప్రకారం, అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన వారికి, పదవి నుంచి వైదొలిగిన తరువాత కూడా జీవితాంతం సమాఖ్య ప్రభుత్వ రక్షణ ఉంటుంది. కానీ ఉపాధ్యక్షుల(వైస్ ప్రెసిడెంట్) విషయంలో అలా ఉండదు. పదవీ విరమణ చేసిన తరువాత వారికి కేవలం 6 నెలల వరకు మాత్రమే ఈ ప్రభుత్వ రక్షణ ఉంటుంది. అయితే మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కమలా హారిస్కు సీక్రెట్ సర్వీస్ రక్షణను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కానీ డొనాల్డ్ ట్రంప్ ఆ ఆదేశాలను రద్దు



చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**కమల వర్సెస్ ట్రంప్**

ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి చెందినవారు. బైడెన్, కమలా హారిస్లు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన నేతలు. మొదట అధ్యక్ష రేసులో జో బైడెన్ ఉన్నారు. కానీ ఆయన అనూహ్యంగా తప్పుకోవాల్సి వచ్చింది. దీనితో కమలా హారిస్ బరిలోకి వచ్చారు. హోరాహోరీగా జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ను ఓడించారు. దీనితో రిపబ్లికన్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

# పాక్‌పై ట్రంప్ మళ్లీ పొగడ్తలు

**- 8 నెలల్లో 8 యుద్ధాలను ఆపానంటూ పునరుద్ఘాటన**

**వాషింగ్టన్:** డొనాల్డ్ ట్రంప్‌ను 'అమెరికా ప్రెసిడెంట్' అనడం కంటే 'పొగడ్తల ప్రెసిడెంట్' అనడం సబబుగా ఉంటుంది. గత కొంతకాలంగా పాక్ను, ఆ దేశ నేతలను కీర్తించడమే పనిగా పెట్టుకున్నట్లుగా అనిపిస్తోంది. ప్రపంచమంతా ఉగ్రవాద నిలయమని పాక్‌ను కడిగి పారేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు మాత్రం ఆ దేశాన్ని నెత్తిన పెట్టుకుంటున్నారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ గొప్ప వ్యక్తులంటూ మరోసారి వారిద్దరినీ ప్రెసిడెంట్ ట్రంప్ ఆకాశానికెత్తారు. అలాగే, పాక్ - అఫ్గానిస్థాన్ సంఘర్షణపై కూడా అమెరికా ప్రెసిడెంట్ స్పందించారు. వీలైనంత త్వరగా పరిష్కారాన్ని కనుగొంటామని ఆయన పునరుద్ఘాటించారు. అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు మలేసియాలోని కౌలాలంపూర్‌కు ట్రంప్ చేరుకున్నారు. ఆదివారం రోజు థాయ్‌లాండ్ - కాంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, పాక్ ఆర్మీ చీఫ్, ప్రధానమంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు.

**సగటున ప్రతినెలా ఒక యుద్ధాన్ని ఆపాను!** గత 8 నెలల్లో తాను ఆపిన 8 యుద్ధాల్లో థాయ్‌లాండ్ - కాంబోడియా యుద్ధం కూడా ఒకటని ట్రంప్ చెప్పారు. సగటున ప్రతినెలా ఒక యుద్ధాన్ని తాను ఆపానన్నారు. పాక్- అఫ్గానిస్థాన్ సైనిక ఘర్షణ ఒక్కటే మిగిలిందని, త్వరలోనే దాన్ని కూడా ఆపుతానని అమెరికా ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. తాను చాలా సౌమ్యమైన మార్గాలను అనుసరించి యుద్ధాలను ఆపుతున్నట్లు తెలిపారు. వాస్తవానికి ఈ యుద్ధాలను ఆపాల్సిన అవసరం తనకు లేదని వ్యాఖ్యానించారు. కానీ లక్షలాది ప్రజల ప్రాణాలను కాపాడేందుకే యుద్ధాలను ఆపుతున్నట్లు ట్రంప్ చెప్పారు. తాను నిజంగా గొప్ప పని చేస్తున్నానని, దీని కంటే గొప్ప కార్యం మరేదీ ఉండదన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు కూడా కనీసం ఒక్క యుద్ధాన్ని ఆపలేదని పేర్కొన్నారు. గత అమెరికా ప్రెసిడెంట్లు యుద్ధాలను మొదలుపెట్టారే తప్ప, వాటిని ఆపలేదని ట్రంప్ తెలిపారు. థాయ్‌లాండ్ - కాంబోడియా యుద్ధాన్ని ఆపినందుకు గర్వంగా ఉందని, శాంతి ఒప్పందం కుదిరినందున ఆ రెండు దేశాలు ఇకపై స్నేహపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు.

**వర్చువల్‌గా ఆసియాన్ సదస్సులో మోదీ** :మలేసియాలో జరిగే ఆసియాన్ సదస్సుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారని, ట్రంప్‌తో ఆయన భేటీ అవుతారని అందరూ భావించారు. కానీ ఈ సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొంటారని ఆతిథ్య దేశం మలేషియా ప్రకటించింది. దీపావళి వేడుకలు, ఛట్ పూజల నేపథ్యంలో మోదీ నేరుగా సదస్సుకు హాజరుకావడం లేదని మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం వెల్లడించారు. మోదీ తనతో సమావేశమై, దిగుమతి సుంకాల వ్యవహారంపై చర్చలు జరుపుతారని ట్రంప్ కూడా భావించారు. కానీ ఆయన అంచనాలు తలకిందులయ్యాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యూహాత్మకంగానే మరోసారి పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్‌లపై ప్రశంసల జల్లు కురిపించారని పరిశీలకులు అంటున్నారు. ఇక ఇదే సమయంలో ఆసియాన్ సదస్సు వేదికగా చైనా ప్రెసిడెంట్ షి జిన్‌పింగ్, బ్రెజిల్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లులాడా సిల్వాలతో వాణిజ్య అంశాలపై ట్రంప్ చర్చలు జరపనుండటం గమనార్హం. బ్రెజిల్‌తో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ట్రంప్ ఆసక్తి చూపుతున్నారు. ఈ సదస్సు సందర్భంగా అక్టోబరు 27న జరిగే పలు కీలక సమావేశాల్లో భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొననున్నారు.

**ఆసియాన్ కూటమిలోకి ఈస్ట్ తైమూర్** :గత 14 ఏళ్ల ప్రయత్నాల ఫలితంగా ఆసియాన్ కూటమిలో ఈస్ట్ తైమూర్ దేశం సభ్యత్వాన్ని పొందింది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఈస్ట్ తైమూర్ ప్రధానమంత్రి షనానా గుస్మావో ఆదివారం మలేషియాకు చేరుకున్నారు. దీంతో ఈ కూటమిలోని సభ్యదేశాల సంఖ్య 11కు చేరింది. బ్రూనై, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాలు కూడా ఆసియాన్ కూటమిలో ఉన్నాయి.

**మరోసారి కిమ్‌తో ట్రంప్ భేటీ ?** ఆసియాన్ సదస్సులో పాల్గొన్న అనంతరం అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ జపాన్, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించనున్నారు. దక్షిణ కొరియాలో అక్టోబరు 31 నుంచి నవంబరు 1 వరకు ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సదస్సు జరగనుంది. దీనిలో ట్రంప్ పాల్గొంటారు. ఈ సదస్సు ముగిశాక, తాను ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌తోనూ సమావేశమయ్యే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. 2019లో కిమ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. మళ్లీ ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.

## మలేసియా రెడ్‌కార్పెట్ స్వాగతంలో ట్రంప్ డ్యాన్స్..!

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కొన్ని అంశాల్లో ప్రత్యేక శైలి ఉంటుంది. వాటిల్లో డ్యాన్స్ కూడా ఒకటి. ఎన్నికల ప్రచారం వేళ ట్రంప్ స్టెప్పులు బాగా పాపులర్ అయ్యాయి. తాజాగా మలేసియాలో ఫ్లైట్ దిగిన వెంటనే ఆయన డ్యాన్స్ చేయడం విశేషం.ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు ట్రంప్ ( దాదాపు 23 గంటల పాటు విమాన ప్రయాణం చేసి కౌలాలంపుర్ చేరుకున్నారు. ఎయిర్ ఫోర్స్ వన్ నుంచి కిందకు దిగగానే ఆయనకు దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వాగతం పలికారు. ట్రంప్ రెడ్ కార్పెట్‌పై నడుచుకుంటూ వస్తుండగా.. అక్కడ ఓ బృందం



సంప్రదాయ నృత్యం చేస్తోంది. ఇంకేముంది.. ట్రంప్ ఉత్సాహంగా అటువైపు నడిచి తన మార్క్ డ్యాన్స్‌ను చేయడం మొదలుపెట్టారు. ఇక అతిథితోపాటు.. మలేసియా ప్రధాని అన్వర్ కూడా సంగీతానికి అనుగుణంగా స్టెప్పులేశారు. ఆసియాన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు ట్రంప్ ఈ పర్యటన చేపట్టారు. జపాన్ కొత్త ప్రధాని తకాయిచి, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, దక్షిణ కొరియా నేతలు కూడా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో భారత ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రసంగించనున్నారు.

## ఐర్లాండ్ ఎన్నికల్లో వామపక్షవాద స్వతంత్ర నేత విజయం



**లండన్:** ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో వామపక్షవాద స్వతంత్ర నేత కేథరీన్ కన్నోలి ఏకపక్ష విజయం సాధించారు. ఆమెకు సిన్ ఫెయిన్‌తోపాటు వామపక్ష పార్టీలన్నీ మద్దతిచ్చాయి. ప్రత్యర్థి, సెంటర్ రైట్ పార్టీ అయిన ఫైన్ గాయెల్ అభ్యర్థి హీథర్ హంప్రేయ్స్ ఘోర పరాజయం పాలయ్యారు. బారిస్టరు అయిన కన్నోలి.. 2016 నుంచి చట్టసభ సభ్యురాలిగా పని చేస్తున్నారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆమె బహిరంగంగా వ్యతిరేకించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఐరోపా కూటమి సైనికీకరణనూ తప్పుబట్టారు. ప్రస్తుతం ఐర్లాండ్ అధ్యక్షులుగా మైఖేల్ డి.హిగ్గిన్స్ ఉన్నారు.

## దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు - యూజీసీ హెచ్చరిక

**ఢిల్లీ** : దిల్లీ కోట్లా ముబారక్‌పుర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ సంస్థ విషయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తాజాగా మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. అనుమతులు లేని డిగ్రీ కోర్సులను నిర్వహిస్తోందని పేర్కొంది. ఆ సంస్థ జారీ చేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని తెలిపింది. అసలు ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి ఏ చట్టం కింద ప్రారంభించలేదని యూజీసీ స్పష్టం చేసింది.యూజీసీ డేటా ప్రకారం దేశంలో 22 గుర్తింపులేని యూనివర్సిటీ (%ఖీుఎవ ఖఅఱఙవతీంఱఅవం%)లను నిర్వహిస్తున్నారని తేలింది. వీటిల్లో 9 దేశ రాజధాని దిల్లీలో ఉన్నాయి. ఐదు ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా.. మిగిలినవి కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో నిర్వహిస్తున్నట్లు యూజీసీ గణాంకాలు చెబుతున్నాయి.




**యూజీసీ వెల్లడించిన ఫేక్ యూనివర్సిటీల జాబితా** :దిల్లీలోని విద్యార్థులను బ్రోకర్ నెట్‌వర్క్‌లతో మాయచేసి.. ఈ విశ్వవిద్యాలయాలు ఆకర్షిస్తున్నాయి. తమ సంస్థలకు పేర్లు పెట్టే సమయంలో 'నేషనల్', టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలు వాడుతున్నారు. ఇక యూపీలో విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీ వంటి పదాలను వినియోగిస్తున్నారు. విద్యార్థులు ఏదైనా సంస్థలో చేరే సమయంలో దాని పేరు సెక్షన్ 2(ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఇక ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్ఎంసీ వంటి కౌన్సిల్స్ నుంచి ఆయా సంస్థల్లో ఏ కోర్సుల నిర్వహణకు అనుమతులు లభించాయో సరిచూసుకోవాలి.

## సల్మాన్ ఖాన్‌ను ఉగ్రవాదిగా ప్రకటించిన పాకిస్థాన్..



**కరాచీ:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను పాకిస్థాన్ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇటీవల సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలతో ఆగ్రహించిన పాకిస్థాన్ ఆయనను ఉగ్రవాదిగా ప్రకటించినట్లు సమాచారం. పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక చట్టం (1997)లోని నాల్గవ షెడ్యూల్‌లో సల్మాన్ ఖాన్ పేరును చేర్చినట్లు దాయాది దేశం స్పష్టం చేసింది. ఉగ్రవాదంతో ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల జాబితా ఇది. సల్మాన్ ఖాన్‌ను పాకిస్థాన్ ఈ జాబితాలో చేర్చడంతో ఆయన కార్యకలాపాలను దాయాది దేశం నిశితంగా పరిశీలిస్తుందని విశ్లేషకులు చెప్పారు. పాకిస్థాన్‌లో ఆయన కదలికలను పరిమితం చేయవచ్చని, అలాగే ఆయనపై చట్టపరమైన చర్యలు కూడా దాయాది దేశం తీసుకోవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా రియాద్‌లో జరిగిన జాయ్ ఫోరం 2025లో సల్మాన్ ఖాన్ చేసిన ప్రకటన తర్వాత దాయాది దేశం నుంచి ఈ నిర్ణయం వచ్చింది. షారుఖ్ ఖాన్, ఆమిర్ ఖాన్‌లతో కలిసి జాయ్ ఫోరమ్‌లో సల్మాన్ ఖాన్ పాల్గొన్నప్పుడు.. ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో భాగం అయిన బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రస్తావించారు. ఈక్రమంలో పాకిస్థాన్ సల్మాన్ ఖాన్ చర్యను తీవ్రంగా తప్పుపట్టింది.

**అసలు ఏం జరిగిందంటే..**జాయ్ ఫోరంలో సల్మాన్ ఖాన్ హిందీ సినిమాల గురించి మాట్లాడుతూ.. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా అభివర్ణించారు. "ప్రస్తుతం ఒక హిందీ సినిమా తీసి ఇక్కడ (సౌదీ అరేబియాలో) విడుదల చేస్తే, అది సూపర్ హిట్ అవుతుంది. అలాగే ఒక తమిళ, తెలుగు లేదా మలయాళ సినిమా తీస్తే, అది కూడా వందల కోట్ల విలువైన వ్యాపారం చేస్తుంది. ఎందుకంటే అనేక దేశాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చారు. బలూచిస్థాన్ నుంచి వచ్చిన ప్రజలు, ఆఫ్ఘనిస్థాన్ ప్రజలు, పాకిస్థాన్ ప్రజలు %ెౌ% అందరూ ఇక్కడ పనిచేస్తున్నారు" అని అన్నారు. వాస్తవానికి సల్మాన్ ఖాన్ ప్రకటన పాకిస్థాన్‌లో తీవ్ర కలకలం రేపింది. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో సల్మాన్ ఖాన్ వ్యాఖ్యలను షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం స్పందించి ఆయనను ఉగ్రవాదిగా ప్రకటిస్తూ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. పాక్ ప్రభుత్వం ఆయన పేరును ఉగ్రవాద నిరోధక చట్టం (1997)లోని నాల్గవ షెడ్యూల్‌లో చేర్చింది.



"కలను తయారు చేయడం గురించి ఆలోచించవద్దు, దానిని పూర్తి చేయండి. అది మంచిదా చెడ్డదా అని మిగతా వారందరూ నిర్ణయించుకోనివ్వండి."
- ఆండీ వార్హోల్



"మొదట ఆలోచన అసంబద్ధం కాకపోతే, దానికి ఆశ ఉండదు."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"మనకు ఏదైనా ప్రయత్నించే ధైర్యం లేకపోతే జీవితం ఎలా ఉంటుంది?"
- విన్సెంట్ వాన్ గోగ్

# ప్రభుత్వ ఆస్తి ప్రజల సొమ్ము

● ప్రభుత్వ భూములు అమ్మ వద్దు ● భవిష్యత్ తరాలకు ఏమి ఉపయోగం ● ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించండి ● ప్రభుత్వ హాస్టళ్ళు - గురుకులాలు స్వంత భవనాలు నిర్మించాలి ● అద్దె బకాయిలు చెల్లించాలని - 6వేల మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా ● ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ భూములను వేలం వేసి అమ్మాలని చూస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు - హాస్టళ్ళు గురుకులాలు స్వంత భవనాలు కట్టడానికి వినియోగించాలని, హాస్టళ్ళ అద్దె బకాయిలను చెల్లించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ రోజు తెలంగాణ బ్యూరో ప్రతినిధి జాతీయ బి.సి యువజన సంఘం అధ్యక్షులు జి.అంజి, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది భారీ ధర్నా జరిపారు. ఈ భారీ ధర్నాలో అంజి, నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, మోదీ రాందేవ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ హాస్టళ్ళ నిర్మాణాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు %-% ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భవిష్యత్ తరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలు %-% ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భవిష్యత్ తరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ/ఎస్సి/ఎస్టి కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు, పేదలకు ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. పేదలకు పంచాలని కోరారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రభుత్వ స్థలాలు అమ్ముతారు. విద్యార్థులు ఇలాగే నిత్యం ఉంటే భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీలో 800 ఎకరాలు ఇతర భూములు అమ్ముతారు. అందుకే విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనవుంది? చివరకు వందల కోట్లు రూ. పెట్టి స్వ ఓవర్, ఫ్లై ఓవర్, అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకులాలు – సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజానికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీ–చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల బకాయిలు కూడా మూడు సంవత్సరాలను చెల్లించడం లేదు. ఖాళీ చేయమని యాజమాన్యాలు వత్తిడి తెస్తున్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు నెలకు 1000పాకెట్ మని ఇవ్వాలి.డిమాండ్లు : కాలేజి హాస్టల్ విద్యార్థులకు బస్ పాస్, ఇతర చిల్లర ఖర్చులకు ప్రతి ఒక్కరికి నెలకు బాలికలకు 1000 – బాలురకు రూ? 800 పాకెట్ మని మంజూరు చేయాలి.హాస్టల్ కు ముగ్గురు వర్కర్లు సరిపోవడంలేదు. కావున ప్రతి హాస్టలు అదనంగా ఇద్దరు వర్కర్లను మంజూరు చేయాలి. వంద కంటే ఎక్కువ యుంటే ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక వర్కర్ చొప్పున పెంచాలి.

హాస్టళ్ళకు స్వంత భవనాలు అన్ని సౌకర్యాలతో నిర్మించాలి. ప్రధానంగా పెద్దరూములు కట్టి, ప్రతి రూములో నలుగురికి నాలుగు మంచాలు యుండాలి. అలాగే హాస్టల్ కు డైనింగ్ హాల్, లైబ్రరీహాల్, టీ.వి. హాస్టళ్ళు నిర్మించాలి. ఇంజనీరింగ్/ఎంబి.ఎ./ఎం.సి.ఎ./ఫార్మసీ/ పి.జి/డిగ్రీ/ఇంటర్ కోర్సులు చదివే బి.సి. విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలి. ఈ కోర్సుల ఫీజుల గరిష్ట పరిమితి ఎత్తివేసి, గతంలో మాదిరిగా పూర్తి ఫీజులు ఇవ్వాలి. అదనంగా ఇంకా 150 బి.సి కాలేజి హాస్టళ్ళు మంజూరు చేయాలి. బి.సి.లకు 240 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలి.ప్రతి హాస్టల్లో ఇంజనీరింగ్ /ఎం.బి.ఏ/ ఎం.సి.ఏ., విద్యార్థులు యున్నచోట సంఖ్యను బట్టి 4 నుంచి 10 కంప్యూటర్లు మంజూరు చేయాలి.

## ఎంజాయి పేరుతో గంజాయి వద్దు

● 27 నుంచి నవంబర్ 2 వరకు
● తెలంగాణ ప్రజానాట్యమండలి బస్సు కళా జాత
● పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎంజాయి పేరుతో గంజాయి వద్దు అంటూ తెలంగాణ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు బస్సు కళా జాతను నిర్వహించనున్నారు. కళా జాత వాల్ పోస్టర్లు ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్లో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులు ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా , జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎంఎల్ఏ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నరసింహ, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ప్రజానాట్యమండలి నాయకులు కె.లక్ష్మి నారాయణ, రాము, సైదులు, శైలజా, మంగలు పాల్గొన్నారు. సాంస్కృతిక సలహామండలి సభ్యులు, తెలంగాణ ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మ నేతృత్వంలో 30 మంది కళాకారులు పాల్గొనున్న ఈ బస్సు కళా జాత సోమవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లో నిజాం కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభం కానుంది. ఈ కళా జాత వివిధ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, జూనియర్ కళాశాలలు సందర్శించి తమ సాంస్కృతిక కళా రూపాల ద్వారా విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతుంది. అదేవిధంగా ఈ బస్సు జాత ఎంపిక చేసిన జిల్లాలలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనుంది. ఈ బస్సు కళాజాతను నవంబర్ 2వ తేదీన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాలలో సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. తెలిసి తెలియక కొంత మంది విద్యార్థులు డ్రగ్స్, గంజాయి అలవాటు పడి వారి బంగారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఈనేపథ్యంలో కళాజాతను చేపట్టామని పల్లె నర్సింహ్మ వివరించారు.

## రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోంది

రెండేళ్లలో రాష్ట్రాన్ని, హైదరాబాద్‌ని కాంగ్రెస్ నాశనం చేసింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్లో తెలంగాణ హోటల్స్ కార్మిక యూనియన్ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. పలువురు హోటల్స్ కార్మిక సంఘాల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. హోటల్లో పనిచేసే కార్మికులు బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్కు వచ్చారు... బీఆర్ఎస్ హయాంలో వీరికి ఎలాంటి ఇబ్బంది కలిగించలేదని గుర్తుచేశారు. మంత్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారని.. ఆ సమయంలో మంత్రి బిడ్డ బయటకు వచ్చి తుపాకీ ఇచ్చింది రేవంత్ రెడ్డి, రోహిన్ రెడ్డి అని చెప్పారని అన్నారు. మంత్రి భర్త తుపాకీ ఇచ్చారని పోలీసులతో అంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో పరిపాలన రౌడీ షీటర్ల పాలన అయిందన్నారు. తుపాకీ రోహిన్ రెడ్డి పెట్టారా? సుమంత్ పెట్టారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అలీబాబా దొంగల ముఠాల పాలన తయారైందని దుయ్యబట్టారు. లిక్కర్ బాటిల్స్ స్టిక్కర్ కాంట్రాక్టు కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీపడ్డారని ఆరోపించారు. ఎవరికి చెప్పలేక మంచి ఐఏఎస్ రాజీనామా చేశారని తెలిపారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారు లోపల కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదన్నారు. రెండేళ్లలో రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని కాంగ్రెస్ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీల్లో కాంగ్రెస్ అర్రాస్ పాట పాడిందన్నారు. రేవంత్ రెడ్డి తిన్న తిట్టు దేశంలో ఏ ముఖ్యమంత్రి తినలేదన్నారు. హైడ్రాలో పేదవాళ్లకు మాత్రమే రూల్స్ ఉంటాయని.. పెద్దవాళ్లకు రూల్స్ ఉండవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చురుకు పెట్టాలన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణకు లాభం చేసే తీర్పు ప్రజలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి కుటుంబం, తమ్ముళ్లు, మంత్రులు దోచుకోవడంపై దృష్టి పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చరిత్ర ప్రజలకు తెలుసని చెప్పారు. రౌడీషీటర్లను, నేరచరిత్ర ఉన్నవాళ్లను, బెదిరింపులకు పాల్పడే వాళ్లను గెలిపిస్తారా? అని అడిగారు. కారు కావాలా? బుల్డోజర్ కావాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బుల్డోజర్ మీ ఇంటికి వస్తుందని చెప్పారు. కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా? అని వ్యాఖ్యానించారు. రాబందు ప్రభుత్వం పోవాలని.. కేసీఆర్ రైతు ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని.. ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొనాలని అన్నారు. కేసీఆర్ను మరోసారి సీఎం చేసే అవకాశం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతోనే వచ్చిందని చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రచారం

● తెలంగాణలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం ● బీజేపీతో జాతీయవాదం, జాతీయ వాదంతోనే దేశం అభివృద్ధి ● జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించండి ● ప్రధాని నరేంద్ర మోదీతో దేశానికి ప్రపంచంలోనే గుర్తింపు అభివృద్ధికి నిదర్శనం ఎన్డీఏ ప్రభుత్వ పాలన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించి భారతీయ జనతా పార్టీ సత్తాను తెలియజేయాలని జూబ్లీహిల్స్ ప్రజలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నియోజకవర్గంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన పలు బహిరంగ సభల్లో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి జాతీయవాదమని, అభివృద్ధికి నిదర్శనంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్న కేంద్రం నుంచి రావాల్సిన నిధులను యధావిధిగా అందజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ప్రాజెక్టుల కింద చేపట్టే రైల్వే లైన్లు, నూతనంగా అత్యాధునికంగా రైల్వే స్టేషన్ లు, జాతీయ రహదారుల నిర్మాణం, నీటిపారుదల రంగ ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా సహాయ సహకారాలు అందించడం వల్లనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో జాతీయ ప్రాజెక్టుల్లో ముందు వరుసలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పలు జాతీయ ప్రాజెక్టుల కింద వచ్చే నిధులు, ఐపిఎంఎస్‌తోపాటు ఇంకా ఎన్నో కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత 8 పార్లమెంటు స్థానాలను గెలుచుకొని సుమారు 67 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధిక ఓట్లు సాధించి ముందు వరుసలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంకల దీపక్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చెన్నమనేని ప్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సర్జరీ ఒక కొత్త యుగానికి నాంది

'గైనకాలజీలో రోబోటిక్ హొరిజన్స్' సమావేశంలో డాక్టర్ మంజుల అనగాని



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గైనకాలజికల్ ఎండోస్కోపిస్ట్స్ – తెలంగాణ చాప్టర్, అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ కలిసి, బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ సహకారంతో తాజ్ డెక్కన్‌లో "రోబోటిక్ హొరిజన్స్ ఇన్ గైనకాలజీ" పేరుతో ఒక రోజు వైద్య విద్యా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణలో కొత్త దిశను చూపించారు. ప్రముఖ సర్జన్లు, అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, గైనకాలజీ శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వం, భద్రత, త్వరిత రికవరీకి దారితీసే రోబోటిక్ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీల తాజా సాంకేతిక ధోరణులపై చర్చ జరిగింది. ఈ సదస్సును లలితంగా రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమం, సైన్స్ టెక్నాలజీ మంత్రి సి. దామోదర్ రాజ నరసింహ ప్రారంభించారు. శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వాన్ని పెంచడంలో, ఆధునిక వైద్యసేవలను ప్రజలకు చేరువ చేయడంలో రోబోటిక్ వ్యవస్థల పాత్రను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, డాక్టర్ ఎస్. శాంత కుమారి, డాక్టర్ మంజుల అనగాని, డాక్టర్ సుజల్ మున్షి, డాక్టర్ అతుల్ గంభీర మరియు డాక్టర్ కళ్యాణ్ బర్మాడే పాల్గొన్నారు. బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ భారతదేశంలో ప్రముఖ రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సల కేంద్రంగా పేరు తెచ్చుకుంది. కేర్ వాత్సల్య ఉమెన్ %% చైల్డ్ ఇన్‌స్టిట్యూట్ క్లినికల్ డైరెక్టర్ మరియు విభాగాధిపతి పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మార్గదర్శకత్వంలో హిస్టరెక్టమీ, మయోమెక్టమీ, ఎండోమెట్రియోసిస్ వంటి ఆధునిక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, "రోబోటిక్ టెక్నాలజీతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, తక్కువ ఇన్వాసివ్‌గా జరుగుతాయి. ఇది రోగులకు త్వరగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. మహిళల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం కోసం క్లినికల్ ఎక్సలెన్స్ నిరంతర అభ్యాసంపై మేము దృష్టి సారిస్తున్నాము అని తెలిపారు. వైద్య శిక్షణ మరియు కొత్త ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ఐసుపత్రి కట్టుబాటును బలంగా చూపిస్తూ, లిటర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "క్లినికల్ నాలెడ్జ్ పంచుకోవడం, వైద్యం లో ప్రొసీజర్లు మెరుగుపరచడం కోసం ఏర్పాటైన శిక్షణ వేదికలను వైద్యులు తమను ఇవ్వడం మాకు ముఖ్యమని మేము నమ్ముతున్నాం. కేర్ బంజారా హిల్స్ సాంకేతికత, శిక్షణ, మరియు సహకార క్లినికల్ విధానాల ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణను మరింత ముందుకు తీసుకెళ్తోంది. ఈ శాస్త్రీయ కార్యక్రమంలో ప్రత్యక్ష రోబోటిక్ సర్జరీ ప్రదర్శనలు, నిపుణుల చర్చలు, అలాగే వైద్యులు, పరిశోధకులు కలిసే ఆధారాల ఆధారిత సెషన్లు ఉన్నాయి. రోబోటిక్ గైనకాలజీ రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి వైద్యుల సమూహంగా నేర్చుకోవడానికి ఈ కార్యక్రమం ముఖ్యమైన వేదికగా నిలిచింది.

# ఘనంగా అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డులు-2025

● అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవలు అదిస్తామన్న అవార్డు గ్రహీతలు
● అవార్డు అందుకున్న రాందేవ్ ఆసుపత్రి సిఈఓ డాక్టర్ యోబు



అందుకున్న సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "డాక్టర్ అబ్దుల్ కలా ఆలోచనల స్ఫూర్తితో మేము సేవా తత్పరతతో ముందుకు సాగుతాము. ఇది కేవలం అవార్డు కాదు బాధ్యతా గుర్తింపు" అని తెలిపారు.

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల సందర్భంగా, " ఏ సెటీ నో ఫౌండేషన్ " ఆధ్వర్యంలో "డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025" ప్రదానోత్సవం ఆదివారం హైటెక్స్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడింది. సామాజిక సేవ, వైద్య సేవ, విద్యా రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి, వారిని సత్కరించేందుకు ఈ అవార్డులు ప్రతి సంవత్సరం అందజేయబడుతుంటాయి. ఈ ఏడాది రాందేవ్‌రావు హాస్పిటల్ నుండి వివిధ విభాగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సిబ్బంది ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేశారు. క్రాంతికుమార్ – ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ ఎక్సలెన్సీ అవార్డు పి. రాహెల్ – లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (విశిష్ఠ నర్సింగ్ ఉద్యోగిని) ఎన్. మేరీడేవిడ్ – ఫ్లోరెన్స్ నైటింగేల్ ఎక్సలెన్సీ అవార్డు (ఉత్తమ నర్సింగ్ సూపరింటెండెంట్) సిస్టర్ శోభారాణి (క్రిటికల్ కేర్ ఎక్సలెన్సీ అవార్డు సిస్టర్ శ్యామల ఎమర్జెన్సీ ఎక్సలెన్సీ అవార్డు సిస్టర్ సావిత్రి సర్జికల్ ఎక్సలెన్సీ అవార్డు సిస్టర్ సునీత ఉత్తమ పేషెంట్ కేర్ అవార్డు సిస్టర్ జి. రాణి ఉత్తమ సర్జికల్ సేఫ్టీ అవార్డు సిస్టర్ ద్వారక ఉత్తమ మదర్ అండ్ చైల్డ్ కేర్ అవార్డు సిస్టర్ శ్వేత ఉత్తమ విఐపి పేషెంట్ కేర్ అవార్డు ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా హాజరైన రాందేవ్‌రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ ఎన్. యోబు, ఫణీంద్ర, మల్లారెడ్డి గ్రూప్ చైర్మన్ ప్రీతి రెడ్డి, ప్రముఖ విద్యావేత్త గ్లోరీ విజయలత గారు పాల్గొన్నారు. డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ , "డాక్టర్ అబ్దుల్ కలాం గారి స్ఫూర్తి మనందరికీ సేవా దృక్పథాన్ని కల్పించింది. రాందేవ్‌రావు హాస్పిటల్ సిబ్బంది ప్రతి ఒక్కరూ రోగుల పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తున్నారు.

ఈ అవార్డులు వారి అంకితభావానికి గుర్తింపు" అని అన్నారు. డాక్టర్ ఎన్. యోబు మాట్లాడుతూ ఆసుపత్రి విజయం కేవలం వైద్యులకే కాదు, నర్సింగ్ అడ్మినిస్ట్రేటివ్ బృందాల కృషికి సమానమైన భాగం ఉంది. ఆదివారం అందజేస్తున్న అవార్డులు వారికి ప్రోత్సాహిస్తాయి" అన్నారు. అవార్డులు

## కేసీఆర్ ...ఫాం హౌజ్‌లో పడుకోవడం కాదు

● జూబ్లీహిల్స్ ప్రచారానికి రా ● బంగారు తెలంగాణ అని చెప్పి తన కుటుంబాన్నే బంగారం చేసుకున్నాడు : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకొని ఓట్లు అడగడం కాదు జూబ్లీహిల్స్ నియోజకవర్గం గల్లీలో తిరుగు, ఇక్కడి చెత్తకుప్పల్లో తిరుగుతూ ఓట్లు అడుగు. నా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్ని బాధలు పడుతున్నారో ఒకసారి వచ్చి చూడు అని బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి తన కుటుంబాన్ని బంగారం చేసుకున్నాడు కేసీఆర్. కెసిఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చినాయి కానీ తెలంగాణ యువకులకు మాత్రం రాలేదు. అందుకే తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి కేసీఆర్ కు వాత పెట్టారు అని కిషన్ రెడ్డి అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఒకటి సరేంద్ర మోదీ గారు నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు గెలిపించారు. కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తిలో శాస్త్రవేత్తలను ప్రధాని ప్రోత్సహించారు మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులకి స్థానిక నాయకులకి నా ధన్యవాదాలు. మనసులోని మాటను తన ఆలోచనలను దేశ ప్రజలతో మన్ కీ బాత్ ద్వారా పంచుకుంటున్న నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు మాత్రమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలతో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతుంటారు.మన దేశ గొప్పతనం సాంస్కృతిక దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల గురించి దేశ సంస్కృతి గురించి, వివిధ ప్రాంతాల గురించి దేశ ప్రజలకు మాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరిస్తున్నారు. గత 11 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ గారు దేశాన్ని ఎలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు దేశ ప్రగతిని ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో వంటి విషయాలను దేశ ప్రజలతో ఈ కార్యక్రమం ద్వారా వివరిస్తున్నారు.యువకులు, మహిళలు, రైతుల గురించి నరేంద్ర మోదీ గారు ప్రతి క్షణం ఆలోచిస్తారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో 140 కోట్ల మంది భారతీయులను ఏకం చేసి దేశాన్ని ఎలా కాపాడారో మనం చూశాం.కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తిలో శాస్త్రవేత్తలను ప్రోత్సహించి మందు తయారీలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కృషి అనిర్వచనీయమైనది., దేశమే కాదు ప్రపంచం నలుమూలలకు వ్యాక్సిన్ పంపించి కోట్ల మంది ప్రాణాలను కాపాడిన అద్భుతమైన వ్యక్తి మన ప్రధాని నరేంద్ర మోడీ . జూబ్లీహిల్స్, వెంకటగిరి, రెహ్మత్ నగర్ ఇలా దేశంలోని అన్ని ప్రాంతాల్లో 83 కోట్ల మంది ప్రజలకు కరోనా నుంచి ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు మన ప్రధాని నరేంద్ర మోదీ , ఇలా ప్రపంచంలో ఉచితంగా ఖచ్చితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్న దేశం ఏదైనా ఉందంటే అది భారతదేశం.. ఉచితంగా బియ్యాన్ని ఇస్తున్నా ప్రధాని ఎవరైనా ఉన్నారంటే అది నరేంద్ర మోదీ మహిళా శక్తిని పెంపొందించేలా దేశంలోని.. వారు స్వశక్తి భవనంలో జీవించేలా మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నటువంటి వ్యక్తి నరేంద్ర మోదీ గారు. ఈ రోజు స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వం కాదు కేంద్రం, నరేంద్ర మోదీ గారు.నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి మహిళ సంఘాల కోసం రుణాలు ఇస్తూనంటే వాటిని గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ అడ్డుకుంటుంది. గత ఎన్నికల్లో మహిళలకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది.

కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ అని మోసం చేశాడు. పొదుపు సంఘాలకు డబ్బులు ఇవ్వలేదు నాటి బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కబ్జాలు, అక్రమాలు, రౌడీయిజం, నేరాలు పెరిగిపోయాయి. ప్రజలను, నాయకులను, విలేకరులను వేధించారు ఈ పార్టీల నాయకులు . బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో డ్రైనేజీలు పొంగి పొర్లాయి, రోడ్లు వేయలేదు, ప్రజలకు మంచినీరు అందించలేదు ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ లింగంపల్లి కూకట్పల్లి, సనత్ నగర్ ఎందుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కెసిఆర్ అభివృద్ధి చేయలేదు ఇక్కడ ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతనే ఓట్లు అడగాలి కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు వచ్చినాయి కానీ తెలంగాణ యువకులకు మాత్రం రాలేదు. అందుకే తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి కేసీఆర్ కు వాత పెట్టారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి నరేంద్ర మోదీ గారు నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు గెలిపించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక రకాల హామీలు ఇచ్చింది. మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, మోటార్ సైకిళ్లు, తులం బంగారం ఏమయ్యాయి? కాంగ్రెస్ నాయకులు వివరించాలని డిమాండ్ చేస్తున్నారు. మరి వారికి జూబ్లీహిల్స్లో ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందా? ఈ రోజు జూబ్లీహిల్స్ ఏ ఒక్కరికి పెళ్లికి తులం బంగారం, రూ. లక్ష ఇచ్చారా? నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రూ. 4,000 ఏమయ్యాయి?హామీ ఇచ్చిన 4 లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయాయి? దీనిపై యువకులు, మహిళలు కాంగ్రెస్ను నిలదీయాలి. ఐదు లక్షల వరకు రుణాలు ఇస్తామని విద్యార్థులను మోసం చేసింది కాంగ్రెస్.

దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు ఇస్తామన్నారు, ఇచ్చారా? బీసీ సంక్షేమానికి సంబంధించి కేటాయించిన లక్ష కోట్లు ఏమయ్యాయి? మహిళలు ప్రయాణించేందుకు ఉచిత బస్సు మాత్రం ఇచ్చారు. గతంలో కేసీఆర్ లాగే ఇప్పుడు ఈ ముఖ్యమంత్రి కూడా మాటలతో కోటలు కడుతున్నారు. రేవంత్ రెడ్డి హామీల పేరుతో ప్రజలను మోసం చేశారు.మజ్లిస్ పార్టీ కబంధ హస్తాల నుంచి హైదరాబాద్‌ను రక్షించుకోవాలి. ఈ మూడు పార్టీలు నిజానికి ఒక్కటే. ఈ మూడు పార్టీలు కేవలం కుటుంబ పార్టీలే, వారి స్వార్థం కోసమే పని చేస్తాయి. మన ఓటుతో బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి. అభివృద్ధి ప్రత్యేకత తత్వం ఉన్న బిజెపి పార్టీని గెలిపించాలని అని కిషన్ రెడ్డి అన్నారు.

## మహిమాన్వితాలు

# కార్తీక సోమవారాలు



### దీపం.. దానం.. ఉపవాసం.. కోటి యాగాల ఫలం

**కార్తీక మాసంలో సోమవారానికి ఎంతో విశిష్టత ఉంది. శివ కేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక సోమవారం రోజున చేసే పూజ అత్యంత ఫలవంతం అని పండితులు చెబుతున్నారు. శివాలయ సందర్శనం, అభిషేకం, ఉపవాసం లేదా ఏకభుక్తం ఎవరి శక్తి మేరకు వారు ఆచరించడం మంచిదని పండితులు చెబుతున్నారు. ఈ సంవత్సరం కార్తీక మాసం అక్టోబర్ 22న ప్రారంభమైంది. నవంబర్ 20 వరకు కార్తీకమాసం కొనసాగుతుంది. కార్తీక పౌర్ణమి నవంబర్ 5న వచ్చింది. ఈ ఏడాది మొదటి సోమవారం అక్టోబర్ 27న, రెండవ సోమవారం నవంబర్ 3న, మూడవ సోమవారం నవంబర్ 10న, నాలుగవ సోమవారం నవంబర్ 17న వచ్చాయి. సోమవారం తెల్లవారు జామున చేసే స్నానం, పూజా, జపం , ఉపవాసం ఉండి.. దీపారాధాన చేసి. దానం చేసిన వారికి ఆచరించిన వారు అశ్వమేధ యాగం చేసిన పుణ్య ఫలితం , కోటియాగాలు చేస్తే వచ్చి పుణ్య ఫలం వస్తుందని పండితులు చెబుతున్నారు. ఆరోజు శివుడిని ఎలా పూజించాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .**

భోళా శంకరుడైన పరమేశ్వరుడికి సోమవారం అత్యంత ప్రీతికరం. అందునా కార్తీక సోమవారం అంటే మహా ఇష్టం. ఈ రోజున ఉపవాసం ఉండి శివకేశవు లను పూజించడం వల్ల పాపాలు తొలగిపోయి.. మోక్షం లభిస్తుందని విశ్వాసం. ఇక ఈ మాసంలో చేసే దానాలకు కూడా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. కార్తీక మాసం ప్రారంభమైంది. ఆలయాలు శివ భక్తులతో శివనామ స్మరణతో మారుమ్రోగుతున్నాయి. హిందువులు పూజించే శివుడు, విష్ణుమూర్తి ఇద్దరిని ఆరాధించే పవిత్రమైన నెల. అయితే.. ఈ కార్తీక మాసం అంతా విశిష్టమైనదే అయినా.. కార్తీక సోమవారాలకు ఉండే ప్రత్యేకతే వేరు. ఈ కార్తీక సోమవారం రోజు తెల్లవారుజామునే నిద్రలేచి చన్నీటి స్నానం చేసి దీపాలు వెలగిస్తారు. నిత్య పూజ చేసిన తర్వాత కార్తీక పురాణం పఠిస్తారు. అలాగే కార్తీక సోమవారం రోజు నదీస్నానం చేయడం, దీప దానం ఆచరించ డం విశేషమైన ఫలితాలను కలిగిస్తుందని పండితులు చెబుతారు. ముత్తయిదు వులు భక్తి శ్రద్ధలతో శివుడిని పూజిస్తే మాంగల్య భాగ్యం కలుగుతుందట. అలాగే.. శివుడిని బిల్వదళాలతో పూజించడం వల్ల మనోభీష్టం నెరవేరుతుం దని విశ్వాసం. ఈ రోజున హర హర మహాదేవ శంభో శంకర అంటూ పంమేశ్వరుడి నామస్మరణ చేస్తూ భక్తులు శివాలయాలను సందర్శిస్తారు. అలాగే.. సోమవారం చంద్రుడికి సంబంధిం చింది కాబట్టి చంద్రుడిని పూజిం చడం వల్ల కూడా మనశ్శాంతి లభిస్తుంది. ఈరోజున శివారాధన చేసినా, శివ నామ స్మరణ చేసినా, శివుడికి అభిషేకం చేసినా విశేషమైన ఫలితాలు కలుగుతాయని నమ్ముతారు. ఈ కార్తీక సోమవారం రోజున పవిత్రమైన భోళా శంకరుడిని పూజిస్తే ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని శాస్త్రం చెబుతోంది. కార్తీక మాసంలో చంద్రుడు పూర్ణుడై ఉంటాడు. కాబట్టి కార్తీక సోమవారం రోజు తెల్లవారుజామున ప్రదోష కాలంలో శివుడికి అభిషేకం చేస్తే దీర్ఘకాలిక రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందట. బిల్వార్చన చేయడం కూడా పవిత్రమైనది. అంతే కాకుండా ఈ మాసంలో శివారాధనతో పాటు శ్రీమహా విష్ణువును పూజించడం కూడా శుభప్రదం.



**కార్తీక మాసంలో ఆకాశదీపం :** కార్తీక మాసం అక్టోబర్ 22న ప్రారంభమైంది. కార్తీకమాసం మొదలవగానే దేవాలయా ల్లో ధ్వజస్తంభానికి తాడు కట్టి ఆకాశదీపం వేలాడదీస్తారు. ఒక చిన్న ఇత్తడి పాత్రలో నూనె పోసి దీపాలను వెలిగిస్తారు. దాదాపు ప్రతి శివాలయంలో దీనిని మనం చూడొచ్చు. దేవాలయానికి వెళ్లిన భక్తులు అందరూ ఆకాశదీపాన్ని చూసి నమస్కరిస్తారు.

**పితృదేవతలకు మార్గం :** ఆకాశదీపం పితృదేవతలకు మార్గం చూపుతుందని అంటారు. వారికి దారి చూపడం కోసం ఇలా కార్తీకమాసంలో ఆకాశదీపాన్ని వెలిగిస్తారని కార్తీక పురాణంలో కూడా చెప్పబడింది. ఈ దీపాన్ని చూసి పితృదేవతల్ని స్మరిస్తే కూడా మంచి జరుగుతుంది. అలాగే ఆకాశ దీపం కాంతిలో ఉన్న ప్రాంతమంతా శివయ్య కాపాడతాడని నమ్ముతారు.

**శివ కేశవుల తేజస్సు :** కొంతమంది ఇళ్లల్లో కూడా ఆకాశదీపాన్ని వెలిగిస్తారు. ఒక కర్ర కట్టి దానికి దీపాన్ని తగిలిస్తారు. పితృదేవతలకు త్రోవ కనిపించాలనే ఉద్దేశ్యంతో కార్తీకమాసంలో ఆకాశదీపాన్ని కడతారు. పితృదేవతలు ఆకాశమార్గాన తమ లోకాలకు ప్రయాణం చేస్తారట. అందుకనే ఆ సమయంలో వారికి త్రోవ సరిగా కనపడటానికి దేవాలయాల్లో ఆకాశదీపాన్ని పెడతారు. ఈ దీపం శివ కేశవుల తేజస్సును జగత్తుకి అందిస్తుందని నమ్ముతారు. శివకేశవులు శక్తితో ఆకాశదీపం ధ్వజస్తంభంపై నుంచి మొత్తం భూమంతటికి వెలుతురును అందిస్తారని, అజ్ఞానపు చీకట్లు తొలగిపోతాయని అంటారు. ఆకాశదీపాన్ని వెలిగిం చేటప్పుడు లేదా చూసి నమస్కరించేటప్పుడు ఈ మంత్రాన్ని పఠించండి:

**"దామోదర మావాహయామి త్రయంబక మావాహయామి"**

**దీపారాధన :** కార్తీకమాసంలో తులసి మొక్క దగ్గర దీపాలు వెలిగించడం వల్ల పుణ్యం లభిస్తుందని నమ్మకం. ఈ రోజున సాయంత్రం ప్రదోష సమయంలో ఇంటిలోని పూజగదిలో దీపారాధన చేసుకుని నక్షత్ర దర్శనం తర్వాత శివాలయనికి వెళ్లి పరమేశ్వరుడిని దర్శించుకుని దేవాలయంలో దీపారాధన చేయడం అత్యంత శుభప్రదం. ఓం నమఃశివాయ అనే పంచాక్షరి మంత్రాన్ని పఠిం చాలి. కార్తీక సోమవారం రోజున ఆకాశదీప దర్శనం, దానం, ధర్మం రెట్టింపు ఫలితాలను ఇస్తాయని విశ్వసిసారు. ఇలా చేయడం వల్ల కోటి సోమవారాలు ఆచరించిన పుణ్య ఫలితం దక్కు తుందని పెద్దలు చెబుతారు.

**నక్షత్ర దర్శనం :** కార్తీక సోమవారం ఉపవాసం ఆచరించి సాయంత్రం దీపారాధన చేసిన తర్వాత నక్షత్ర దర్శనం చేసుకోవడం అంటే నక్షత్రాలను చూడటం ముఖ్యమైన ఆచారం. నక్షత్రాలను చూసిన తర్వాత ఇంటి దగ్గర్లోని శివాలయానికి వెళ్లి పరమేశ్వరుడిని దర్శనం చేసుకోవాలి. వీలైత ప్రశాంతంగా కూర్చొని ఓంనమః శివాయ పంచాక్షరీ మంత్రాన్ని జపించాలి.



**వైష్ణవ ఖండం ప్రకారం :** స్కాంద పురాణంలోని వైష్ణవ ఖండం ప్రకారం.. కార్తిక సోమవారం నాడు ఈ 6 పనుల్లో ఏ ఒక్కటి చేసినా సరే.. పరమశివుడి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుంది శివుడు పరమానంద భరితుడై మీ మనోభిష్టా లన్ని నెరవేరుస్తాడని చెబుతున్నారు.

**ఉపవాసం :** కార్తిక సోమవారం ఉపవాసం ఉండి రోజంతా శివ నామస్మరణ చేసుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే పరమశివుడి అనుగ్రహం పొందడమే కాకుండా విశేషమైన శుభ ఫలితాలు కలుగుతాయంటున్నారు. అంటే.. వండిన ఆహారాన్ని స్వీకరించకుండా కేవలం పాలు, పండ్లు మాత్రమే తీసుకుం టూ ఉండాలి. ఇక నెక్ట్ డే ఎవరికైనా భోజనం పెట్టి ఆ తర్వాత మీరు భోజనం స్వీకరించాలి.

**ఏకభుక్తం :** పరమేశ్వరుడి సంపూర్ణ అనుగ్రహం పొందాలంటే మీరు చేయాల్సిన మరో పని ఏకభుక్తం. అంటే.. ఉదయం శివ పూజ చేశాక ఆహారం స్వీకరించొచ్చు. కానీ, సాయంత్రం మళ్లీ శివ పూజ, శివాభిషేకం చేశాక రాత్రి అన్నం తినకుండా కేవలం పాలు, పండ్లు మాత్రమే తీసుకోవాలి. తర్వాతి రోజు ఎవరికైనా భోజనం పెట్టి ఆపై మీరు ఆహారం తీసుకోవాలి.

**నక్తం :** కార్తిక సోమవారం ఉదయం పూట శివపూజ, శివాభిషేకం చేశాక భోజనం చేయవద్దు. మళ్లీ, సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించి శివుడికి అన్నం నైవేద్యంగా సమర్పించాలి. ఆ తర్వాత ఆకాశంలో నక్షత్రం చూసి పరమేశ్వరుడికి పెట్టిన ఆ అన్నాన్ని ప్రసాదంగా స్వీకరించాలి. దీన్నే నక్తం అంటారు. అన్నింటిలో కంటే ఈ ఒక్కటి పాటించినా శివుడి అనుగ్రహానికి ఈజీగా పాత్రులు కాగలంటున్నారు.

**అయాచితం :** కార్తికమాసంలో సోమవారం ఈ నియమం పాటించినా మంచి ఫలితం ఉంటుందంటున్నారు జ్యోతిష్యులు కిరణ్ కుమార్. అయాచితం అంటే ఏమిటంటే.. మీరు ఆహారం తినడానికి ప్రయత్నించకుండా ఎవరు ఏది ఇస్తే దాన్ని మాత్రమే ఆహారంగా స్వీకరించడంగా చెబుతారు.

**స్నానం :** కార్తిక సోమవారం మీరు ఏ పూజలు చేయకపోయినా తెల్లవారు జామున చన్నీటి స్నానం చేసినా చాలు శివుడి సంపూర్ణ అనుగ్రహం కలుగుతుందంటున్నారు.

**తిలధానం :** కార్తీక సోమవారం రోజు వేకువ జామున స్నానం, ఉపవాసం, ఏకభుక్తం.. వంటివి వీలుకానప్పుడు తిలధానం అనే ఈ ప్రత్యేకమైన విధిని పాటించినా పరశివుడి అనుగ్రహం పొందవచ్చంటున్నారు. తిలధానం అంటే ఏమిటంటే.. నల్లటి వస్త్రంలో ఒకటింపావు కేజీ నల్ల నువ్వులు మూటకట్టి శివాలయం లేదా మీ ఇంటి ప్రాంగణంలో ఎవరైనా బ్రహ్మణుడికి దానం ఇవ్వాలి. ఇలా పైన చెప్పిన వాటిల్లో ఏ ఒక్కటి కార్తిక సోమవారం పాటించినా పరమేశ్వరుడి సంపూర్ణ అనుగ్రహంతో పాటు విశేషమైన శుభ ఫలితాలు పొందవచ్చంటున్నారు జ్యోతిష్య నిపుణులు

**ఎం.వి.ఎస్. సత్య**
**హైదరాబాద్**

### కార్తీక సోమవారం వ్రతం కథ



కార్తీక సోమవార వ్రతం ఆచరించే వాళ్లు నమక, చమక సహితంగా శివాభిషేకం చేయాలి. ఇక ఈ కార్తీక సోమవారం వ్రతం విశిష్టతను వశిష్ట మహర్షి.. నిస్టురి అనే ఒక స్త్రీ కథతోముడిపెట్టి జనకుడికి వివరం గా చెప్పాడు. అదేమిటంటే.. నిష్టురి గారాబంగా పెరిగడం వల్ల తప్పుదోవలు ఎన్నో తొక్కి వివాహంఅయ్యాక భర్తను కూడా మోసగించి చివరకు మరణిస్తుంది. ఆ మరుసటి జన్మలో ఒక శునకంగా జన్మిస్తుంది. అప్పుడు ఆమె ఒక వేద పండితుడు కార్తీక మాసంలో తన ఇంటి బయట ఉంచిన బలి అన్నం భుజించి పూర్వజన్మ స్మృతి పొందుతుంది. ఆ వెంటనే తనను రక్షించండి అంటూ అనడంతో ఆ వేద పండితుడు ఇంటి బయటకు వచ్చి ఆ శునకం పూర్వ జన్మ వృత్తాంతాన్ని తన దివ్య దృష్టి ద్వారా తెలుసుకుంటాడు. తాను కార్తీక సోమవారం వత్రం ఆచరించి బయట పెట్టిన బలి అన్నాన్ని ఈ శునకం తిన్నందు వల్ల పూర్వ జన్మ స్మృతి కలిగిందని గ్రహిస్తాడు. వెంటనే స్పందించి తాను ఆచరించిన అనేక కార్తిక సోమవార వ్రతాల్లో ఒక సోమవారం రోజు కలిగే ప్రతిఫలాన్ని ఆ శకునానికి ధారపోస్తాడు. అప్పుడు క్షణాల్లో ఒక దివ్య స్త్రీగా మారి ఆ శునకం దేహాన్ని విడిచి పెట్టి కైలాసానికి చేరుతుంది. ఇలా వశిష్టుడు కార్తీక సోమవారం వ్రతం యొక్క మహాత్మ్యాన్ని జనకుడికి వివరిస్తాడు.





### కార్తీకమాసం ఉపవాసం

ఈ కార్తీక మాసం నెలరోజులు రోజూ అర్చన, అగ్ని పూజ నిర్వహించాలి. సాయంత్రం పూట విధిగా ఆలయంలో దీపం పెట్టి న్కెవేద్యాలను సమర్పించి స్తుతించాలి. ఇలా కార్తీక మాసం మొదటి రోజు నుంచి చివరి రోజు దాకా చేయాలి. ఇక కార్తీక పురాణంలో 2వ అధ్యాయంలో వశిష్టుడు కార్తీక సోమవారం వ్రతాన్ని గురించి వివరించారు. ఈ వ్రతం అనేది ఉప వాసం, ఏక భుక్తం, నక్తం, అయాచితం, స్నానం, తిలాదానం వంటి ఆరు రకాలుగా సోమవార వ్రతం ఉంటుంది. అంటే కార్తీక సోమవారం రోజు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం వేళ శివాభిషేకం చేసి నక్షత్ర దర్శనం చేసుకున్న తర్వాత తులసి తీర్థాన్ని మాత్రమే సేవించడాన్ని ఉపవాసంగా చెబుతారు. అలా చేయటం కుదరని వాళ్లు ఉదయం పూట యథా ప్రకారం స్నానం, దానం, జపం చేసి మధ్యాహ్నం భోజనం చేసి రాత్రికి మాత్రం శివ తీర్థం లేదా తులసి తీర్థాం ఏదో ఒక టి మాత్రం స్వీకరిస్తారు. ఇలా చేయడాన్ని ఏకభుక్తం అంటారు. అలాగే.. పగలంతా ఉపవాసంతో ఉండి రాత్రి నక్షత్ర దర్శ నం చేసుకున్న తర్వాత భోజనం చేయడాన్ని నక్తం అని అంటారు.అలాగే.. తమకు తాముగా భోజనం చేయాలనే ఆలోచన చేయకుండా ఎవరైనా పిలిచి భోజనం పెడితే తినడాన్ని అయాచితం అని పిలుస్తారు. ఇలా ఉపవాసం, ఏక భుక్తం, నక్తం, అయాచితం ఈ నాలుగింటిలో ఏదీ చేయలేని వారు కార్తీక సోమవారం సమంత్రక స్నానం జపాదులు చేయవచ్చు. ఇక మంత్రాలు, జపాలు తెలియని వాళ్లు నువ్వులు దానం చేసినా సరిపోతుంది. దీన్నే తిలా దానం అంటారు. ఈ ఆరు విధానాల్లో కనీసం ఏదో ఒకటి అయినా ఆచరించడం శుభప్రదమని శివపురాణం చెబుతోంది.

# ఎట్టకేలకు సిడ్నీలో మెరిసిన కోహ్లి



## సచిన్, సంగక్కర ప్రపంచ రికార్డులు బద్దలు
## వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన రెండవ ప్లేయర్

టీమిండియా దిగ్గజ బ్యాట్స్మన్ విరాట్ కోహ్లీ ఎట్టకేలకు సిడ్నీలో మెరిశాడు. పెర్త్, అడిలైడ్లో డకౌట్ అయిన కోహ్లీ.. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్లో హాఫ్ సెంచరీతో అలరించాడు. 81 బంతుల్లో 7 ఫోర్లతో 74 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ హాఫ్ సెంచరీతో క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్, శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టాడు.
వన్డే చరిత్రలో లక్ష్య ఛేదనలో (వన్డేల్లో ఛేజింగ్) విరాట్ కోహ్లీ 6,000 పరుగులు పూర్తి చేశాడు. ఛేదనలో 6 వేల పరుగులు చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు. 102 ఇన్నింగ్స్లలో 89.29 సగటుతో 6,072 పరుగులు సాధించి.. లెజెండరీ బ్యాట్స్మన్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. సచిన్ 232 ఇన్నింగ్స్లలో 69 సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. కోహ్లీ 161 ఇన్నింగ్స్లలో 70 సార్లు 50ం పరుగులు చేశాడు. 153 ఇన్నింగ్స్లలో 55 సార్లు ఈ ఘనత సాధించిన రోహిత్ శర్మ ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు.
వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన రెండవ ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. సిడ్నీ హాఫ్ సెంచరీతో శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కరని అధిగమించి.. కోహ్లీ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో లెజెండ్ సచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు. సచిన్ 463 మ్యాచ్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేశాడు. విరాట్ 305 మ్యాచ్లో 57.69 సగటుతో 14,250 పరుగులు చేశాడు. సంగక్కర 404 మ్యాచ్లో 14,234 పరుగులు చేశాడు.

# ఇక టీ20 సమరం

## భారత్ x ఆస్ట్రేలియా టీ20 సిరీస్ - - మ్యాచ్ టైమింగ్స్, లైవ్ స్ట్రీమింగ్ డీటెయిల్స్



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ టీ 20 సిరీస్కు సిద్ధమవుతోంది. ఇందుకు టీ20 జట్టు బృందం కూడా ఇప్పటికే ఆసీస్కు చేరుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో భారత్ బరిలో దిగనుంది. ఈ టూర్లో ఇప్పటికే వన్డే సిరీస్ కోల్పోయిన టీమ్ఇండియా పొట్టి ఫార్మాట్ సిరీస్ను ఎలాగైన పట్టేయాలని కసిగా ఉంది. ఈ క్రమంలో టీ20 సిరీస్ ఫుల్ షెడ్యూల్, మ్యాచ్ టైమింగ్స్, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు తెలుసుకుందాం!
రీసెంట్గా వన్డే సిరీస్ ముగిసింది. ఇందులో ఆతిథ్య ఆసీస్ 2-1తో నెగ్గింది. అయితే వన్డే సిరీస్ భారత్ టైమ్ ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. టాస్ 8.30 గంటలకు పడింది. సాయంత్రానికి మ్యాచ్ ముగిసింది. కానీ, టీ20 సిరీస్ టైమింగ్స్ ఇలా ఉండవు. ఈ వన్డేలతో పోలిస్తే, టీ20 సిరీస్ టైమింగ్స్లో మార్పు ఉంది. ఈనెల 29న టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో ఆసీస్తో భారత్ ఐదు మ్యాచ్లు ఆడనుంది.

**మ్యాచ్ ఎప్పుడు ప్రారంభం?**
భారత్- ఆస్ట్రేలియా మధ్య జరిగే టి20 సిరీస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభం కానున్నాయి. మధ్యాహ్నం 1:15 గంటలకు టాస్ పడుతుంది. దీంతో భారత్లో ఉన్న అభిమానులు వన్డే మ్యాచ్లాగా కాకుండా టీ20లను పూర్తిగా ఆస్వాదించవచ్చు. తొలి మ్యాచ్ ఈనెల 29న కాన్బెర్రా వేదికగా జరగనుంది.

**ఆసీస్- టీమ్ఇండియా టీ20 ఫుల్ షెడ్యూల్**
తొలి టీ20 - అక్టోబర్ 29, కాన్బెర్రా
రెండో టీ20 - అక్టోబర్ 31, మెల్బోర్న్
మూడో టీ20 - నవంబర్ 02, హెూబర్ట్
నాలుగో టీ20 : నవంబర్ 06, గోల్డ్ కోస్ట్
ఐదో టీ20 : నవంబర్ 08, బ్రిస్బేన్

**లైవ్ ఎక్కడ?**
కాగా, వన్డే సిరీస్ మాదిరిగానే టీ20 సిరీస్కు కూడా స్టార్స్పోర్ట్స్ అధికారిక బ్రాడ్కాస్టర్గా వ్యవహరిస్తుంది. దీంతో స్టార్ స్పోర్ట్స్కు సంబంధించిన ఛానెళ్లలో లైవ్ ప్రసారం అవుతుంది. ఇక డిజిటల్లో జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ఫామ్లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది. అందులో లైవ్ మ్యాచ్ చూడవచ్చు. అయితే జియోస్టార్ ఉచితంగా ఉండదు. దానికి సబ్స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే జియో నెట్వర్క్ యూజర్లకు మాత్రం ఆయా రిఛార్జ్ ప్లాన్స్లో ఫ్రీగానే వస్తుంది.
**భారత క్రికెట్ జట్టు జట్టు** : సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్మాన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివం దూబే, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్



# రోహిత్ శర్మ రిటైర్ అవుతున్నట్టేనా?

## కోచ్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్లో టీమ్ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అదరగొట్టాడు. తనలోని క్లాస్ ఆటను బయటకు తీసి పరుగులు సాధించడం అభిమానులను ఆకట్టుకుంది. తొలి వన్డేలో ఫెయిలైనా తర్వాత రెండు మ్యాచ్లో సత్తా చాటాడు. ముఖ్యంగా సిడ్నీ వన్డేలో సెంచరీతో అదరగొట్టాడు. దీంతో 38ఏళ్ల వయసులోనూ రోహిత్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచున్నాడు. 2027 వన్డే వరల్డ్కప్లో ఆడాలని అనుకుంటున్న హిట్మ్యాన్కు ఇది ఓ మంచి ఆరంభం అని చెప్పవచ్చు. అయితే దీనిపై రోహిత్ కోచ్ దినేశ్ లడ్ స్పందించాడు.
రోహిత్ శర్మ సిడ్నీ ఇన్నింగ్స్ను 'స్పెషల్ మూమెంట్' అని అన్నాడు. ఈ ఇన్నింగ్స్తో విమర్శకులకు రోహిత్ చెక్ పెట్టాడని తెలిపాడు. ఈ ఆత్మ విశ్వాసమే తనను రిటైర్మెంట్ తీసుకోనీయకుండా ముందుకు నడిపిస్తుందని అన్నాడు. ఆసీస్తో మూడో వన్డే మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన దినేశ్, హిట్మ్యాన్ ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పాడు.
**కాన్ఫిడెన్సే తన బలం!** "ఇది ఒక స్పెషల్ మూమెంట్. ఈ సిరీస్లో రోహిత్ రాణించలేకపోతే అతడు క్రికెట్ ఆడడం మానేయాలంటూ చర్చలు జరిగాయి. కానీ రోహిత్ గత రెండు మ్యాచ్లో అద్భుతంగా ఆడాడు. రెండో మ్యాచ్లో 73 పరుగులు చేయగా, తాజాగా సెంచరీ నమోదు చేశాడు. ఇప్పటికీ అతడు స్టార్ ప్లేయరే. తన జట్టు కోసం ఎంతో చేస్తాడు. 2027 వరల్డ్కప్లో ఆడాలని బలంగా అనుకుంటున్నాడు. అందుకు ప్రిపేర్ కూడా అవుతున్నాడు. ఈ ఆత్మ విశ్వాసమే రోహిత్ బలంగా నడిపిస్తుంది. ఇక రిటైర్మెంట్ అనేది మెగా టోర్నమెంట్ తర్వాతే ఉంటుంది" అని దినేశ్ అన్నాడు.
**అవన్నీ అబద్ధం!** అయితే సోషల్ మీడియాలో రోహిత్- విరాట్కు మధ్య గ్యాప్ ఉందని జరుగుతున్న ప్రచారం అబద్ధమని దినేశ్ అన్నాడు. వాళ్లిద్దరు మంచి మిత్రులు అని, అలాంటి బంధం వాళ్ల మధ్య లేకపోతే ఇంతమంచి భాగస్వామ్యాలు నెలకొల్పేవారు కాదని చెప్పాడు. అలాగే రో-కో ఇద్దరూ 2027 ప్రపంచకప్లో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. అయితే ఈ మెగాటోర్నీకి ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. ఈ మధ్యలో టీమ్ఇండియా ఆడనున్న వన్డే మ్యాచ్లు చాలా తక్కువ. ఈ నేపథ్యంలో రోహిత్ ఫిట్నెస్ కాపాడుకుంటూ, విజయ్ హజారే లాంటి డొమెస్టిక్లో ఆడితే ప్రాక్టీస్ ఉండొచ్చు!
**3 నెలలు హార్డ్వర్క్** రోహిత్ ఫిట్నెస్ కాపాడుకునేందుకు 3 నెలలు బాగా హార్డ్వర్క్ చేశాడని కోచ్ అభిషేక్ నాయర్ అన్నాడు. మూడు నెలలు కఠిన డైట్ ఫాలో అయ్యి బరువు తగ్గాడాని చెప్పాడు. ఈ సమయంలో తనకు ఇష్టమైన ఫుడ్ను సైతం రోహిత్ దూరం పెట్టాడని, పూర్తి ధ్యాసంతా ట్రైనింగ్ ఫిట్నెస్పైనే పెట్టాడని ఇటీవల తెలిపాడు. అలాగే రోహిత్ తదుపరి మ్యాచ్ ఆడే సమయానికి మరిన్ని కిలోల బరువు తగ్గుతాడని అన్నాడు.కాగా, రోహిత్ శర్మ గతేడాది టీ20 వరల్డ్కప్ అనంతరం పొట్టి ఫార్మాట్కు గుడ్ బై చెప్పేశాడు. ఇక ఈ ఏడాది మే నెలలో టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. దీంతో ప్రస్తుతం కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్నాడు.

# టీ20 సిరీస్ నుంచి తెలుగబ్బాయ్ ఔట్..?



ఆస్ట్రేలియాలో టీం ఇండియా పర్యటనలో తొలి దశ ముగిసింది. సిడ్నీలో జరిగిన చివరి వన్డేతో మూడు మ్యాచ్ల సిరీస్ ముగిసింది. టీమిండియా 1-2 తేడాతో ఓడిపోయింది. అయితే, క్రికెట్ యాక్షన్కు మాత్రం బ్రేకులు పడడం లేదు. భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్ల సిరీస్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే, ఈ సిరీస్కు ముందు యువ భారత ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి ఫిట్నెస్ గురించి ఆందోళనలు కొనసాగుతున్నాయి. అతను తిరిగి క్రికెట్లోకి వస్తాడని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ కోసం నితీష్ భారత జట్టులో భాగమయ్యాడు. అయితే, దీనికి ముందు, అతని ఫిట్నెస్ గురించి ఆందోళనలు ఉన్నాయి. నితీష్ వన్డే సిరీస్లో టీమ్ ఇండియాలో కూడా భాగం. మొదటి రెండు మ్యాచ్లలో ప్లేయింగ్ ఎలెవన్లో చేర్చారు. అయితే, అతను మూడవ మ్యాచ్లో ఆడలేకపోయాడు. నితీష్ తొడ గాయంతో బాధపడుతున్నాడని, దాని కారణంగా అతనికి విశ్రాంతి ఇచ్చామని భారత క్రికెట్ నియంత్రణ మండలి ఒక ప్రకటనలో పేర్కొంది.
**రెడ్డి టి 20 సిరీస్ ఆడగలడా?** అప్పటి నుంచి నితీష్ ఫిట్నెస్ గురించి బిసిసిఐ లేదా టీం ఇండియా నుంచి ఎటువంటి కొత్త అప్డేట్ రాలేదు. అయితే, క్రిక్బజ్ నివేదిక ఇప్పుడు నితీష్ గురించి కొత్త సమాచారాన్ని అందించింది. నితీష్ ఇంకా పూర్తిగా ఫిట్గా లేదని, కానీ టీ20 సిరీస్కు ఫిట్గా ఉంటారని అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అతను ఫిట్గా ఉంటే, అది టీం ఇండియాకు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా గాయం కారణంగా ఈ సిరీస్లో భాగం కాదు. అందువల్ల, నితీష్ ఉనికి జట్టుకు చాలా కీలకం.
**అయ్యర్ కనీసం 3 వారాల పాటు ఆటకు దూరంగా..** శ్రేయాస్ అయ్యర్ విషయానికొస్తే, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్మెన్ ప్రస్తుతం సిడ్నీలో ఆసుపత్రిలో ఉన్నాడు. సిడ్నీ వన్డేలో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు అయ్యర్ గాయపడ్డాడు. అద్భుతమైన క్యాచ్ తీసుకుంటూ అతని పక్కటెముకలకు గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక నివేదికల ప్రకారం అతని ఎడమ పక్కటెముకలకు పగులు ఏర్పడింది. దీని వలన అతను దాదాపు మూడు వారాల పాటు ఆటకు దూరంగా ఉండవచ్చు.

### ఘనంగా ప్రారంభమైన శ్రీనిధి యూనివర్సిటీ

# తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్



హైదరాబాద్ : ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ ( ఎస్ యు టిపిజిఎల్ 2025 ) ఈ వారాంతంలో హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ లో ఘనంగా ప్రారంభమైంది, ఇది పోటీ మరియు ఉత్సాహభరితమైన గోల్ఫ్ సీజన్కు నాంది పలికింది. ఉదయం రౌండ్ కోసం సెరిమోనియల్ టీ ఆఫ్ను తెలంగాణ ప్రభుత్వ కార్మిక మంత్రి శ్రీ జి. వివేక్ వెంకటస్వామిబీ టైటిల్ స్పాన్సర్ శ్రీనిధి యూనివర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్ జవహర్ మహిబీ ఎన్ ఎండి అమితవ ముఖర్జీబీ లీగ్ కమిషనర్ సంజయ్ కమ్టంబీ మరియు హెచ్ జిఏ కెప్టెన్ జెస్సీ బిర్గి అలంకరించారు. మధ్యాహ్నం రౌండ్లో హెచ్ జిఏ వ్యవస్థాపక సభ్యుడు సామ్ చెనోయ్ ఉత్సవ టీ-ఆఫ్ ఇచ్చారు, ఈ కార్యక్రమానికి జ్ఞాపకాలను మరియు వారసత్వాన్ని జోడించారు.
గ్రూప్ %ూ% మరియు గ్రూప్ %దీ%గా విభజించబడిన మొత్తం 16 జట్లు మొదటి లీగ్ రౌండ్లో తీవ్రంగా పోటీపడ్డాయి, అసాధారణ ప్రతిభ, క్రీడా స్ఫూర్తి మరియు స్ఫూర్తిని నిర్వచించే స్నేహాన్ని ప్రదర్శించాయి.
అధిక స్కోరింగ్ జట్టు గ్రూప్ ఏ: లండన్ రాయల్స్ (263), అధిక స్కోరింగ్ జట్టు గ్రూప్ %దీ%: గన్నర్స్ (250), ఉత్తమ నికర మొత్తం ఆటగాడు: ఎషాన్ ఎటి (39 పాయింట్లు) హల్ది ఫెయిర్వేస్, ఉత్తమ నికర 0 - 12 ఆటగాడు - వివేక్ వర్మ (29 పాయింట్లు) లండన్ రాయల్స్, ఉత్తమ నికర 0 - 9 ఆటగాడు - రణధీర్ రెడ్డి గుర్రం (23 పాయింట్లు) కెఎల్ ఆర్ కింగ్స్,
**టీమ్ పాయింట్ల పట్టిక :** లండన్ రాయల్స్ -263, గన్నర్స్ 250, హల్ది ఫెయిర్వేస్ - 259, శ్రీనిధియన్ థండర్బోల్ట్లు -241, ఆటమ్ ఛార్జర్స్ - 239, వ్యాలీ వారియర్స్ - 228, కున్ ఎక్స్క్లూజివ్ బీమర్స్ - 237, కెఎల్ఆర్ కింగ్స్ - 226, లైఫ్స్పాన్ లయన్స్ -230, హైదరాబాద్ స్లేయర్స్ -219, డెక్కన్ నవాబ్స్ -226, విశ్వసముద్ర గోల్డెన్ ఈగల్స్ -216, టీమ్ టీఆఫ్ ఫెయిర్మాంట్ - 216, మీనాక్షి మావెరిక్స్ - 207, మైక్ స్ట్రైకర్స్ -210, స్టార్జ్ -197
మొత్తం జట్టు స్కోర్లు: ఈ సందర్భంగా మాట్లాడుతూ, లీగ్ కమిషనర్ సంజయ్ కామ్టం మాట్లాడుతూ, " ఎస్ యు టిపిజిఎల్ 2025 కేవలం ఒక పోటీ కాదుఇది గోల్ఫ్, స్నేహం మరియు హెచ్ జిఏ ని నిజంగా ప్రత్యేకంగా చేసే సమాజం యొక్క వేడుక. అన్ని స్పాన్సర్లు, భాగస్వాములు మరియు ఆటగాళ్లకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము ఇది సాధ్యమే."

# 11 సిక్సర్లు, 9 ఫోర్లు.. తుఫాన్ సెంచరీ

## రికార్డులకే మత్తెక్కించిన ఘటోత్కచుడు

న్యూజిలాండ్తో జరిగిన తొలి వన్డేలో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్లో 5వ స్థానంలో మైదానంలోకి వచ్చిన బ్రూక్ 101 బంతుల్లో 11 సిక్సర్లు, 9 ఫోర్లతో 135 పరుగులు చేశాడు.
ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. మౌంట్ మౌంగనుయ్లోని బే ఓవల్లో జరిగిన ఈ మ్యాచ్లో న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు.
దీని ప్రకారం, మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ కు మంచి ఆరంభం లభించలేదు. 5 వికెట్లకు 33 పరుగులు మాత్రమే చేయడంలో ఇబ్బంది పడుతున్న ఇంగ్లాండ్ కు హ్యారీ బ్రూక్ రక్షకుడిగా నిలిచాడు. అది కూడా తన ఉరుములతో కూడిన బ్యాటింగ్ తో ప్రత్యేకంగా నిలిచింది.
వికెట్లు పడిపోతుండగా, హ్యారీ బ్రూక్ దూకుడుగా బ్యాటింగ్ చేయడం న్యూజిలాండ్ బౌలర్లను కుంగదీసింది. ఫలితంగా, బ్రూక్ కేవలం 82 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ సెంచరీ తర్వాత కూడా బ్రూక్ అరుస్తూనే ఉన్నాడు, ఇంగ్లాండ్ స్కోరు 200 పరుగుల మార్కును దాటించాడు.
చివరి వికెట్ వరకు బ్యాటింగ్ చేసిన హ్యారీ బ్రూక్ 101 బంతుల్లో 11 సిక్సర్లు, 9 ఫోర్లతో 135 పరుగులు చేశాడు. ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో ఇంగ్లాండ్ 35.2 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ అద్భుతమైన సెంచరీతో బ్రూక్ అనేక రికార్డులను కూడా బద్దలు కొట్టాడు.
అంటే ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ 223 పరుగులు చేసింది. ఇందులో హ్యారీ బ్రూక్ బ్యాటింగ్ స్కోరు 135 పరుగులు. దీనితో, ఇంగ్లాండ్ వన్డే క్రికెట్ చరిత్రలో మొత్తం స్కోరులో 60.53% సాధించిన తొలి కెప్టెన్ గా బ్రూక్ నిలిచాడు.
అంతేకాకుండా, కివీస్ దేశంలో న్యూజిలాండ్పై అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లీష్ కెప్టెన్గా కూడా అతను నిలిచాడు. న్యూజిలాండ్తో జరిగిన వన్డేలో 11 సిక్సర్లు కొట్టిన తొలి ఇంగ్లాండ్ కెప్టెన్గా కూడా అతను నిలిచాడు.




# ఫౌజీ అంత ఈజీ కాదు

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా నుంచి ఎట్టకేలకు అధికారిక ప్రకటన వచ్చింది. ఈ ఏడాదిలోనే సినిమా విడుదల ఉంటుందని అనుకుంటే ఇప్పటికి సినిమా నుంచి అధికారిక ప్రకటన విడుదల చేశారు. సినిమా టైటిల్ విషయంలో ఇన్నాళ్లుగా ఉన్న సస్పెన్స్‌కు తెర దించుతూ ఈ సినిమాకు ఫౌజీ అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లుగా అధికారికంగా ప్రకటన చేయడంతో పాటు పోస్టర్‌ను విడుదల చేయడం ద్వారా ఫ్యాన్స్‌కి బిగ్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. కేవలం తెలుగులో మాత్రమే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ ఎత్తున ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే మేకర్స్ నుంచి క్లారిటీ వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ లుక్ విషయంలో చాలా సంతృప్తిగా ఫ్యాన్స్ ఉన్నారు. దర్శకుడు హను రాఘవపూడికి సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్ కృతజ్ఞతలు చెబుతూ పోస్టులు చేస్తున్నారు. సలార్ 2 కోసం వెయిటింగ్ రాజాసాబ్ సినిమా కంటే ఎక్కువగా ఫౌజీ సినిమా కోసం ఎదురు చూస్తున్నామని కొందరు ఫ్యాన్స్ అంటూ ఉంటే, కొందరు సలార్ 2 కోసం కంటే ఫౌజీ కోసం తాము ఎక్కువగా ఎదురు చూస్తున్నామని ఫ్యాన్స్ అంటున్నారు. సీతారామంతో పాటు ఇంకా పలు సెన్సిబుల్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చి విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న హను రాఘవపూడి ఈ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ దర్శకుడిగా నిలవడం ఖాయం అని ఆయన సన్నిహితులు అంటున్నారు. ఫౌజీకి ఉన్న బజ్ నేపథ్యంలో ఒక్క సినిమాతో వదిలి పెట్టకూడదని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ ఆఫీస్ నుంచి అనధికారికంగా అందుతున్న వార్తల అనుసారం వచ్చే ఏడాది రాబోతున్నది కేవలం ఫౌజీ మొదటి పార్ట్ మాత్రమే అని, కథను మరింత లోతుగా, హీరో పాత్రను మరింతగా చూపించేందుకు రెండో పార్ట్‌ను తీసుకు వస్తారని అంటున్నారు. ఫౌజీ 2 గురించి అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. కానీ ప్రభాస్ వంటి స్టార్ హీరో తో సినిమాను చేసినప్పుడు రెండు పార్ట్‌లుగా ఒక సినిమాను తీయడం ద్వారా డబుల్ ప్రాఫిట్ లభిస్తుంది. అందుకే ఫౌజీ సినిమాను రెండు పార్ట్‌లుగా తీసుకు వచ్చేందుకు నిర్ణయించారని తెలుస్తోంది. ప్రస్తుతానికి రెండో పార్ట్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. కానీ దర్శకుడు హను రాఘవపూడి మనసులో ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఐడియా ఉంది. దాన్ని ఇప్పటికే హీరో ప్రభాస్‌తో, నిర్మాతలు మైత్రి వారితో చర్చించాడని, వారు అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. అదే కనుక నిజం అయితే హను రాఘవపూడి నుంచి మరో ప్రభాస్ మూవీ రాబోతుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఫౌజీ సినిమా కోసం ప్రేక్షకులు ఏ స్థాయిలో ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఫౌజీ హిట్ అయితే సీక్వెల్ కచ్చితంగా రావడం ఖాయం. రాజాసాబ్ సినిమా షూటింగ్ ప్రస్తుతం ప్రభాస్ తన రాజాసాబ్ సినిమా చివరి దశ పనుల్లో బిజీగా ఉన్నాడు. ఆ సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణ ఇటీవల జరిగింది. వచ్చే ఏడాది సంక్రాంతికి రాజాసాబ్ వస్తుందని అధికారికంగా ప్రకటన వచ్చింది. అయితే సంక్రాంతికి రాజాసాబ్ రాకపోవచ్చు అనే వారు ఉన్నారు. ఇక ఫౌజీ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ కు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు హను రాఘవపూడి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇదే సమయంలో సలార్ 2, కల్కి 2 సినిమాలు సైతం లైన్ లో ఉన్నాయి. ఇన్ని సినిమాలు ఉండగా ప్రభాస్ కొత్తగా కథలను వింటున్నాడని తెలుస్తోంది.






# ఇండియా ఫస్ట్ సూపర్ షీ మూవీ "కిల్లర్"



"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా...విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఉర్వీష్ పూర్వజ్ సమర్పణలో ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" మూవీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు తుది దశకు చేరుకుంటున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇండియా ఫస్ట్ సూపర్ షీ మూవీగా "కిల్లర్" ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్ తో ఈ సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందుతోంది. త్వరలోనే "కిల్లర్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

# శ్రీదేవిపై రమ్య కామెంట్స్

సీనియర్ నటి రమ్యకృష్ణ ఐదు పదుల వయసులో కూడా ఇంకా వరుస సినిమాలు చేస్తూ టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా నిలుస్తోంది. ఇప్పటికే చాలామంది నటీమణులు అవకాశాలు తగ్గడంతో పెళ్లిళ్లు చేసుకొని ఇండస్ట్రీకి గుడ్ బై చెబుతున్నారు. కానీ రమ్యకృష్ణ మాత్రం హీరోయిన్ గా అవకాశాలు తగ్గాక కూడా తల్లి, అత్త పాత్రలు చేస్తూ సినిమాల్లో రాణిస్తోంది. ఇదిలా ఉండగా రమ్య కృష్ణ తన సెకండ్ ఇన్నింగ్స్ లో భాగంగా చేసిన బాహుబలి సినిమాతో ఆమె కెరియర్ మారిపోయింది అని చెప్పుకోవచ్చు. ఈ సినిమాలో రమ్యకృష్ణ శివగామి అనే పవర్ఫుల్ రోల్ పోషించింది. అయితే మొదట ఈ శివగామి పాత్రకి దర్శకులు రాజమౌళి శ్రీదేవిని అనుకున్న సంగతి మనకు తెలిసిందే. కానీ శ్రీదేవి ఆ పాత్రను వదులుకోవడంతో రమ్యకృష్ణ ఆ పాత్ర పోషించి భారీ సక్సెస్ అందుకుంది. అయితే తాజాగా జగపతిబాబు హోస్ట్ గా చేస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా షోలో జగపతిబాబు శివగామి పాత్రని మిస్ చేసుకున్న శ్రీదేవి గురించి ఓ ప్రశ్న అడిగారు. శివగామి పాత్రని శ్రీదేవి పోషించాల్సింది. కానీ ఆమె చేయాల్సిన పాత్రలో మీరు నటించారు. దీని గురించి మీ స్పందన ఏంటి అని జగపతిబాబు అడగగా.. "ఏమో ఈ విషయం గురించి నాకు కూడా తెలియదు. కానీ శివగామి పాత్ర పోషించడం అనేది నా అదృష్టం.బాహుబలి సినిమాలో భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉన్నాను. అప్పుడప్పుడు జీవితంలో కొన్ని అద్భుతాలు జరుగుతూ ఉంటాయి.అలా నా జీవితంలో బాహుబలి సినిమా ఓ అద్భుతం" అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేసింది రమ్యకృష్ణ.. అయితే ఇదే టాక్ షోలో బాహుబలి నిర్మాత అయినటువంటి శోభు యార్లగడ్డ కూడా పాల్గొన్నారు. ఇందులో శివగామి పాత్ర గురించి మాట్లాడుతూ.. "శివగామి పాత్రలో రమ్యకృష్ణ తప్ప వేరేకరిని ఊహించుకోలేము.ఆ పాత్ర రమ్యకృష్ణకు రావడం డెస్టినీ.. ఈ పాత్రలో రమ్యకృష్ణ తప్ప మరొకరు చేయలేరని నా అభిప్రాయం" అన్నట్లుగా స్పందించారు. రాజమౌళి డైరెక్షన్లో వచ్చిన బాహుబలి 1, బాహుబలి 2 రెండు సినిమాలు తెలుగు సినిమా ఇండస్ట్రీ రేంజ్ ని మార్చేశాయి. ఈ సినిమాలో ప్రభాస్,రానా,అనుష్క, తమన్నా, సత్యరాజ్, రమ్యకృష్ణ, అడివి శేష్ లు కీ రోల్స్ పోషించారు. అయితే ఈ సినిమాలో శివగామి అనే పవర్ఫుల్ రోల్ రమ్యకృష్ణ పోషించింది.కానీ శివగామి పాత్ర కోసం ముందుగా శ్రీదేవిని అనుకున్నారు. కానీ శ్రీదేవి అడిగిన రెమ్యూనరేషన్ ఎక్కువగా ఉండడంతో రిజెక్ట్ చేసినట్టు వార్తలు వినిపించాయి. శ్రీదేవి పెట్టిన కండిషన్స్, డిమాండ్ల వల్లే ఆమెను సినిమా నుండి తీసేసినట్టు వార్తలు వచ్చాయి. కానీ శ్రీదేవి మాత్రం ఈ వార్తలపై స్పందించి నేను ఎక్కువ రెమ్యూనరేషన్ అడగలేదు. అలాగే ఆ వార్తలన్నీ అవాస్తమని ఖండించింది. దర్శక నిర్మాతలకి, శ్రీదేవికి మధ్య వచ్చిన అపార్థాల కారణంగానే ఆ పాత్రలో శ్రీదేవి నటించలేకపోయింది.కానీ శివగామి పాత్రలో శ్రీదేవి కంటే రమ్యకృష్ణ నే బాగా సెట్ అయింది.ఈ పాత్రలో శ్రీదేవిని తీసుకుంటే సెట్ అయ్యేది కాదు అని ఎంతోమంది సినిమా చూశాక మాట్లాడుకున్నారు.



# నెపోలియన్ రిటర్న్స్ విజయం సాధించాలి

ఆచార్య క్రియేషన్స్ బ్యానర్ మీద ఆనంద్ రవి దర్శకత్వంలో భోగేంద్ర గుప్త నిర్మించిన ప్రొడక్షన్ నెంబర్ 4 చిత్రానికి సంబంధించిన టైటిల్, గ్లింప్స్‌ను ఆదివారం నాడు లాంఛ్ చేశారు. ఆనంద్ రవి, దివి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి 'నెపోలియన్ రిటర్న్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టైటిల్, గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్‌కు వశిష్ట, సాయి రాజేష్, వంశీ నందిపాటి, అనిల్ విశ్వంత్ వంటి వారు గెస్టులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. వశిష్ట మాట్లాడుతూ .. 'నేను రవన్న కోసమే వచ్చాను. నీడ పోయిందని 'నెపోలియన్' తీశాడు. జంతువుల ఆత్మతోనూ కథను రాసుకోవచ్చని నాకు ఇప్పుడే అర్థమైంది. ఈ మూవీ కథ నాకు తెలుసు. సినిమా అద్భుతంగా ఉండబోతోంది. 'నెపోలియన్ రిటర్న్స్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సాయి రాజేష్ మాట్లాడుతూ .. 'నేను ఇక్కడకు ఆనంద్ రవి కోసం వచ్చాను. నేను, వశిష్ట, ఆనంద్ రవి మంచి స్నేహితులం. 'నెపోలియన్ రిటర్న్స్' టైటిల్ చాలా బాగుంది. ఈ మూవీతో ఆనంద్ రవికి పెద్ద విజయం దక్కాలి. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు. నిర్మాత భోగేంద్ర గుప్తా మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన సాయి రాజేష్, వశిష్ట, అనిల్ గార్లకు థాంక్స్. ఆనంద్ గారు ఈ కథ కోసం చాలా కష్టపడ్డారు. ఏడాదిన్నర పాటుగా ప్రీ ప్రొడక్షన్ కోసమే పని చేశారు. మంచి సబ్జెక్ట్‌తో అందరి ముందుకు రాబోతోన్నామ'ని అన్నారు. హీరో, డైరెక్టర్ ఆనంద్ రవి మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన వశిష్ట, సాయి రాజేష్, అనిల్ గార్లకు థాంక్స్. ఈ ప్రయాణంలో నాకు గుప్తా గారెంతో సహకరించారు. 'పేరెంట్స్', 'ప్రతినిధి', 'నెపోలియన్', 'కొరమీను' చిత్రాలు తీశాను. నేను అందరికీ తెలుసు. కానీ సరైన సక్సెస్, గుర్తింపు రాలేదు. కానీ 'నెపోలియన్ రిటర్న్స్'తో నాకు సక్సెస్, మంచి గుర్తింపు వస్తుంది. సినిమా అంతా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనింగ్‌గానే ఉంటుంది. తొమ్మిది నెలల పిల్లాడు ఆత్మగా మారే పాయింట్‌తో ఇంత వరకు ఎక్కడా సినిమా రాలేదు. ముమ్ముందు ఈ మూవీ గురించి మరింతగా తెలియజేస్తాను' అని అన్నారు.





# ఇండియన్ సినిమా క్వీన్‌గా రశ్మిక మందన్న

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో 9 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకుంది. 9 ఏళ్ల కెరీర్ లో నాలుగు భాషల్లో మొత్తం 25 మూవీస్ లో నటించింది రశ్మిక. ఈ సినిమాల్లో హిట్స్, సూపర్ హిట్స్, బ్లాక్ బస్టర్స్ తో పాటు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసిన సినిమాలు ఎన్నో ఉండటం విశేషం. హీరోయిన్స్ ప్రాంతీయంగా పేరు తెచ్చుకోవడం చూస్తుంటాం కానీ పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలు సాధిస్తూ తన స్టార్ డమ్ క్రేజ్ చూపిస్తోంది రశ్మిక. అందం, నటన, ఆకర్షణతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మరో హీరోయిన్ కు లేనంత క్రేజ్ ను సొంతం చేసుకుంటోంది రశ్మిక. వెయ్యి కోట్ల రూపాయల సినిమాలను అలవోకగా అందుకుంటూ ఇండియన్ సినిమా క్వీన్ గా మారింది. రశ్మిక నటించిన పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, థామా చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాశాయి. అయితే బాక్సాఫీస్ నెంబర్స్ కంటే ప్రేక్షకుల ప్రేమే తనకు ముఖ్యమని చెబుతుంటుంది రశ్మిక మందన్న. ఈ అందాలతార తన విజయాలను కొనసాగిస్తూ మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోంది. రశ్మిక నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన ఈ సినిమా ట్రైలర్ లో రశ్మిక పర్ ఫార్మెన్స్ మెస్మరైజ్ చేస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా రశ్మిక కెరీర్ లో మరో మైల్ స్టోన్ కాబోతోందనే ప్రెడిక్షన్స్ ట్రైలర్ సక్సెస్ తో ఏర్పడుతున్నాయి.




# ఓటీటీల విషయంలో నిర్మాతల నిర్ణయాలు

మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో ఓటీటీల రాకతో ఎగ్జిబిషన్ రంగం ఎదుర్కొంటున్న దారుణ పర్యవసానం గురించి మాట్లాడుతూ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసాడు. ఓటీటీలు థియేటర్లలో సాంప్రదాయ సినిమా అలవాటును ప్రభావితం చేస్తున్నాయని, అరచేతి అద్దంలోనే అన్ని సినిమాలను నేటి జనం వీక్షిస్తున్నారని అన్నారు. వెండితెర మనుగడకు ముప్పు కలిగించే ఓటీటీల విషయంలో తన కఠినమైన వైఖరి ఏమిటో కూడా స్పష్టంగా చెప్పారు. దాని ప్రకారమే %-%సితారే జమీన్ పార్%-% (తారే జమీన్ పార్ సీక్వెల్) చిత్రాన్ని థియేటర్లలో విడుదలైన తర్వాత తన సొంత యూట్యూబ్ చానెల్ లో మాత్రమే రిలీజ్ చేసారు. తద్వారా ఓటీటీలకు చెక్ పెట్టాలన్న వ్యూహాన్ని అనుసరించారు. దేశంలో అతిపెద్ద హిట్ చిత్రాన్ని కేవలం 3శాతం మంది మాత్రమే థియేటర్లలో వీక్షిస్తే, 550 మిలియన్ల మంది (55 కోట్ల మంది) యూట్యూబ్ లో వీక్షిస్తున్నారని అతడు విశ్లేషించారు. ఎక్కువ మందికి రీచ్ అవ్వడానికి యూట్యూబ్ సరైన విధానం అని నిర్వచించారు. అయితే అమీర్ ఖాన్ మోడల్ ని తెలుగు నిర్మాతలు అనుసరించలేరా? అంటే దీనికి ఇప్పటికి సమాధానం లేదు. ఇటీవలి కాలంలో ఓటీటీలతో డీల్స్ గిట్టుబాటు కాని వ్యవహారంగా చేదుగా మారాయి. శాటిలైట్ హక్కులు, హిందీ అనువాద హక్కుల విషయంలో సౌత్ సనిమాలకు కొంత డౌన్ ఫాల్ కనిపిస్తోంది. అదే సమయంలో ఓటీటీలు కూడా నిర్మాతల నెత్తికెక్కి సవారీ చేస్తున్నాయి. థియేటర్లలో సినిమా సాధించే వసూళ్ల ఆధారంగా మాత్రమే ఓటీటీ ధరల్ని నిర్ణయించేలా కొత్త ఎత్తుగడను అనుసరిస్తున్నాయి.దీంతో ఫ్లాప్ సినిమాలకు ఓటీటీ ధర పూర్తిగా నేలకు పడిపోయింది. ఇటీవల విడుదలైన ఓ యువహీరో సినిమా థియేటర్లలో అంతంత మాత్రంగానే ఆడటంతో ముందు కుదుర్చుకున్న డీల్ విలువలో 50శాతం మాత్రమే సదరు ఓటీటీ చెల్లించింది. దీనిని బట్టి నిర్మాతలను ఓటీటీలు ఇష్టానుసారం ఎలా ఆడుకుంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. నిజానికి పెట్టుబడులు పెట్టే నిర్మాత ఓటీటీ నుంచి చాలా ఆశిస్తుంటే దానికి విరుద్ధంగా కొత్త నియమం పుట్టుకొచ్చింది. డిజిటల్ దిగ్గజాలు థియేటర్ ఆదాయాల ఆధారంగా డిజిటల్ ఒప్పందాలను లెక్కిస్తున్నాయి. ఇది నిజంగా ఊహించని ట్విస్టు. పరీక్ష పేపర్లలో మార్కుల్లాగా, ఒప్పందంలో థియేటర్ల నుంచి సాధించే వసూళ్ల నంబర్లు గీటురాయిగా మారాయి. సినిమా ఫ్లాపైతే ఓటీటీ ధరలు నేలకు పడిపోతున్నాయి. యావరేజ్ గా ఆడితే దానికి తగ్గట్టే చెల్లిస్తున్నాయి. ఇకపై హిట్టు కొట్టే సినిమా తీయకపోతే ఓటీటీ బేరం లేనట్టే. దీనిని బట్టి ఔత్సాహిక దర్శకనిర్మాతలు ఓటీటీలను అస్సలు మార్కెట్ కింద పరిగణించాల్సిన పని లేదు. ఓటీటీలకు ఆల్టర్నేట్ ఏం ఉందో వెతుక్కోవడమే ఉత్తమ మార్గమని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. నిర్మాతలను కష్టంలో ఆదుకునేందుకు సిద్ధంగా లేని కార్పొరెట్‌ని అనుసరించాలను కోవడం మూర? త్వమేనని కొందరు నిపుణులు విశ్లేషించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044